అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :216 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 09 - ఫబ్రవరి - 2026

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు - 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు



రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు

ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లో సాగునీటి రంగంపై రూ.23,793 కోట్లు ఖర్చు

రూ.18 వేల కోట్ల పాత బిల్లులు క్రమేణా చెల్లింపులు

అమరావత : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ. 23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను మిగతా..2లో

## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత.. కనుమరుగవుతున్న మహిళా నేతలు!



దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత

రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం

మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు

షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం

ఢిల్లీ : ఒకప్పుడు దక్షిణాసియాలో మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన బంగ్లాదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. దశాబ్దాల పాటు ఇద్దరు మహిళా దిగ్గజాల చుట్టూ తిరిగిన దేశ రాజకీయాల్లో ఇప్పుడు తీవ్రమైన శూన్యత నెలకొంది. 2024లో జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత జరగనున్న తొలి ఎన్నికల్లో మహిళా ప్రాతినిధ్యం అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పటి మహిళా ప్రధానులు షేక్ హసీనా (ప్రస్తుతం ప్రవాసంలో ఉన్నారు), ఖలీదా జియా (ఇటీవల మరణించారు) లేని లోటు రాజకీయపరంగా తీర్చలేనిది. మిగతా..2లో

## కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచింది



- కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచిందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.

గజ్వేల్ రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచిందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జి కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డితో కలిసి ఆదివారం గజ్వేల్ పునరావాస కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా మంత్రి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. అయితే ప్రాజెక్టుల నిర్మాణంతో సర్వం కోల్పోయిన ముంపు బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, ఈ అంశం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నట్లు చెప్పారు.

## భూపాలపల్లిలో

# అన్ని సీట్లు గెలవాలి

- భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.



భూపాలపల్లి, ఫిబ్రవరి 08: జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయొద్దంటూ హితవు పలికారు. టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. మిగతా..2లో

## చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం

## ఎవరూ లేరన్న కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బూతులు మాట్లాడటం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపణ
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి అంత చెత్త, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. "ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు" అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలన్న ఆలోచనే రేవంత్ రెడ్డికి ఉందని ఆరోపించారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు



- కులాలను కలపడమే జనసేన సిద్ధాంతమని నాగబాబు స్పష్టీకరణ
- అనకాపల్లి, వైజాగ్ సౌత్ సీట్ల కేటాయింపే ఇందుకు నిదర్శనమన్న ఎమ్మెల్సీ
- కాపులకు వైసీపీ చేసిన అన్యాయంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడరని ప్రశ్న
- పాత చింతకాయ పచ్చడి రాజకీయాలు చేస్తే 11 సీట్లు కూడా రావని హెచ్చరిక

ఢిల్లీ : జనసేన పార్టీ ఎమ్మెల్సీ నాగబాబు, వైసీపీ నేతలపై, ముఖ్యంగా ఆ పార్టీలోని కాపు నాయకులపై

## సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు

## పదవీ విరమణ చేస్తా

- పదవీ విరమణపై ఆర్ ఎస్ ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు
- తన పనిని కొనసాగించమంటూ సంఘ్ కోరిందన్న భాగవత్



ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ తన రిటైర్మెంట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా తన పనిని కొనసాగించాలని, సంఘ్ తనను కోరిందని ఆయన పేర్కొన్నారు. అయితే, సంస్థ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు తాను ఆ పదవి నుంచి వైదొలుగుతానని ఆయన స్పష్టం చేశారు. సంఘ్ అధిపతిగా ఉండే వ్యక్తి కులంతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ హిందువే అయి ఉంటారని, ఈ అత్యున్నత పదవికి అందుబాటులో ఉన్న ఉత్తమ అభ్యర్థిని ఎంపిక చేస్తారని ఆయన పేర్కొన్నారు. ‑ూూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబయిలో 'సంఘ్ ప్రస్థానానికి వందేళ్లు-నూతన దిగంతాలు అనే 2 రోజుల కార్యక్రమంలో భాగవత్ ప్రసంగించారు. "నాకు 75 ఏళ్లు నిండాయి. ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్‌కు తెలియజేశాను. కానీ సంస్థ నన్ను పనిని కొనసాగించమని కోరింది. సంఘ్ ఎప్పుడు పదవి నుంచి వైదొలగమని అడిగితే అప్పుడు నేను వైదొలుగుతాను. కానీ పని నుంచి విరమణ మాత్రం ఎప్పటికీ ఉండదు. ఆర్ఎస్ఎస్ చీఫ్ పదవికి ఎన్నికలు ఉండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్‌సంఘ్ చాలక్‌ను నియమిస్తారు. సాధారణంగా 75 ఏళ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా పని చేయాలని

## బంగ్లాదేశ్ ఎన్నికలు ఓ నాటకం

## కొత్త ప్రభుత్వానికి సంక్షోభం తప్పదు

- ఈటీవీ భారత్ కు షేక్ హసీనా స్పెషల్ ఇంటర్వ్యూ
- బంగ్లాదేశ్ ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : ఈ నెల 12వ తేదీన బంగ్లాదేశ్‌లో సాధారణ ఎన్నికలు జరగబోతున్నాయి. 2024లో మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలినపోయిన తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. యూనస్ ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించిన నేపథ్యంలో బంగ్దాదేశ్‌లో బీఎన్‌పీ, జమాతే ఇస్లామీ పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో రాబోయే ఎన్నికలపై హసీనా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికలను ఓ నాటకంగా ఆమె అభివర్ణించారు. దేశంలోని అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన అవామీ లీగ్‌ను పోటీ చేయకుండా నిషేధించి నిర్వహించే ఎన్నికలకు ప్రజాస్వామ్య విలువ ఉండదన్నారు. ఈ ఎన్నికల ద్వారా ఏర్పడే ఏ ప్రభుత్వానికైనా ప్రజల పూర్తి మద్దతు ఉండదని, ఫలితంగా అది అధికారిక సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. బంగ్లాదేశ్ ఎన్నికల వేళ షేక్ హసీనా 'ఈటీవీ భారత్'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. షేక్ హసీనా: బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ఏ పరిణామాలు ఉన్నాయో అంతర్జాతీయ సమాజం కూడా అలాగే గుర్తిస్తుంది. గుర్తిస్తూనే ఉంటుంది. ఈ ఎన్నికలు ఒక అక్రమ వ్యవస్థకు చట్టబద్ధత కల్పించడం కోసం ఆడుతున్న నాటకం. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య ఆకాంక్షల వాస్తవ వ్యక్తీకరణలు కావు. అవామీ లీగ్‌పై నిషేధాన్ని సమర్థించే గొంతులన్నీ అక్రమ పాలన ద్వారా లబ్ధి పొందే వారే. సామాన్య బంగ్లాదేశీయులు తమ ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కోల్పోయారు. ఇదంతా కేవలం యూనస్ యంత్రాంగం

## నామ్ నరేందర్... కామ్ సరెండర్"... ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు



- అమెరికాతో ప్రధాని మోదీ ఒప్పందంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు
- ఇది గ్రేట్ డీల్ కాదు, దేశానికి బ్లాక్ డీల్ అని వ్యాఖ్య
- అమెరికా బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- సున్నా సుంకాలతో స్వదేశీ పరిశ్రమలకు, రైతులకు తీవ్ర నష్టమని ఆందోళన
- ఒప్పందం పూర్తి వివరాలను వెంటనే బయటపెట్టాలని డిమాండ్

## ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో

# విచారణ జరపాలి



- ఓటుకు నోటు కేసు చివరి దశకు వచ్చిన తరుణంలో తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్
- లాబొరేటరీలో అగ్నిప్రమాదం జరగడంపై కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు.
- అగ్నిప్రమాదంపై స్పందించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

హనుమకొండ, ఫిబ్రవరి 08: హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డితో బీజేపీకి లాలూచీ లేకపోతే దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూటిగా సవాల్ విసిరారు. ఆదివారం హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదం సీఎం రేవంత్ పనేనని ఆరోపించారు. చలికాలంలో ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరుగుతాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు

## ధైర్యంగా మాట్లాడాలి

- లడ్డూపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న మంత్రి నాదెండ్ల
- అయోధ్య లడ్డూలకు ప్రత్యేక నెయ్యి వాడటమే కల్తీకి నిదర్శనం
- మఠాధిపతులు, ధార్మిక పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలి



అమరావతి : తిరుమల లడ్డు నెయ్యి కల్తీ వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. భక్తుల మనోభావాలను గౌరవించడమే నిజమైన ధర్మరక్షణ అని, ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన అంశం కాదని, కోట్లాది మంది విశ్వాసాలతో ముడిపడిన అత్యంత సున్నితమైన విషయమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో మాట్లాడిన ఆయన, మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

## ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి

పక్కా ప్రణాళికతో ఆధారాలు మాయం చేసేందుకు కుట్ర జరిగిందన్నారు. ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ తూతూమంత్రంగా వివరణ ఇచ్చారంటూ మండిపడ్డారు. ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకునేందుకే ఇలా చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు కేటీఆర్. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో అంతా బిజీగా ఉన్న సమయంలో కుట్ర చేశారని విమర్శించారు. ముడంతస్తుల భవనంలో మంటలార్పేందుకు 3 గంటల సమయం పడుతుందా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం జరిగినప్పుడు కార్యాలయంలో విధుల్లో ఎవరూ లేకపోవడమేంటని ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. సీఎం కింద ఉన్న శాఖలో ఇలా జరగడమంటే.. ఏమనుకోవాలన్నారు. విచారణ చివరి దశకు రావడంతో సాక్ష్యాలు మాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఒక క్రిమినల్ ముఖ్యమంత్రి అయితే ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలకు తెలిసిందన్నారు. 2015లో కెమెరాల ముందు నగదుతో దొరికింది రేవంత్ రెడ్డి కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. జై తెలంగాణ అని నినాదం చేయని వ్యక్తి.. న్యూఢిల్లీలో నగదు బ్యాగ్‌లు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. పోలీసులను ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిగా వాడుకుంటున్నారని సీఎం రేవంత్ వైఖరిపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఓ పారిశ్రామికవేత్తను బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు. ఓటుకు నోటు కేసు చివరి దశకు వచ్చిన తరుణంలో ఈ అగ్నిప్రమాదం జరగడంపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రమాదంపై స్పందించాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కీలకమైన అనేక కేసుల ఆధారాలు ఈ మంటల్లో కాలిపోయాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసు నుంచి బయటపడేందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం చేయించారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బడే భాయ్ చోటే భాయ్ సంబంధం లేకుంటే న్యాయవిచారణ జరపాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని కీలక నేతల సూచనతోనే సుఫారి తీసుకొని రేవంత్ రెడ్డి ఈ విధంగా చేయించారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్స్‌పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## లడ్డు వివాదంపై ప్రతి హిందూ భక్తుడు ధైర్యంగా మాట్లాడాలి

ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షసాధింపుగా మార్చేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డులో కల్తీ జరిగిందన్న అంశంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన విచారణలో, సీబీఐ సమర్పించిన నివేదిక వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని మంత్రి గుర్తుచేశారు. "60 లక్షల లీటర్ల నెయ్యిలో ఒక్క చుక్క కూడా అసలైన నెయ్యి లేదని నివేదిక స్పష్టం చేసిన తర్వాత కూడా వైసీపీ నాయకులు ఎదురుదాడి చేయడం దుర్మార్గం. వారికి ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు లేదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అయోధ్యకు పంపిన లడ్డూల కోసం 'ప్రత్యేక నెయ్యి' వాడామని వైసీపీ నేతలు చెప్పడమే, తిరుమలలో వాడే నెయ్యి నాణ్యమైనది కాదని వారికి ముందే తెలుసనడానికి నిదర్శనం" అని మనోహర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్, పలమనేరు నుంచి ప్రత్యేకంగా నెయ్యి తెప్పించి అయోధ్యకు లడ్డూలు పంపామని చెప్పడం ద్వారా, ఐదేళ్లుగా మిగిలిన లడ్డూల తయారీలో ప్రజలను ఎలా మోసం చేశారో వారే అంగీకరించినట్టయిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దాడులుగా మలచాలని చూస్తున్నారని, సమాజం ఈ కుట్రను గమనించాలని కోరారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన ఎల్లప్పుడూ హిందూ ధర్మాన్ని కాపాడటమే తప్ప, ఇతర మతాలను కించపరచడం కాదని ఆయన స్పష్టం చేశారు. తప్పు జరిగిందని అంగీకరించి క్షమాపణ చెప్పాల్సింది పోయి, ప్రెస్ మీట్లు పెట్టి ఎదురుదాడి చేయడం వారి పైశాచిక ఆనందానికి నిదర్శనమని అన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిగణించి, మఠాధిపతులు, పీఠాధిపతులు, ధార్మిక పెద్దలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మంత్రి మనోహర్ అభిప్రాయపడ్డారు.

## సంఘ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు పదవీ విరమణ చేస్తా

మోహన్ భాగవత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్

హక్కుల కోసం అక్కడి హిందువులు పోరాడితే మద్దతు ఇస్తాం: ఆర్ఎస్ఎస్

బంగ్లాదేశ్‌లో హిందువులు సహా మైనార్టీలపై దాడులు జరుగుతున్న వేళ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో దాదాపు కోటిన్నర మంది హిందువులు ఉన్నారని, వారంతా అక్కడే ఉండి పోరాటం చేయాలనుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ వారికి సాయం చేస్తారని అన్నారు. దేశ జనాభాలో మార్పులపై గత ప్రభుత్వాలు అంతగా పనిచేయాలేదు: ఆర్ఎస్ఎస్ గత ప్రభుత్వాలు దేశ జనాభాలో వచ్చిన మార్పులపై ఆశించినంతగా పనిచేయలేదని విమర్శించారు. జననాల రేటు, అక్రమ వలసలు ఆ మార్పు వెనుక ప్రధాన కారణమని =ూూ చీఫ్ అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోందని కితాబునిచ్చారు. "చొరబాట్ల విషయంలో ప్రభుత్వం చాలా చేయాలి. గుర్తించి, వెనక్కి పంపటం చేయాలి. ఇంతవరకు చేసేవారు కాదు. ఇప్పుడు మొదలైంది. క్రమంగా పెరుగుతుంది. జనగణన, ఎస్ఐఆర్‌లో దొరికిపోతారు. భారత పౌరులు కానీవారిని ఆ ప్రక్రియలో తొలగిస్తారు. కానీ చొరబాటుదారులను మనం గుర్తించవచ్చు. వారి భాషను చూసి గుర్తించవచ్చు. అతడు విదేశీయుడిని మాకు అనిపిస్తోంది, దర్యాప్తు చేయాలని పోలీసులకు చెప్పండి. విదేశీయులకు ఉద్యోగాలివ్వం. ముస్లిం అయినా మనదేశం వారికే ఇస్తాం."

## భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి

ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు.

### అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో.. : ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచింది

ప్రాజెక్టుల పేరిట కేసీఆర్, హరీష్, కేటీఆర్ లు దండుకున్నరని ఆరోపించారు. అయినప్పటికీ తన వంతు ప్రయత్నంగా సమస్యలన్నింటికీ కృషి చేయడంతో పాటు వారిని అన్ని రకాలుగా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్, హరీష్ రావుల తప్పుడు నిర్ణయాలతో మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. త్వరలోనే నిర్వాసితులను సీఎం దగ్గరికి తీసుకెళ్లి మిగిలిన రూ. 450 కోట్ల నష్ట పరిహారాలను, ప్యాకేజీలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మల్లన్న సాగర్ పేరుతో బీఆర్ఎస్, కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని అందినంత దోచుకున్నట్లు స్పష్టం చేశారు.

బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి కొత్త పేర్లు.. నిండు సభలో రేవంత్ రెడ్డి నామకరణం

మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగింది

అసెంబ్లీకి, ప్రజల మధ్యకు రాని కేసీఆర్ అభివృద్ధి పేరిట రూ.వేల కోట్లు దండుకోగా, కమీషన్ల కోసం కాంట్రాక్టర్లకు మాత్రం కట్టబెట్టినట్లు విమర్శించారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు పెడుతుండగా, ఆరు గ్యారెంటీల్లో భాగంగా వివిధ పథకాలను పేదలకు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ కార్యకర్తల కృషితో సర్పంచులను గెలిపించుకున్నట్లుగానే, గజ్వేల్ మున్సిపల్ ను దక్కించుకుందామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామని, రూ.21వేల కోట్లను మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తుండగా, ఉచిత బస్సు కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు ఇస్తుండగా, ఇటీవల రూ 18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం రూ.50 వేల కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుండగా, గ్రామాల్లోని పేదలకు ఇండ్ల నిర్మాణానికి నిధులు, అంతేకాకుండా సన్న బియ్యం ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నామ్ నరేందర్... కామ్ సరెండర్"... ప్రధాని మోదీపై షర్మిల విమర్శనాస్త్రాలు

### మొదటి పేజీ తరువాయి

అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'గ్రేట్ డీల్' కాదని, భారతదేశానికి ఇదొక 'బ్లాక్ డీల్' అని అభివర్ణించారు. ప్రధాని మోదీ తీరు 'నామ్ నరేందర్.. కామ్ సరెండర్' (పేరు: నరేందర్... వృత్తి: లొంగిపోవడం) అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యం బ్లాక్ మెయిల్‌కు తలొగ్గి, ప్రధాని మోదీ దేశ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా తాకట్టు పెట్టారని, ఆయన అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించడం ద్వారా భారత మార్కెట్లను వారికి అప్పగించడం, మన స్వదేశీ పరిశ్రమలకు, రైతాంగానికి మరణశాసనం రాయడమేనని షర్మిల దుయ్యబట్టారు. "మన దేశ ఎగుమతులపై అమెరికా 18 శాతం సుంకాలు తగ్గిస్తే, వారి దిగుమతులపై మోదీ గారు సుంకాలు సున్నా చేయడం ఏంటి? మొన్నటిదాకా మన ఉత్పత్తులపై అమెరికా వేసిన పన్నులు 5 శాతం లోపే. ఇప్పుడు దాన్ని 50 శాతానికి పెంచి, అందులో 18 శాతం కుదిస్తే మనకు ప్రయోజనం ఎలా కలుగుతుంది? దీనివల్ల భారత్‌కు దక్కే ప్రయోజనం కంటే, సున్నా సుంకాలతో అమెరికాకు 100 శాతం లాభం చేకూరుతుంది" అని షర్మిల విమర్శించారు. ఇది భారత రైతుల మెడకు ఉరిపెట్టి, అమెరికా వ్యవసాయానికి మోదీ ఇచ్చిన గ్రేట్ డీల్ అని ఆమె మండిపడ్డారు. అధ్యక్షుడు ట్రంప్ కోసం ప్రధాని మోదీ "మేక్ ఇన్ ఇండియా" నినాదానికి తిలోదకాలు ఇచ్చారని షర్మిల ఆరోపించారు. "రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకుంటే మళ్లీ సుంకాలు 50 శాతం పెంచుతామని ట్రంప్ బహిరంగంగా బెదిరిస్తుంటే ఇది బ్లాక్ మెయిల్ కాదా? ఆ భయంతోనే మోదీ సాగిలపడ్డారు," అని ఆమె వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాల మధ్య సమతూకంగా ఉండాలి కానీ, ఒక దేశానికి నష్టం, మరో దేశానికి లాభం చేసేవాటిని ఒప్పందాలు అనరని అన్నారు. 75 ఏళ్ల భారత వాణిజ్య ఒప్పందాల చరిత్రను



మోదీ తుంగలో తొక్కారని, 50 కోట్ల వ్యవసాయ ఆధారిత కుటుంబాల కన్నా అమెరికా ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమ య్యాయని విమ ర్శించారు. ఏటా 100 బిలియన్ డాలర్ల దేశ సంపదను అమెరికాకు అప్పనంగా కట్టబెట్టే కుట్రలో ఈ ఒప్పందం భాగమని ఆరోపించారు. భారత ప్రధాని విదేశం ఎదుట లొంగిపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ వెంటనే ఈ 'సరెండర్ అగ్రిమెంట్' పూర్తి వివరాలను బయటపెట్టాలని, కేవలం రెండు మూడు వస్తువుల గురించి కాకుండా అమెరికా నుంచి దిగుమతి కాబోయే అన్ని ఉత్పత్తులు, వాటిపై విధించే పన్నుల వివరాలను జాతికి తెలియజేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## బంగ్లాదేశ్ ఎన్నికలు ఓ నాటకం- కొత్త ప్రభుత్వానికి సంక్షోభం తప్పదు

### మొదటి పేజీ తరువాయి

అధికార దాహం వల్లే జరిగింది. ఒక్క బంగ్లాదేశీ ఓటు కూడా పొందని యూనస్ ప్రభుత్వం దేశ చరిత్రలో తొమ్మిదిసార్లు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అవామీ లీగ్‌నిషేధించే అధికారం తనకు తాను ఇచ్చుకుంది. తద్వారా లక్షలాది మంది ప్రజలను ఓటు హక్కుకు దూరం చేస్తూ వారి గొంతు నొక్కేసింది. మరోపక్క, నిజాయితీ గల స్వతంత్ర అభ్యర్థులను పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారు. రాజకీయ వేధింపులకు భయపడి పలు పార్టీలు ఎన్నికల నుంచి తప్పుకునేలా చేస్తున్నారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, బీఎన్‌పీ లేదా జమాతే అనుబంధ వర్గాలకు చెందని వారు ఎవరైనా నామినేషన్ ఫారమ్‌లు కొనాలని చూస్తే, పోలీసులు వారిని అరెస్టు చేస్తున్నారు. బంగ్లాదేశీయులు తాము ఇష్టపడే పార్టీకి ఓటు వేసే అవకాశం లేనప్పుడు, ఓటింగ్‌కు పూర్తిగా దూరంగా ఉంటారని చరిత్ర చెబుతోంది. ఈ నామమాత్రపు ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, అది మొదటి రోజే 'అధికారిక సంక్షోభాన్ని' ఎదుర్కోవాల్సి ఉంటుంది. అటువంటి ప్రభుత్వానికి కఠినమైన నిర్ణయాలు తీసుకునే శక్తి గానీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే సత్తా గానీ ఉండదు. దేశంలో స్థిరత్వాన్ని కాపాడలేరు. చట్టబద్ధంగా పాలించే నైతిక హక్కును కూడా వారు కోల్పోతారు. ప్రజలను కావాలనే పక్కన పెట్టే ప్రజల ప్రతినిధి ఎలా అవుతుంది? ఇంత బహిరంగంగా అరాచకాలు జరుగుతున్నా, ఐక్యరాజ్యసమితి ఎన్నికల పరిశీలకులను పంపడానికి నిరాకరించడం విచారకరం. ఎన్నికలంటే ప్రజలకు నచ్చిన అభ్యర్థిని ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని, ప్రధాన పార్టీలను నిషేధించడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని అంతర్జాతీయ సమాజం గట్టిగా చెప్పాలి. ప్రజాస్వామ్య దేశాలన్నీ తమ దేశాల్లో ఎన్నికలను ఎంత పారదర్శకంగా నిర్వహిస్తాయో, ఇక్కడి ఎన్నికలను కూడా అదే కోణంలో చూడాలని నేను కోరుతున్నాను. షేక్ హసీనా: ఉరిశిక్ష విధించడం న్యాయం కాదు. మరణశిక్ష తీర్పును నేను పూర్తిగా తిరస్కరిస్తున్నాను. నన్ను రాజకీయంగా అంతం చేసేందుకు చేసిన కుట్ర. ఈ విచారణలో చూపిన సాక్ష్యాలన్నీ అర్థం లేనివి. యూనస్ ప్రభుత్వాన్ని సంతృప్తి పరచడం కోసం అధికారులు ఒత్తిడిలో సేకరించిన అజ్ఞాత సాక్ష్యాలను దీనికి ఆధారంగా చేసుకున్నారు. వాస్తవానికి ఆ రికార్డింగ్‌లు ఏవీ ధృవీకరించబడలేదు. నేను అక్కడ లేని సమయంలోనే ఎన్నడూ లేనంత వేగంతో ఈ విచారణ ప్రక్రియను పూర్తి చేశారు. నా రాజకీయ ప్రత్యర్థులు తమకు అనుకూలమైన వారితో కోర్టును నింపేశారు. నాకు నచ్చిన న్యాయవాదిని ఎంచుకునే హక్కును నిరాకరించారు. అవామీ లీగ్‌పై సానుభూతి ఉన్న న్యాయవాదులను జాబితా నుంచి తొలగించి, వారి స్థానంలో చట్టపరమైన పరిజ్ఞానం లేని, ప్రభుత్వం నియమించిన వ్యక్తులను ఉంచారు. విచారణ ప్రారంభం కాకముందే ప్రభుత్వ అధికారులు బహిరంగంగా నేను నేరస్తురాలినని ప్రకటించారు. దీని వల్ల నేరం నిరూపితమయ్యే వరకు నిరపరాధిగా భావించాలనే కనీస సూత్రాన్ని విస్మరించారు. అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ స్వయంగా ఎటువంటి ప్రజాస్వామ్య మద్దతు లేని, ప్రజల ద్వారా ఎన్నికవ్వని ఒక ప్రభుత్వం కింద పనిచేస్తోంది. ఇది కేవలం అవామీ లీగ్ సభ్యులనే లక్ష్యంగా చేసుకుని విచారణలు చేస్తోంది. అదే సమయంలో, ప్రస్తుత మద్దతుగా ఉన్న వారు చేస్తున్న అకృత్యాలను మాత్రం పూర్తిగా విస్మరిస్తోంది. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. నేను ఎవరినీ చంపలేదు, అలాగే ఎవరినైనా చంపమని సైన్యానికి గానీ, ఇతర భద్రతా దళాలకు గానీ ఎప్పుడూ ఆదేశాలు ఇవ్వలేదు. దేశంలో హింస చెలరేగి, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమవుతున్నప్పుడు, ఒక బాధ్యతాయుతమైన దేశాధినేతగా శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి, ప్రాణనష్టాన్ని వీలైనంత వరకు తగ్గించడానికే నేను ప్రయత్నించాను. అప్పుడు పరిస్థితులు చాలా వేగంగా మారిపోయాయి. ఉద్రిక్తంగా మారాయి, దానివల్ల అక్కడక్కడ శాంతిభద్రతల విచ్ఛిన్నం జరిగింది. అంతమాత్రాన, ఒక ఎన్నికైన ప్రభుత్వం తన సొంత ప్రజలపైనే దాడి చేసిందని చిత్రీకరించడం అవాస్తవం. నిజానికి, నేను అధికారంలో ఉన్నప్పుడు చేసిన చివరి పనుల్లో ఒకటి ఆ మరణాలకు గల కారణాలపై విచారణ జరిపించడానికి ఒక కమిటీని వేశాను. క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించమని ఐక్యరాజ్యసమితిని ఆహ్వానించాను. ఈ కమిటీ విచారణ పూర్తైతే ఘోరమైన ప్రాణనష్టానికి అసలు బాధ్యులెవరో తెలుసుకోవడానికి మాకు సహాయపడేది. కానీ, దురదృష్టవశాత్తు యూనస్ అధికారం చేపట్టగానే ఆ విచారణను రద్దు చేశారు. బహుశా ఆ నివేదిక తననే దోషిగా తేలుస్తుందని ఆయనకు తెలుసు.

## కులం అనేది పుట్టుకతో వచ్చే విషయం, ఎంపిక చేసుకునేది కాదు

### మొదటి పేజీ తరువాయి

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు కాలం చెల్లిందని, ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూనే, వైసీపీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ఆయన పలు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, "మన దేశంలో కులం అనేది ఒక సామాజిక వాస్తవికత. ఎవరు ఏ కులంలో పుడతారో, దాన్ని ఎప్పటికీ మార్చుకోలేం. కుల రహిత సమాజం అనేది ఒక ఉన్నతమైన ఆశయమే అయినా, రాజకీయాల్లో వాస్తవ పరిస్థితులను అంగీకరించాలి. అందుకే పవన్ కల్యాణ్ గారు 'కులాలను కలిపే ఆలోచనా విధానాన్ని' జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటిగా చేర్చారు. సమాజంలో అధిక సంఖ్యలో ఉన్న కులాలు, అల్పసంఖ్యాక కులాలను ప్రోత్సహించి పెద్దన్న పాత్ర పోషించాలి," అని అన్నారు. ఇందుకు ఉదాహరణగా, 40 శాతం కాపు జనాభా ఉన్న అనకాపల్లి స్థానాన్ని బీసీ వర్గానికి చెందిన కొణతాల రామకృష్ణకు కేటాయించామని, అక్కడ కాపులు, గౌరలు కలిసి పనిచేసి ఆ సీటును



గెలిపించుకున్నారని గుర్తుచేశారు. అలాగే, విశాఖ సౌత్‌లో బీసీ యాదవ వర్గానికి చెందిన వంశీకృష్ణ యాదవ్‌కు టికెట్ ఇవ్వగా, రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల శాతంతో గెలిచారని, ఇది తమ సిద్ధాంత నిబద్ధతకు నిదర్శనమని నాగబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలపై విమర్శలు గుప్పిస్తూ, "నిజం మాట్లాడితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం వైసీపీ నేతలకు ఉంది. వారు నోరు విప్పితే అబద్ధాలు, బూతులు తప్ప మరేమీ రావు. తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ కాపు కులాన్ని కించపరిచే అంబటి రాంబాబు వంటి వారిని, వంగవీటి రంగా గారి ఫొటో పక్కన పెట్టి కాపు కుల ఐకాన్‌గా చూపాలని చూశారు. మీ ఈ ఆలోచనే మిమ్మల్ని ముంచింది" అని దుయ్యబట్టారు. ఈ క్రమంలో వైసీపీ కాపు నేతలను ఉద్దేశించి నాగబాబు పలు ప్రశ్నలు లేవనెత్తారు. "గ్రేటర్ రాయలసీమలోని 6 జిల్లాల్లో 20 శాతం బలిజ, కాపులు ఉన్నా ఒక్క ఎంపీ సీటు, 74 అసెంబ్లీ సీట్లలో పర్చూరు తప్ప ఒక్క సీటూ ఎందుకు ఇవ్వలేదు? దీనిపై అంబటి, పేర్ని నాని వంటి వారు జగన్‌ను ఎప్పుడైనా ప్రశ్నించారా? తరతరాలుగా బలిజలు గెలుస్తున్న రాజంపేట ఎంపీ సీటును మిథున్ రెడ్డికి కట్టబెట్టినప్పుడు మీరెక్కడ ఉన్నారు?" అని నిలదీశారు. వంగవీటి రంగా గారిపై వైసీపీది కపట ప్రేమ అని, ఆయన కుమారుడు రాధాను పార్టీ నుంచి పంపించి, రంగా గారిని దూషించిన గౌతం రెడ్డికి పదవి కట్టబెట్టారని ఆరోపించారు. 'కాపు నేస్తం' పథకానికి వైఎస్సార్ పేరు పెట్టినప్పుడు, కాపు కులంలో పుట్టిన మహానుభావుల పేర్లు పెట్టాలని మీ నాయకుడిని ఎప్పుడైనా అడిగారా? అని ప్రశ్నించారు. "ఇది జెన్‌జి తరం. మీరు ఇంకా రాజనాల కాలం నాటి కుల రాజకీయాలు చేస్తే, ఈ 11 సీట్లు కూడా మిగలవు. ఆలోచించుకోండి" అని నాగబాబు హితవు పలికారు.

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు - 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు

### మొదటి పేజీ తరువాయి

పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి. కుప్పానికి తొలిసారి నీరు : హంద్రీ-నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ్తుంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు. పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు : అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. 'జిందాల్' సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ : అలాగే 2024 ఆగస్టు నెలలో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ప్రాజెక్టుల మరమ్మతుల నిపుణుడు కన్నయ్యనాయుడిని పిలిపించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడింది. చివరికి 'జిందాల్' సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ గేటును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో నీళ్లు వృథా కాకుండా అడ్డుకోగలిగారు. అక్కడ 33 గేట్ల కాలపరిమితి ముగిసిపోవడంతో కొత్తగా గేట్లు ఏర్పాటు చేసేందుకు రూ.55 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం



విడుదల చేసింది. పనులు సైతం ప్రారంభమయ్యాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో కాలువ, నది వరద కట్టలకు ఎలాంటి మరమ్మతులు లేవు. ప్రాజెక్టుల నిర్వహణకూ నిధులు కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ధవళేశ్వరం బ్యారేజి, తుంగభద్ర డ్యాం, శ్రీశైలం రిజర్వాయర్, మైలవరం, గుండ్లకమ్మ, సోమశిల, గోరకల్లు, కండలేరు, అవుకు వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు తొలి విడతగా రూ.610 కోట్లతో పనులు చేపట్టింది. అదేవిధంగా కాలువల పూడిక తీత, కాలువల లాకులు, నిర్వహణ, ఇతర నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి గడిచిన 2 సంవత్సరాల్లో 11,359 పనులకు రూ.878 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ.400 కోట్లను సైతం వరకు ఖర్చు చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పనులకు జాతీయ హరిత ట్రైబ్యునల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ ఇబ్బందులు తొలిగాయి.

## క్యాన్సర్ నిరోధక గుణాలపై శాస్త్రవేత్తల ఆశలు- సిమిలిపాల్ అడవుల్లో అరుదైన లైకెన్ సంపద వెలుగులోకి

శిలీంధ్రం, శైవలాల కలయికతో ఏర్పడే లైకెన్లపై విస్తృత పరిశోధన- థైమోక్వినోన్, జియోరిన్, అజెలాయిక్ ఆమ్లం వంటి విలువైన రసాయనాల గుర్తింపు- క్రిమి నాశక, ఆక్సీకరణ నిరోధక, క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నట్లు శాస్త్రవేత్తల వెల్లడింపు జిల్లాలో ఉన్న సిమిలిపాల్ జాతీయ ఉద్యానవనం మరోసారి తన ప్రకృతి వైవిధ్యంతో శాస్త్రవేత్తలను ఆకట్టుకుంది. బరిపదాలోని మహారాజా శ్రీరామ్ చంద్ర భంజా దేవ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకుల బృందం నిర్వహించిన విస్తృత పరిశీలనలో ఏకంగా 148 లైకెన్ జాతులను గుర్తించింది. ఇది రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక సంఖ్యగా నిలిచింది.

ప్రొఫెసర్ బిస్వజిత్ రాథ్ నేతృత్వంలో పరిశోధన

ఆ జాతుల్లో కొన్ని అత్యంత అరుదైనవిగా తేలాయి. ముఖ్యంగా ఫిసియెల్లా మెలనోక్రోమా అనే జాతిని దేశంలో తొలిసారిగా గుర్తించారు. అలాగే క్లాడోనియా ఫ్రూటికులోసా అనే జాతి ఒడిశాలో మొదటిసారి నమోదు కావడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రొఫెసర్ బిస్వజిత్ రాథ్ నాయకత్వంలో శాస్త్రవేత్తలు ఉద్యానవనంలోని అంతర్గత ప్రాంతం, పరిసర రక్షిత ప్రాంతం, మార్పు మండలాల్లో నమూనాలు సేకరించి అధ్యయనం చేశారు. రాళ్లు, చెట్ల తొక్కలు, నేల వంటి ప్రదేశాల నుంచి లైకెన్లను సేకరించి విశ్లేషించారు.

లైకెన్లు అంటే ఏమిటి?

లైకెన్లు అనేవి శిలీంధ్రం (ఫంగస్), శైవలాలు లేదా నీలి బ్యాక్టీరియా కలిసిన సహజ జీవ సమూహాలు. ఇవి తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా జీవించగలవు. ఎండలు, భారీ వర్షాలు, చలి, వ్యాధులను తట్టుకునే శక్తి వీటికి ఉంటుంది. తమను రక్షించుకోవడానికి ఇవి ప్రత్యేక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. ఈ రసాయనాలే ఔషధ పరిశోధనలకు కీలకంగా మారుతున్నాయి.

ఔషధ గుణాలున్న జీవసంపద

పరిశోధనలో సేకరించిన లైకెన్లలో థైమోక్వినోన్, జియోరిన్, అజెలాయిక్ ఆమ్లం వంటి విలువైన జీవక్రియ పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. వ్యాధికారక సూక్ష్మజీవులను నిరోధించే క్రిమి నాశక గుణాలు, శరీర కణాలను రక్షించే ఆక్సీకరణ నిరోధక లక్షణాలు, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే వ్యాధి నిరోధక ప్రభావం కలిగి ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు.

షధాల తయారీలో ఉపయోగపడే అవకాశం

ప్రొఫెసర్ బిస్వజిత్ రాథ్ మాట్లాడుతూ, "సిమిలిపాల్ ప్రాంతంలో లభించిన లైకెన్లలో ఉన్న థైమోక్వినోన్ వంటి పదార్థాలు మనుషుల్లో వ్యాధికారక జీవులను నిర్మూలించగలవు. క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. భవిష్యత్ ఔషధాల తయారీలో ఇవి ఉపయోగపడే అవకాశం ఉంది" అని తెలిపారు.

అరుదైన జాతుల ప్రాధాన్యం ఇదే

పార్మోట్రెమా, క్లాడోనియా, హెటెరోడెర్మియా, డిరినారియా, ట్రిపెటేలియం, డయోరిగ్మా, గ్రాఫిస్ వంటి గుంపులకు చెందిన అనేక లైకెన్లు అధికంగా కనిపించాయి. కొన్ని జాతులు ఈ ప్రాంతానికి ప్రత్యేకమైనవిగా గుర్తించారు. దేశంలో తొలిసారిగా నమోదైన ఫిసియెల్లా మెలనోక్రోమా శాస్త్రవర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సేకరించిన అన్ని నమూనాలను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక లైకెన్ భద్రపరచే కేంద్రంలో నిల్వ చేసి భవిష్యత్ పరిశోధనలకు ఉపయోగిస్తున్నారు.

సిమిలిపాల్ ప్రత్యేకత ఏంటి?

సిమిలిపాల్ జాతీయ ఉద్యానవనం జీవ వైవిధ్యానికి ప్రసిద్ధి. దట్టమైన అడవులు, పులులు, ఏనుగులు, స్వచ్ఛమైన గాలి, అధిక వర్షపాతం, కాలుష్యం లేని వాతావరణం ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ఇలాంటి సహజ పరిస్థితులే లైకెన్ల పెరుగుదలకు అనుకూలంగా మారి ఇంత పెద్ద సంఖ్యలో జాతులు కనిపించేందుకు కారణమయ్యాయి.

భవిష్యత్ అవకాశాలు ఎలా ఉన్నాయి?

లైకెన్లలో ఉన్న జీవక్రియ పదార్థాలు వైద్యరంగంలో కొత్త మార్గాలు చూపనున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో కొత్త మందుల అభివృద్ధికి ఈ పరిశోధన దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి 3,18,19 వార్డులలో ప్రచారం చేయడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పార్క్ హయత్ బ్రోకర్ అని నారా హంతకుడు అని రౌడీలు,గుండాల తో నిత్యం అందుబాటులో ఉండే జీవన్ రెడ్డి దానికి తోడుగా వినయ్ రెడ్డి కబ్జాలు ,అక్రమాలు ఉన్నాయి అని ఇద్దరు దొంగలు ఆర్మూర్ ను నాశనం చేయాలని చూస్తున్నారు అని అభివృద్ధి అంటూ ఫోటోలు దిగడం మాత్రమే అని ఆర్మూర్ అభివృద్ధి కోసం కష్టపడుతోంది నేను అని ఒక్క అవినీతి చేయను చేసినట్లు నిరూపిస్తే అంబేద్కర్ చౌరస్తాలో తల నారుకుంట అని అన్నారు మున్సిపల్ లో,యమాద్రి కవిత,మేక ప్రవళిక , చించు శ్రవణ్ కుమార్ గెలుపుతో అభివృద్ధికి బాటలు వేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ త్రివేణి గంగాధర్, యమాద్రి భాస్కర్, మందుల బాలు, కలిగిట్ గంగాధర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎనిమిదవ వార్డ్ పరిధిలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సుద్ధపల్లి జయపాల గంగాధర్ ను గెలిపించండి



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఎనిమిదవ వార్డులోని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సుద్ధపల్లి జయపాల గంగాధర్ ను చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొని తనకు నమ్మి టికెట్ ఇచ్చినందుకు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఆమె ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ సుద్ధపల్లి జయపాల గంగాధర్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ఆమె కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 200 లోపు యూనిట్ల విద్యుత్తు, మహిళా ఆడపడుచులకు ఫ్రీ బస్,ఇందిరమ్మ చీరలు, పెన్షన్లు అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతూ ఆర్మూర్ పట్టణ ఎనిమిదో వార్డు పరిధిలోని సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలను గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్నాయి. దయచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని తన తోటి ఆడపడుచులకు వివరిస్తూ దయచేసి ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకొని చేతి గుర్తుకు ఓటు వేసి తనని ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని ఆమె ప్రజలను కోరారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శ: వంగ రాజేశ్వర్ రెడ్డి



**విజేత,సిద్దిపేట ప్రతినిధి :** చిన్నకోడూరు గ్రామానికి చెందిన జెర్రీపోతుల ఎల్లవ్వ ఇటీవల గుండె చికిత్స చేయించుకున్న విషయం. కుండే తిరుపతి బీరన్న, వంగ రాజేశ్వర్ రెడ్డి తెలపగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి.. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పి 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మహమ్మద్ హుస్సేన్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నారని తెలిసి, పరామర్శించి మనోధైర్యం నింపారు. కష్టకాలంలో మీకు తోడుగా ఉంటానని తెలిపారు. 5,000 ఆర్థిక సహాయం అందజేసి, అవసరమైన సహాయం ఎప్పటికప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయినా శేఖర్, టీంకు రాజేష్, ఒగ్గు రమేష్, బట్టు వంశీ, కోనేటి మహేష్, పోచయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో దూసుకుపోతున్న బిజెపి ప్రచారం

కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుస్తాను

19వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ముచ్చర్ల రవళి ప్రవీణ్ రెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డు అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని 19 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ముచ్చర్ల రవళి ప్రవీణ్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందజేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల 19వ వార్డుకు చెందిన రామయ్యగూడలో ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఓపెన్ సైడ్ డ్రైనేజీలు నిర్మిస్తానని ఆమె స్పష్టం చేశారు. అనునిత్యం ప్రజలతో అవినాభావ సంబంధాన్ని కొనసాగిస్తాన ని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పెన్షన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు. ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తాం

కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు

**విజేత ప్రతినిధి ములుగు :** ములుగు జిల్లా కేంద్రంలో మునిసిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు బాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం లో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ములుగు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని లక్ష్మణ్ బాబు ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు అన్నారు ములుగు జిల్లాను ఇచ్చింది కేసీఆర్ ములుగు జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా ఇచ్చిన తర్వాత జిల్లా కలెక్టరేట్ ములుగు పోలీస్ సూపర్డెంట్ కార్యాలయాన్ని ప్రభుత్వ



ఆస్పటల్ ను మెరుగైన వైద్యం అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఎంతో చేసిందని ములుగు అభివృద్ధి చెందడం కోసం గిరిజనుల కోసం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసింది కూడా కేసీఆర్ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా తెలియజేశారు జిల్లా కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కెసిఆర్ అందించారన్నారు ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమే నని రాబోయే రెండున్నర సంవత్సరంలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వటం ఖాయమని ములుగు జిల్లాను మరింత అభివృద్ధి పతంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత బిఆర్ఎస్ నాయకులు తీసుకుంటున్నారని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటా ప్రచారం లో చురుగ్గా పాల్గొంటున్నారని తప్పకుండా టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద నాయక్ మల్కా రమేష్ తాటి కృష్ణ ములుగు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము రమేష్ రెడ్డి టౌన్ అధ్యక్షులు విజయకుమార్ వేములపల్లి బిక్షపతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి: చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**విజేత, హుస్నాబాద్ ప్రతినిధి :** హుస్నాబాద్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గుర్తుంచుకోండి నిధులిచ్చేది మోడీ తెచ్చేది బండి పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే కేంద్ర నిధులు దారిమళ్లిస్తారు. నిండు మనసుతో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించండి మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశమిచ్చి హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చి హుస్నాబాద్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ పట్టనానికి విచ్చేసిన బీజేపీ నేతలు నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. హుస్నాబాద్ ఎన్నికల ఇంఛార్జీ కూరపాటి విజయ్, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, నియోజకవర్గ నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్న ఈ సభలో బీజేపీ అభ్యర్థులను గెలపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే: హుస్నాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులతోనే వీధిలో వెలిగే విద్యుత్ లైట్ మొదలు రోడ్లు, డ్రైనేజీ, నీళ్ల సరఫరా, పార్కుల ఏర్పాటు దాకా అన్నీ మోదీ ఇచ్చే నిధులతోనే.. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు 4



లేన్ విస్తరణకు వందల కోట్లు తీసుకొచ్చిన. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా, స్వచ్ఛ భారత్ ద్వారా పెద్ద ఎత్తున కేంద్రం నిధులిచ్చింది. స్వనిధి ద్వారా 2431 మందికి 4కోట్ల 35 లక్షల రూపాయలు లబ్ది చేకూర్చినం. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లు ఇచ్చిన. టెన్త్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించిన. ఆసుపత్రులకు మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందించిన. ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్న హుస్నాబాద్ ను మున్సిపాలిటీగా మార్చిన తరువాత ఏమైనా అభివృద్ధి జరిగిందా? కాంగ్రెస్, బీఆర్ఎస్ ను గెలిపిస్తే ఏమైనా హుస్నాబాద్ ను అభివృద్ధి చేశారా? ఇప్పటికీ వర్షాకాలం వస్తే వరద నీటితో అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్ ప్రాంతాలు



జలమయమవుతున్నాయి. అడ్డగోలు ఇంటి పన్నులు పెంచడంతో వ్యాపార, వాణిజ్య వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి. స్మశానవాటిక లేక ఆరెపల్లి వాసుల ఇబ్బందులు పడుతున్నారు. హుస్నాబాద్ ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే..వరద ముప్పు లేకుండా అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తా. ఇంటి పన్నును క్రమబద్దీకరిస్తా ఆరెపల్లికి స్మశాన వాటికను నిర్మిస్తా.పట్టణాన్ని అమ్రుత్ స్కీం పరిధిలోకి తీసుకొస్తా స్లమ్ ఏరియాలను అభివృద్ధి చేస్తా బంజారా భవన్ ను పూర్తి చేయిస్తా. సైనిక్ స్కూల్, ఏకలవ్య, నవోదయ స్కూళ్లను హుస్నాబాద్ లోనే ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తా. పొట్లపల్లి దేవస్థానం వరకు 4 లేన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తా.

# విద్యా పునాదిని దెబ్బతీస్తున్న కేంద్రం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నది. 2026-27 బడ్జెట్‌లో విద్య మంత్రిత్వ శాఖకు కేటాయింపు చేసినది రూ.1,39,289 కోట్లు కాగా, 2025-26లో ఇది రూ.1,28,650 కోట్లు. నామమాత్రంగా పెరుగుదల ఉన్నా, వాస్తవ ద్రవ్యోల్బణ సర్దుబాటు చేసిన, వ్యయం స్థిరంగా ఉంది. మొత్తం జీడీపీలో విద్య ఖర్చు సుమారు 3-4శాతం మాత్రమే. ఇది జాతీయ విద్యా విధానం ఎన్ఈపి, సూచించిన ఆరు శాతం లక్ష్యానికి చాలా తక్కువ. కేంద్ర ప్రభుత్వ కేటాయింపు కేవలం జీడీపీలో 0.3శాతం. మొత్తం అంచనా ఖర్చు రూ.53.5 లక్షల కోట్లలో విద్య వాటా సుమారు 2.6శాతం. అనుపాతంగా చూస్తే, జీడీపీ పెరుగుతున్నప్పటికీ విద్యకు ప్రాధాన్యం తగ్గుతోంది.ఇతర దేశాలతో పోలిస్తే ఈ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. జపాన్, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలు తమ జీడీపీలో ఆరు శాతం లేదా అంతకంటే ఎక్కువను విద్యపై ఖర్చు చేస్తున్నాయి. ఆర్థిక బలం, ఆవిష్కరణలు, సామాజిక స్థిరత్వానికి ప్రజా పెట్టుబడి కీలకమని అవి గుర్తించాయి. కానీ, భారతదేశం విద్యకు తగిన పెట్టుబడి లేకుండా ప్రపంచశక్తిగా మారాలనే ఆశయం బలహీనమైన పునాదిపై నిలబడింది.. 2014-15లో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 11,07,101, 2023-24కు వచ్చేసరికి అవి 10,17,660కు తగ్గాయి. దశాబ్దకాలంలో 89,441 ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయబడ్డాయి. 33 లక్షల మంది విద్యార్థులు ఒక్క ఉపాధ్యాయుడే ఉన్న పాఠశాలల్లో చదువుతున్నారు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ విద్యాసంస్థలలో తగిన పెట్టుబడి లేక పోవడం వల్ల డ్రాపౌట్‌లు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 65.7 లక్షల మంది పిల్లలు పాఠశాల వ్యవస్థ నుంచి బయటకు వచ్చారు. వీరిలో దాదాపు సగం మంది బాలికలే. ఇది పేదరికం, పాఠశాల మూసివేతలు, మాధ్యమిక పాఠశాలల కొరత, అసురక్షిత ప్రయాణం, ప్రజామద్దతు లేకపోవటం వంటి అంశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు బడ్జెట్ 2026లో పునర్ నమోదు, వారిని స్థిరంగా చేయడం నిలుపుదల సామాజిక మద్దతుకు సమగ్ర వ్యూహం లేదు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలపరచడం బదులు, ఎన్ఈపికి అనుసంధానమైన అంశాలపై అకాడెమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ఎబిసి, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ ఎన్‌సిఎఫ్‌ఆర్, అపార్, పిఎం-శ్రీ దీక్ష వంటి పథకాలపై ఎక్కువగా దృష్టిపెట్టింది. అదేవిధంగా పబ్లిక్-ప్రయివేటు భాగస్వామ్యం పిపిపి, మోడల్‌ను విద్యలో ముందుకు తీసుకొస్తోంది. ఇది సామర్థ్యం, ఆవిష్కరణ పేరుతో ప్రభుత్వ విద్యాసంస్థలను వాణిజ్యపరంగా మారుస్తోంది. ఖర్చును విద్యార్థులు, వారి కుటుంబాలపై మోపి, ప్రభుత్వవిద్యను ప్రయివేటు లాభాలకు తలుపులు బార్లా తెరుస్తోంది. ఉన్నత విద్యలో అంతర్జాతీయీకరణ, పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామ్యం, వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్ విబిఎస్ఎ, బిల్లుతో "తీవ్రమైన కేంద్రీకరణ" ద్వారా నియంత్రణ వ్యవస్థ ప్రతిపాదన ఇవన్నీ అధిక కేంద్రికరణను, మార్కెట్ దృక్పథాన్ని సూచిస్తున్నాయి. ప్రజాపెట్టుబడికి బదులు నియంత్రణ పునర్వ్యవస్థీకరణకు ప్రాధాన్యమిస్తూ, ప్రజాస్వామ్య నియంత్రణను, సంస్థాగత స్వతంత్రతను బలహీనపరుస్తున్నాయి.ఈ నిర్లక్ష్యం పాఠశాలలు, విశ్వవిద్యాలయాలకే పరిమితం కాదు.. ఐసిడిఎస్, మధ్యాహ్న భోజన పథకం వంటి పునాది సంక్షేమ విద్యావ్యవస్థలకూ విస్తరించింది. సక్షమ్ అంగన్‌వాడి-పోషణ్ 2.0కు 2026-27లో కేటాయింపు రూ.23,100 కోట్లు మాత్రమే గత సంవత్సరం రూ.21,960 కోట్లు. పోషకాహార ఖర్చు ప్రమాణాలు పెరుగుతాయని హామీనిచ్చినా, ఇది రోజుకు ఒక్కరికి కేవలం 38 పైసల పెరుగుదల మాత్రమే. ఇంకా 3.38 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటికే దిక్కులేదు. 4.61 లక్షలకు మరుగుదొడ్లు లేవు.. ఇది బాల్య విద్య, పోషణ పునాదినే దెబ్బతీస్తోంది. అలాగే దేశంలో ఉన్నత విద్యను



అభివృద్ధి చేయక పోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. ఈ బడ్జెట్ విద్యను సామాజిక హక్కుగా కాకుండా మార్కెట్ ఆధారిత సేవగా మార్చుతోంది. నైపుణ్యాలు, క్రెడిట్లు, ఉద్యోగయోగ్యతకు ప్రాధాన్యమిస్తూ, ప్రజా పెట్టుబడి, ఉపాధ్యాయ నియామకాలు, సామాజిక రక్షణను పక్కన పెట్టింది. సంకుచితమవుతున్న ప్రభుత్వ పాఠశాలలు, ఒక్క ఉపాధ్యాయుడే ఉన్న తరగతులు, భారీ డ్రాపౌట్‌లు, వాణిజ్యీకరించిన సంస్థలు, పెరుగుతున్న సామాజిక విభేదాలపై అభివృద్ధి చెందిన భారత్ నిర్మించలేం. వికసిత భారత్ నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా ఉండాలంటే, ప్రజావిద్యను మళ్లీ సార్వత్రిక హక్కుగా గుర్తించి జాతీయ ప్రాధాన్యతగా పెట్టాలి. లేకపోతే, భారత వృద్ధి విస్తృతంగా కనిపించినా పునాదులు బలహీనంగానే ఉంటాయి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# కేబుల్ అసోసియేషన్ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

డా. బరిగెల శివ

**విజేత ఖమ్మం:** కేబుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం ఘన విజయం సాధించింది. అనుకున్నదానికంటే ఎక్కువ సంఖ్యలో అసోసియేషన్ సభ్యులు, కేబుల్ రంగ ప్రతినిధులు హాజరుకావడం సంతోషకరంగా మారింది. ఇది కేబుల్ రంగంపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఉన్న అసంతృప్తిని స్పష్టంగా ప్రతిబింబించింది. సమావేశంలో ప్రధానంగా 252 జీవోకు వ్యతిరేకత వ్యక్తమైంది. గతంలో అమలులో ఉన్న విధంగా 12 అక్రిడిటేషన్లు ఇవ్వాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం కేవలం 2 అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామనడం సిగ్గుచేటు చర్యగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం



కేబుల్ రంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నంగా ఉందని వక్తలు విమర్శించారు.

**ఈ సమావేశానికి మద్దతుగా నిలిచిన వారు:**

టి యు డబ్లు జె విరహత్ ఆలీ
టి యు డబ్ల్యూ జె మారుతీ సాగర్
సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి
ఎం ఎస్ ఓ, ఓనర్స్
అనేకమంది కేబుల్ చైర్మన్లు

ప్రభుత్వం తక్షణమే 252 జీవోను సవరించి, గతంలో ఉన్న విధంగా అక్రిడిటేషన్ విధానాన్ని పునరుద్ధరించాలని సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. కేబుల్ రంగంలో పని చేస్తున్న వృత్తిపరమైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని, సమాన హక్కులు కల్పించాలని స్పష్టమైన సందేశం ఇచ్చింది.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పింఛన్లు నూతన రేషన్ కార్డులు ఇప్పిస్తాం

స్పీకర్ సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తాం

19వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దుద్యాల అమృత లక్ష్మణ్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డు అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యమవుతుందని 19 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దుద్యాల అమృత లక్ష్మణ్ అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. ఆదివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గల రామయ్య గూడలో చైర్పర్సన్ అభ్యర్థి గడ్డం అనన్యతో కలిసి రోడ్ షో ప్రచారం నిర్వహించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని ఆమె స్పష్టం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తానని ఆమె తెలిపారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు చేస్తానని ఆమె చెప్పారు. వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దే వరకు విశ్రమించనని ఆమె తెలిపారు. వార్డు ప్రజల లో ఒకరిగా ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని ఆమె అన్నారు.

# 12వ వార్డులో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రచారం

చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

వార్డు అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యం

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం

12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అత్వెల్లి నాగేష్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డు అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యమని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అత్వెల్లి నాగేష్ అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 12వ వార్డులో గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఉన్నారు. వార్డు ఇంచార్జ్ ఎన్కతల వెంకటయ్య మానయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తా నని ఆయన స్పష్టం చేశారు. వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు అనునిత్యం ప్రజలతో భాగస్వామ్యంగా ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఓపెన్ సైడ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డుకు అత్యధిక నిధులు పెట్టి అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం






శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గజ్జెల కాంతం

అడుగడుగున బ్రహ్మారథం పట్టిన ప్రజలు

**అక్షర విజేత: నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజ్జెల కాంతం ఎన్నికల ప్రచారం - అడుగడుగునా బ్రహ్మారథం పట్టిన ప్రజలు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గజ్జెల కాంతం ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా 3,4,వ వార్డ్ లలో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారాయణఖేడ్ పట్టణంలో చేపట్టిన పనుల గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని నారాయణఖేడ్ పట్టణ ప్రజానీకానికి ఎంపీడఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో ఎల్గొన్నారు.

# మీ ఆడబిడ్డగా వస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపించండి

## 6వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థి.. మాదినేని రజిని.




**విజేత వైరా :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని టీఆర్ఎస్, సీపీఐ, టిడిపి పార్టీలు బలపరిచిన ఆరో వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాదినేని రజిని ఇంటింటి ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు . ఆమె మాట్లాడుతూ ఆరవ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ వార్డు ప్రజలందరూ మీ అమూల్యమైన ఓట్లు నా గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఆడబిడ్డగా అభ్యర్థిస్తున్న వార్డులో ఉన్న ఉన్న సమస్యలు పట్ల అవగాహన ఉన్నదని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పనిచేశానని నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే సమస్యల సాధన కొరకు మరింత శక్తివంతంగా పనిచేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. వార్డులో డ్రైనేజీ సమస్యలు. వీధిలైట్లుసమస్య ఇంటి పన్నుల విషయంలో అవకతవకలు లేకుండా వర్షాకాలం వరదల వల్ల ముంపుకు గురవుతున్న ఇందిరమ్మ కాలనీవాసులకు కరకట్ట ఏర్పాటు చేయడానికి కృషిచేస్తాను అని అన్నారు పార్టీలకతీతంగా అన్ని రంగాల్లో ఆరవ వార్డును అభివృద్ధి పథంలో ని లుపుటకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆమె తెలిపారు. ప్రచారం ఓటర్లనుండి సిపిఎం అభ్యర్థి నైన నా పట్ల మంచి ఆదరణ, ఆశీర్వాదాలు ఇస్తున్నారని ఆమె తెలిపారు. ప్రచారంలో ఆమె వెంట పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, ఐద్వాజిల్లా నాయకురాలు కొండబోయిన ఉమా, సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, కారేపల్లి మండల కార్యదర్శి కే నరేంద్ర, వైరా డివిజన్ కమిటీ సభ్యుడు వజ్జా రామారావు, వైరా టౌన్ ఐద్వా కార్యదర్శి తోట కృష్ణవేణి, కంసాని మల్లికా,చావా కళావతి, బాణాల కృష్ణమాచారి చిత్తారునాగరాజు మల్లెంపాటి ప్రసాద్ కొనిజర్ల సిపిఎం పార్టీ మండల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు,యనమద్ది రామకృష్ణ,నర్వనేని చిన్న సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదు



ఎన్నికల ప్రచారంలో

మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ నాయకులు బెదిరింపులతో కాదు అభివృద్ధి చూయించి ఓట్లు అడగాలి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో శేరిగూడ, మలిశెట్టి గూడ 14, 15, 16 వ వార్డులలో ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ లు ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నాయి కానీ గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి చేసిన అభివృద్ధి పనులు శూన్యం అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన నిధులను ఇప్పుడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నేను 2 కోట్ల 50 లక్షలు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాడని, మున్సిపాలిటీ ప్రజలకు అర్థం అవడానికి ఈ విషయాన్ని సభాముఖంగా తెలుపుతున్నానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామో అని భయంతో కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, నేను ఎమ్మెల్యేగా 15 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఇలా బెదిరింపులు అన్నమాట రాలేదని ఇలాంటి వారికి ఎన్నికల్లో ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు 2,500/- ఇస్తామని మోసం చేసిందని, ఆడపిల్ల పెళ్లిలకు తులం బంగారం అన్నారు కానీ ఇప్పటివరకు ఇచ్చిన దాఖలు లేవని ఏదైనా చేశారు. భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ మాట్లాడుతూ... శేరిగూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులు 14వ వార్డు మొద్దు శ్రావణి, 15వ వార్డు క్యామ శంకర్, 16వ వార్డు అల్వాల జ్యోతి వెంకటరెడ్డి లు ముగ్గురు కూడా చాలా మంచి వ్యక్తులని, మీరందరూ పాలించడానికి రాలేదు సేవకులుగా మీ ముందుకు వచ్చారని వీరిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మొద్దు అంజిరెడ్డి, కయితీ మోహన్ రెడ్డి, మొద్దు విజయేందర్ రెడ్డి దండెం రామ్ రెడ్డి, కర్నాటి రమేష్, బూడిద రాంరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన పనులే నా గెలుపుకు నాంది

చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

నాకు రెండవసారి అవకాశం కల్పించండి

అనునిత్యం ప్రజలతో భాగస్వామ్యం

20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మి ఎల్లేశం



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మీ అన్నారు. నన్ను ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను వేడుకున్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల రాజీవ్ గృహకల్ప లో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. నా కుమారుడు జైదుపల్లి మురళి చేసిన అభివృద్ధి పనులే నా గెలుపుకు కారణం అవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేస్తానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నా కుమారుడు ప్రభుత్వంతో పోరాడి అభివృద్ధి పనులు చేయడం విశేషమని ఆమె కొనియాడారు. అనునిత్యం ప్రజా సంబంధాలు కొనసాగిస్తూ సంవత్సరము పరిష్కరించడమే లక్ష్యంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రచార సమయంలో పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించి రాసుకుంటున్నానని ఆమె తెలిపారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డుకు అత్యధిక నిధులు తెచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# వార్డు అభివృద్ధి కై కోటి రవై లక్షల నిధులు మంజూరు చేపిస్తా

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి 32 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలి హారికను గెలిపించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. వార్డు అభివృద్ధి కోసం ఒక్క కోటి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వార్డ్ ప్రజలకు హామీ ఇచ్చారు. నీలి హారికను భారీ మెజార్టీతో గెలిపించి వార్డ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్ ఆదమ్ సంతోష్ వార్డులో పర్యటించి గడపగడప ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై ఉన్నారని కచ్చితంగా బెల్లంపల్లి పూర పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు...

# సాటి మనిషికి సహాయం చేయడం జీవిత పరమార్థం

చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

బండల ఇండ్లు, రేకులు ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మిస్తాం

10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అర్థ సుధాకర్ రెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మీ ఓటుతో పాటు పదిమందితో ఓటు వేయించాలని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. వార్డులో ఎక్కడ చూసినా బండల ఇండ్లు, రేకుల ఇండ్లే కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 10వ వార్డుకు చెందిన అనంతగిరిపల్లిలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రాంతం మున్సిపల్ లో కలిసినా అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమని ఆయన తెలిపారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుందన్నారు. సుధాకర్ రెడ్డి స్థానికేతరుడు అని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థి చెప్పడం అవివేకం అని ఆయన ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే చేసిన దుర్మార్గపు పాలన వలన అభివృద్ధి చెందలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. నన్ను మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా భావించి ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# ఖేడ్ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం

ఖేడ్ మున్సిపల్ పీఠం పైన గులాబీ జెండా ఎగర వేస్తాం

ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి





**అక్షర విజేత: నారాయణఖేడ్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 2,3,4వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి

2వ వార్డు అభ్యర్థిగా మంజుల దుర్గయ్య

3వ వార్డు అభ్యర్థిగా స్వప్న అభిషేక్ షెత్కార్

4వ వార్డు అభ్యర్థిగా అభిషేక్ షెత్కార్

అభ్యర్థులను కారు గుర్తుకు

ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...

నారాయణఖేడ్ పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గల్లి గల్లికి సిసి రోడ్లను, ప్రతి ఇంటికి తాగడానికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని అందించిన ఘనత మాకే దక్కుతుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ఆక్సిజన్ పార్క్, ఏర్పాటు చేశామని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**విజేత ఖమ్మం:-** డిడిహెచ్ఎస్ డోర్నకల్ 81 టెన్త్ క్లాస్ బ్యాచ్ కేథరిన్ ప్రాంగణంలో డోర్నకల్ లో గెట్ టుగెదర్ జరుపుకున్నాము. ఈరోజు అనగా 8.2.2026. రోజున పదవ తరగతి పూర్వ విద్యార్థుల కలయిక జరిగింది. మా బ్యాచ్ లో ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ అయిన వాళ్లను సన్మానం చేసిన ము. ఈ కార్యక్రమంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాము. అందరము చాలా సంతోషంగా ఉన్నాము. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైనటువంటి. శెట్టి రంగారావు. సంజీవరావు. సుదర్శన్. సుధాకర్. ఉపేందర్ రెడ్డి. పద్మయ్య. ఎలియాజరు. నజీర్. పాల్ జాన్. గ్లోరీ. దేవమ్మ. నిర్మల జ్యోతి. స్వరూప. సుగుణ. షర్మిల. మరియు ఎస్ రత్నం.

# ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సందర్శించారు. ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం నాటితో ముగియగా, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన కౌంటింగ్ హాల్ కు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, ఎన్నికల విధుల్లో నియమించబడినపోలీసు సిబ్బంది చివరి రోజైన ఆదివారం నాడు పెద్ద సంఖ్యలో ఐ.డీ.ఓ.సీ లోని ఫెసిలిటేషన్ సెంటర్ కు తరలివచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, భీంగల్ పట్టణాలలో ఈ నెల 09వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందాలు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను, కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలు లో ఉంటుందని తెలిపారు.

# 18వ వార్డులో చాపకింద నీరులా ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి

18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చొప్పరి యాదయ్య ముదిరాజ్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డు అభివృద్ధి లక్ష్యంగా రహర్నిశలు కృషి చేస్తానని 18 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చొప్పరి యాదయ్య ముదిరాజ్ అన్నారు. కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 18వ వార్డుకు చెందిన రామయ్య గూడలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వార్డులోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని సరఫరా చేసి ఆగు నీటి సమస్య తీర్చిన ఘనత కేసిఆర్ దేనని ఆయన కొనియాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేసి అందరిలో ఒకరిగా కాకుండా ప్రజల గుండెల్లో నిలిచారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాలు చేశారని ఆయన ఆరోపించారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్దని ఘాటుగా స్పందించారు. ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చక అబద్ధపు మాటలతో మాయాజాలం సృష్టించాడని ఆయన ధ్వజమెత్తారు. సర్పంచ్ ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కూడా అధమ స్థానానికి చేరుకుంటారని ఆయన జోష్యం చెప్పారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# 4వ వార్డులో దూసుకుపోతున్న ఎంఐఎం

పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి

వార్డులో మౌలిక వస్తువులను కల్పిస్తాం

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

4వ వార్డు ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వార్డులో మౌలిక వసతులు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని 4వ వార్డు ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ అన్నారు. మా అన్నయ్య సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నేతృత్వంలో వార్డును అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోగల 4వ వార్డుకు చెందిన శివారెడ్డిపేటలో గడపగడపకు తిరుగుతూ పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలిగిన వెంటనే నా దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకుంటూ ఉంటానని ఆయన తెలిపారు. నేను కౌన్సిలర్ ఎన్నికల్లో ఆశతో పోటీ చేయడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆయన అన్నారు. వార్డును అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతోనే కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.....

# వార్డ్ అభివృదికి తోడుపడతా.....





**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీ సిపిఐ పార్టీ 5వ వార్డ్ అభ్యర్థి శనిగారపు రాజేందర్ పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడప తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తనను గెలిపిస్తే వార్డులో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చదువుకునే యువతీ యువకులకు వార్డులో ఉన్నటువంటి శేషగిరి విజ్ఞాన భవన్ ను ప్రారంభించి. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. 5వ వార్డ్ అభివృద్ధి చేసి వార్డు రూపు రేఖలు మార్చేస్తానని హామీ ఇచ్చారు.. చదువుకునే యువతీ యువకులకు వార్డులో ఉన్నటువంటి శేషగిరి విజ్ఞాన భవన్ ను పూన ప్రారంభించి ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీపడే వారికి లైబ్రరీనీ ఏర్పాటు చేస్తానన్నారు. వార్డు లో అవసరమైన చోట నూతన డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. వార్డులో చిన్న పిల్లల చదువుల కోసం శాశ్వత అంగన్వాడి భవనాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వంతో పోరాడి సాధిస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తన సొంత ఖర్చుతో అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు.. వార్డులో వీధి కుక్కలు , పందుల బెడద లేకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరారు...

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్ కొర్స. విజయలక్ష్మి



**విజేత,పినపాక :** పినపాక మండలం ఏల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచే దిశగా పరిశుభ్రత పనులను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొర్స. విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. అలాగే, ఏల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలకు ఎప్పుడూ ప్రజలందరికీ సహకరిస్తానని సర్పంచ్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి కాంగ్రెస్ తో మాత్రమే సాధ్యమవుతుంది

ఇల్లందు 11 12 13 వార్డులలో మల్లి బాబు

యాదవ్ వినూత్న ప్రచారం





**విజేత ఖమ్మం :** పల్లెల అభివృద్ధితోపాటు పట్టణ ప్రగతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యమవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూ అక్రమ దందాలు, పేదల ఇండ్లు తొలగించడం, సింగరేణి బొగ్గును అక్రమ మార్గాల్లో తరలించడం తప్ప ఇల్లందు మున్సిపాలిటీకి ఒరిగింది ఏమీ లేదని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన దగ్గర నుండి రాజకీయ పక్షాలు వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లిబాబు యాదవ్ కుమ్మరి వాళ్ళ ఇళ్ళల్లో సారెలు పట్టి కుం డలు చేయడం, కట్టలు కొట్టే వారి దగ్గర గొడ్డలితో కట్టెలు కొట్టడం లాంటి కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఉండేదని, ఎప్పుడైతే కార్పొరేట్ పార్టీలు పరిపాలన చేస్తున్నాయో కులవృత్తులు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని, సరైన జీవనోపాధి లేక పెద్దపెద్ద బడా కంపెనీల దగ్గర పనిచేయాల్సిన దుస్థితికి వచ్చిందని, గతంలో తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ కూడా బిజెపి లాంటి పార్టీలకు వత్తాసు పలికి ప్రభుత్వ ఖజానాన్ని నిలువు దోపిడీ చేసిందని, మళ్లీ వాళ్ళ మాయ లో పడి మోసపోవద్దని, ఈ విషయాన్ని కమ్యూనిస్టు సోదరులు కూడా దృష్టిలో పెట్టుకుని అభివృద్ధికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి, 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ధనియా కుల హనుమంతరావు, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్దిని హరిబాబు, గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, ఎ. మధు, కోపెల్ల రవి, గంగరాజు, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, మద్ది జంపయ్య, వెంకన్న మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతి కాంగ్రెస్ తో మాత్రమే సాధ్యమవుతుంది





ఇల్లందు 11 12 13 వార్డులలో మల్లి బాబు

యాదవ్ వినూత్న ప్రచారం

**విజేత ఖమ్మం:** పల్లెల అభివృద్ధితోపాటు పట్టణ ప్రగతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యమవుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో భూ అక్రమ దందాలు, పేదల ఇండ్లు తొలగించడం, సింగరేణి బొగ్గును అక్రమ మార్గాల్లో తరలించడం తప్ప ఇల్లందు మున్సిపాలిటీకి ఒరిగింది ఏమీ లేదని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో నామినేషన్ ప్రక్రియ పూర్తయిన దగ్గర నుండి రాజకీయ పక్షాలు వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లిబాబు యాదవ్ కుమ్మరి వాళ్ళ ఇళ్ళల్లో సారెలు పట్టి కుం డలు చేయడం, కట్టలు కొట్టే వారి దగ్గర గొడ్డలితో కట్టెలు కొట్టడం లాంటి కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఉండేదని, ఎప్పుడైతే కార్పొరేట్ పార్టీలు పరిపాలన చేస్తున్నాయో కులవృత్తులు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని, సరైన జీవనోపాధి లేక పెద్దపెద్ద బడా కంపెనీల దగ్గర పనిచేయాల్సిన దుస్థితికి వచ్చిందని, గతంలో తెలంగాణ సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ కూడా బిజెపి లాంటి పార్టీలకు వత్తాసు పలికి ప్రభుత్వ ఖజానాన్ని నిలువు దోపిడీ చేసిందని, మళ్లీ వాళ్ళ మాయ లో పడి మోసపోవద్దని, ఈ విషయాన్ని కమ్యూనిస్టు సోదరులు కూడా దృష్టిలో పెట్టుకుని అభివృద్ధికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి, 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ధనియా కుల హనుమంతరావు, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్దిని హరిబాబు, గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, ఎ. మధు, కోపెల్ల రవి, గంగరాజు, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, మద్ది జంపయ్య, వెంకన్న మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ

కానిస్టేబుల్ కోగిల దినేష్ అభినందనీయ సేవ



**విజేత/పరకాల ప్రతినిధి :** శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలో విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొంటున్నప్పటికీ, సరైన స్పోర్ట్స్ డ్రెస్సుల కొరత ఉందని గమనించిన గ్రామానికి చెందిన యువకుడు, కానిస్టేబుల్ కోగిల దినేష్ ఆదివారం క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. గ్రామానికి చేరుకున్న దినేష్ విద్యార్థుల అవసరాలను తెలుసుకొని, తన వంతు సహకారంగా క్రీడా డ్రెస్సులు అందజేసి వారిని ప్రోత్సహించారు. ఆయన ఈ దాతృత్వ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. దినేష్ చేసిన సేవకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనను ఘనంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇటువంటి సహకారం ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

# పరకాల కరాటే విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు..!



**విజేత: పరకాల/ హనుమకొండ :** క్రియేటివ్ కరాటే డో కు చెందిన పరకాల విద్యార్థులు ఆదివారం నాడు హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ మార్షల్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన అంతర్జాతీయ కరాటే చాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పలు పథకాలు సాధించినట్లు క్లబ్ వ్యవస్థాపకులు మాడ సంపత్ తెలిపారు. జూనియర్ బ్లాక్ బెల్ట్ స్పారింగ్ లో కె.సాయి తేజ బంగారు పతకం సాధించగా, జూనియర్ ఆల్ కలర్ బెల్స్ స్పారింగ్ విభాగంలో ఎస్. పృథ్వి విహార్ బంగారు పథకం ,జూనియర్స్ కటా విభాగంలో ఎల్.అభినవ్ చంద్ర బంగారు సాధించారు. సబ్ జూనియర్స్ ఆల్ కలర్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో పి. రితికేష్ బంగారు పథకం ,8 సంవత్సరాల బాలుర స్పారింగ్ విభాగంలో ఎస్.షణ్ముఖ వాచస్పతి ,8 సంవత్సరాల బాలికల విభాగంలో సూదమల్ల అస్మిక సమంజనా, 10 సంవత్సరాల బాలుర స్పారింగ్ విభాగాలలో కె.భరత్, పి.యశ్వంత్ అదేవిధంగా కె.అక్షయ శ్రీరామ్ వరుసగా బంగారు పథకం సాధించారు.క్రియేటివ్ కరాటే డో చెందిన విద్యార్థులు అంతా బెస్ట్ పర్ఫామెన్స్ కనపర్చినందుకుగాను క్లబ్ కు జాతీయ అవార్డు లభించినట్లు క్లబ్ వ్యవస్థాపకులు మాడ సంపత్ తెలిపారు.

# నంగునూర్ మండలం గట్లమల్యల గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న: వంగ రాజేశ్వర్ రెడ్డి



**విజేత, నంగునూరు :** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం గట్లమల్యల గ్రామానికి చెందిన గోజిగాల బిక్షపతి, వంగ రాజేశ్వర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం అదే గ్రామంలో బుద్ధి పోషయ్య కూతురు నూతన వస్త్రాల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి ఆశీర్వాదాలు అందజేశారు. మంగళరహపు నర్సింలు తండ్రి రాములు మరణించిన విషయం తెలుసుకుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అలాగే గట్లమల్యల సీతారాంపల్లి గ్రామానికి చెందిన బత్తుల వెంకట్, బాలయ్య తండ్రి మల్లయ్య ఆదివారం మరణించగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

# వేములవాడ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**విజేత, వేములవాడ ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించలని ఓటర్లను కోరుతున్నాను. గత పది సంవత్సరాలలో ఒకసారి బీజేపీ బిఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని కోరడం కోరుతున్నా. కేటీఆర్ వేములవాడ లో మాట్లాడిన మాటలు అతని అహంకారనికి నిదర్శనం కేటీఆర్ మాట్లాడిన తీరు చూస్తుంటే అతని బుర్జ మనస్తత్వానికి నిదర్శనం. మొదట కేటీఆర్ వేములవాడ వచ్చి నా అయ్యా వేములవాడ అభివృద్ధి చేయలేదు ప్రజలను క్షమాపణలు కోరుతారు అనుకున్న. మా హయాంలో వేములవాడ అభివృద్ధి చేయలేము ప్రజలారా మన్నించండి అంటాడు అనుకున్నాం. కేటీఆర్ నువ్వు మొదటి సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు ని కుడివైపు మూడో బ్రిడ్జి కనిపించలేదా, మీ హయాంలో అర్ధాంతరంగా ఆగిపోతే మేము వచ్చాక పనుంది ప్రారంభించాం మీరు బ్రిడ్జి నిర్మాణ భూసేకరణకు నిధులు ఇవ్వకుంటే 12 కోట్ల నిధులు ఇచ్చి మేము బ్రిడ్జి పనులు చేస్తున్నాం. నీ రెండో మీటింగ్ జరిగిన స్థలం వద్ద 80 ఫీట్ల రోడ్డు వెడల్పు నీ కంటికి కనిపించలేదా, నువ్వు వేములవాడలో మీటింగ్ పెట్టిన ప్రతి చోట అభివృద్ధి చేసిన పనులు ఉన్నాయి మేము వందల కోట్ల రూపాయలతో అబివృద్ధి చేస్తున్నాం. కేటీఆర్ వేములవాడ లో పచ్చి అబద్ధాలు ఆడారు రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేశాం అన్నారు. మీ హయాంలో ఒక్క పాత ఇటుక తీసి కొత్త ఇటుక కూడా పేర్చలేదు ఆ మాటలు అన్నందుకు సిగ్గుపడాలి కేటీఆర్.. వెయ్యి కోట్లతో వేములవాడ అభివృద్ధి చేస్తున్నాం నువ్వు పెట్టిన రెండవ మీటింగ్ నుండి సక్కగా చూస్తే రాజన్న ఆలయ అభివృద్ధి కనిపిస్తుంది. మీ హయాంలో గాలికి వదిలేసిపనులన పనులు ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్నాయి నువ్వు చెప్పే కల్లబొల్లి మాటలు వేములవాడ ప్రజలు నమ్మరు. ప్రజలు విజ్ఞులు మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచి చైర్మన్ పీఠం కైవశం చేసుకుంటాం.

# అడ్వకేట్ స్వప్న దారుణ ఘటనపై న్యాయం కోరుతూ రిలే నిరాహార దీక్ష



**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో అడ్వకేట్ స్వప్న దారుణ ఘటనపై న్యాయం కోరుతూ న్యాయవాదులు నిర్వహించిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్న కార్యక్రమంలో ఆదివారం బార్ కౌన్సిల్ కంటెస్టింగ్ మెంబర్స్ తేజస్విని మేరెడ్డి మరియు శ్రీ జక్కుల వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు. వీరితో పాటు చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాండురంగారెడ్డి, శంషుద్దీన్, బాలస్వామి, సత్యానందం, రాజశేఖర్, ఉదయ్, శివరాజ్, సాయిరాం, ఆనంద్, అభిలాష్ రెడ్డి, శ్రావణ్, జ్యోతి, విట్టల్, వినయ్, సందీప్, రవీందర్, స్నేహ, చందు తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. న్యాయవాదుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఊరెళ్ల గ్రామంలో ఇంటింటా డోర్ టు డోర్ ప్రచారం



**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో, ఊరెళ్ల గ్రామంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణ రెడ్డి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు శ్రీ కుండే గణేష్, చేవెళ్ల జిల్లా యువ నాయకులు డా. వైభవ్ రెడ్డి, చేవెళ్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ కలిసి గ్రామ కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఊరెళ్ల గ్రామంలోని రామాలయం ఎదుట ఉన్న రచ్చబండ వద్ద ఒక కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, ప్రజలు తమ మద్దతును తెలియజేశారు

# ఓట్ల పండుగలో క్యాంపు రాజకీయాలు. ఇండ్లకు తాళాలు వేసి క్యాంపులలోనే ప్రజలు

మోసం చెయ్యడంలో అన్ని పార్టీలది ఒకేదారి

పేదలకు అండగా నిలబడి పోరాడే సిపిఐ పార్టీ నీ ఆదరించండి కంకి కొడవలి గుర్తుపై ఓటేసి మక్బూల్ ను గెలిపించండి

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య



**విజేత, చేవెళ్ల :** నిరంతరం పేద ప్రజల తరపున పోరాడే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నీ ఆదరించండి అండగా నిలిచి కంకి కొడవలి గుర్తుపై ఓటేసి సిపిఐ పార్టీ అభ్యర్థి మక్బూల్ గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య ప్రజలను కోరారు ఈరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 10వ వార్డు రామన్నగూడలో గడప గడపకు ప్రచారం చేసి ప్రజలను కలిసి అభ్యర్థించారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు నిరంతరం మాయమాటలు చెప్పి. ప్రజలను మోసం చేసే బూర్జువ పార్టీలకు మరోసారి ఓటేసి మోస.పోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఓటుకు నోటు ఇచ్చి. ప్రజలకు మద్యం తాపీ ఓటును కొనుగోలు చేసి గెలిచిన అనంతరం వారి సొంత ప్రయోజనాల కోసం ప్రజలను పీడించే పార్టీలను ఓడించి నిరంతరం ప్రజల కోసమే ఆలోచన చేసే సిపిఐ పార్టీకి ఓటు వేసి గెలిపించి చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధిని పదవ వార్డు అభివృద్ధిని చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మాయ చేస్తున్నదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు తుంగలో తొక్కి పేదలను మోసం చేసిన పార్టీ లేనని ఆయన విమర్శించారు ఎన్నికల ప్రచార సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య జిల్లా సమితి సభ్యులు సుధాకర్ గౌడ్ , మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ పాపయ్య శివ జలీల్ ఒగ్గు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఏకు దివ్య -విద్యాసాగర్ గెలిపించండి...

నిధులు ఇచ్చే బాధ్యత నాది ..

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. ..





**విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిసిపాల్ ఎన్నికల సందర్భంగా 4 వ వార్డు అభ్యర్థి ఏకు దివ్య -విద్య సాగర్ గారికి మద్దతుగా గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఏకు దివ్య -విద్య సాగర్ గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లని ఓటు అభ్యర్థించిన గౌరవ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.** ...

పరకాల మున్సిపాల్ పరిధిలోని 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఏకు దివ్య -విద్య సాగర్ గారిని ఈ నెల ఫిబ్రవరి 11 వ తేదీన జరగబోయే మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఏకు దివ్య -విద్య సాగర్ కౌన్సిలర్ గెలిస్తే 4వ వార్డు మరింత సుందరంగా మారుతుందని అన్నారు... కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తెచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది. 4వ వార్డులో డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లు,నీళ్ల సమస్యను'ఇందిరమ్మ ఇండ్ల ను, పది సంవత్సరాల గత ప్రభుత్వం డ్రబల్ బెడ్ రూంలు ఇస్తా అని ఇవ్వకుండా చివవి కొన్నిరోజులముందు గృహలక్ష్మి పథకంతో ఇండ్లు పూర్తి చేసుకోలేని వారి ఇండ్ల సమస్య ను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని వారు తెలపడం జరిగింది. పరకాల మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు కౌన్సిలర్లను గెలిపించుకొని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోగలరని పట్టణ ప్రజలను కోరడం జరిగింది.... ఈ కార్యక్రమం లో 4వార్డ్ ఇంచార్జి బుర్ర దేవేందర్ గౌడ్, అధ్యక్షులు బొచ్చు కుమార్,ఇందిరామ్మా కమిటీ సభ్యులు వీర్ల నర్సయ్య,ఎస్.కే యాకుబ్ పాషా,ఎం.డి రజియా సుల్తానా,గొల్లపెల్లి శంకర్ గార్లు,వార్డ్ సభ్యులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# నేటి సాయంత్రంతో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల గడువు

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్ ను సందర్శించిన ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి.రాజు.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో సోమవారం సాయంత్రం 5 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల గడువు ముగుస్తుంది. మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్ కార్యాలయం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్ ను ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి.రాజు సందర్శించి ఎన్నికల సిబ్బందికీ పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ 9 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 6-2-26....1, 7-2-26....1, 8-2-26....7 మొత్తం 9 మంది పోస్టల్ బ్యాలెట్ ప్రభుత్వ ఉద్యోగులందరు నిర్ణిత గడువు లోపల పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ అధికారులు సూచించారు.

# అనారోగ్యంతో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం




**విజేత,,పినపాక :** పినపాక మండలం మద్దెలగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఏనిక నర్సింహారావును వారి నివాసంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సింహారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రేగా కాంతారావు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అలాగే వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఏ కష్టం వచ్చినా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ముక్తేష్, ఉపసర్పంచ్ కిషోర్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్సై నాగన్న.



**విజేత దేవరకద్ర :** దేవరకద్రలో జరిగే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ ఐ నాగన్న పోటీలో ఉన్న అభ్యర్థులకు నాయకులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వారికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. 11న జరిగే ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటన జరగకుండా ప్రతి ఒక్కరూ నియమా నిబంధనలను పాటించాలని. గుంపులు గుంపులుగా ఉండకుండా. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని. వారికి సూచించారు. సోమవారం సాయంత్రం వరకు 5 గంటల వరకు ప్రచారాలు, ఆటో ప్రచారాలు ముగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు జరిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరు కూడా సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. పోలీసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి ఆశీర్వదించండి మరోసారి మరింత అభివృద్ధి చేస్తాను

కాంగ్రెస్ పార్టీ 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బర్తకి జగన్నాథం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** మరోసారి ఆదరించి ఆశీర్వదించండి 3వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బర్తకి జగన్నాథం అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బర్తకి జగన్నాథం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరిగి "హస్తాం" గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 3వ వార్డును ఇప్పటికే అభివృద్ధి చేశానని మళ్లీ ఆదరించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానన్ని ప్రజలను కోరారు. గతంలో 3వ వార్డు నుండి గెలుపొందిన అనుభవంతో వార్డుపై పూర్తి అవగాహన ఉందని, 3వ వార్డును ఇప్పటికే కోట్ల రూపాయలతో అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. 10 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డులు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడం జరిగిందిని, ప్రతి రేషన్ కార్డు పై సన్నబియ్యం ఇస్తున్నామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా నేను ఎన్నికైన తర్వాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, వార్డులో మౌళిక సదుపాయాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు మొదలైన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే పెన్షన్ రాని వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. కాబట్టి ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికలలో మీ గుండెలపై చేయి వేసి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# హైదరాబాద్ అండర్--23 ఉమెన్స్ వన్డే జట్టుకు వైష్ణవి రత్న ఎంపిక

నాగపూర్‌లో జరిగే బీసీసీఐ ప్రాక్టీస్ మ్యాచులకు ప్రాతినిధ్యం

పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైష్ణవి రత్న



**విజేత,పినపాక :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన హైదరాబాద్ అండర్--23 మహిళల వన్డే క్రికెట్ జట్టుకు వైష్ణవి రత్న ఎంపికైనట్లు హెచ్‌సీఏ అధికారులు ఆదివారం తెలిపారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బి సి సి ఐ) ఆధ్వర్యంలో నాగపూర్‌లో నిర్వహించనున్న ప్రాక్టీస్ మ్యాచ్‌ల కోసం హైదరాబాద్ జట్టు ఈ నెల 11 నుండి 17 తేదీ వరకు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది.ఈ మ్యాచ్‌లలో హైదరాబాద్ జట్టు ముంబై, విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ జట్లతో తలపడనుంది.ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌లకు వైష్ణవి రత్న ఎంపిక కావడం పట్ల క్రికెట్ వర్గాలు,క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మ్యాచ్‌లు నాగపూర్ లో నిర్వహించనున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. వైష్ణవిరత్న పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఉన్నది.

# కళాశాలకు ల్యాప్‌టాప్‌ల వితరణ చేసిన ఈఐ మైండ్ స్పార్క్ సంస్థ



**విజేత, కంగ్టి :** కంగ్టి మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస పాఠశాల జూనియర్ కళాశాల ఈఐ మైండ్ స్పార్క్ సంస్థ తరఫున 10 ల్యాప్‌టాప్‌లను అందజేశారు. విద్యార్థులకు ఆధునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ల్యాప్‌టాప్‌లను విరాళంగా అందించినట్లు ఈఐ మైండ్ స్పార్క్ సంస్థ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పోలేపల్లి రమేష్ తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ విద్యార్థులలో ఆలోచనా సామర్థ్యం, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. విజయ్ మాట్లాడుతూ, తమ పాఠశాలకు ల్యాప్‌టాప్‌లు అందించి విద్యార్థులకు డిజిటల్ విద్యను మరింత చేరువ చేసిన ఈఐ మైండ్ స్పార్క్ సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ల్యాప్‌టాప్‌ల సహాయంతో విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ స్టడీ మెటీరియల్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకోగలరని పేర్కొన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడే మంచి అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు ఈసిటీ ఫ్రాంక్లిన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈఐ మైండ్ స్పార్క్ సంస్థ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం విద్యా రంగంలో ఆదర్శంగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు.

# సొంత ఖర్చులతో విద్యార్థులను విజ్ఞాన యాత్రకు పంపించిన జంగిలి బుగ్గ రాములు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** కప్పపహాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను విజ్ఞాన యాత్రకు జంగిలి బుగ్గరాములు తన సొంత ఖర్చులతో పంపించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్ప పహాడ్ గ్రామంలో ఆదివారం జంగిలి బుగ్గరాములు సొంత ఖర్చులతో 40,000/- రూపాయల ఖర్చుతో బస్సు, స్నాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ బింగి గీతరాములు, గ్రామ పెద్దలు, రాజు రెడ్డి, రవీందర్ రెడ్డి, ఏర్పుల యాదయ్య, జంగిలి సుమన్, జంగిలి ప్రకాష్, జంగిలి నరేష్, విక్కి తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో విద్యార్థులను విజ్ఞాన యాత్రకు పంపించిన జంగిలి బుగ్గ రాములు




**విజేత, ఇబ్రహీంపట్నం :-** కప్పపహాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను విజ్ఞాన యాత్రకు జంగిలి బుగ్గరాములు తన సొంత ఖర్చులతో పంపించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్ప పహాడ్ గ్రామంలో ఆదివారం జంగిలి బుగ్గరాములు సొంత ఖర్చులతో 40,000/- రూపాయల ఖర్చుతో బస్సు, స్నాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ బింగి గీతరాములు, గ్రామ పెద్దలు, రాజు రెడ్డి, రవీందర్ రెడ్డి, ఏర్పుల యాదయ్య, జంగిలి సుమన్, జంగిలి ప్రకాష్, జంగిలి నరేష్, విక్కి తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపాల్టీ లో బీజేపీ అభ్యర్థులను గెలిపిశీచండి

నల్లే నర్సప్ప మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు



**విజేత కృష్ణ :** మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బీజేపీ చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని గౌరవ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారు కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద దాదాపు 15 కోట్లు మంజూరు చేయించి ఇప్పటికే 7 కోట్ల నిధులు ఇప్పించింది. అంతే కాదు దేశం మొత్తం పైన మున్సిపల్టీ ల అభివృద్ధి కీ కేంద్రం లోని గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోది గారి ప్రభుత్వం ప్రతేక చొరవ చూయిస్తున్నారు. అంతే కాదు అన్ని వర్గాల వారి సమగ్ర అభివృద్ధికి అనేక పథకాలను తీసుకు రావడంతో పాటు ప్రపంచంలో నే ఆదర్శవంతమైన అవినీతి రహిత పాలన అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. కావున మక్తలోని ప్రతి ఓటరు బీజేపీ కమలం పై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప పాల్గొన్నారు.

# ఓటర్లు తమ ఓటు హక్కును. స్వేచ్ఛగా వేయండి

డీఎస్పీ వెంకటేశ్వర్లు.



**విజేత దేవరకద్ర :** ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వేసుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణ పురవీధుల గుండా పోలీస్ కవత్తు కార్యక్రమాన్ని నిర్వహించి పురవీధుల గుండా తిరుగుతూ. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు ఎవ్వరు కూడా ఎలాంటి భయం ఆందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, ఎస్సై నాగన్న, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మండల సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి సర్పంచ్ కవితా రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ గ్రామ పార్టీ కమిటీ ని ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులు గోద ఆంజనేయులు యాదవ్,ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి,కమ్మరి బాలాచారి,ప్రధాన కార్యదర్శి నారని శ్రీధర్,కార్యదర్శి తుమ్మ మల్లేశం,సంయుక్త కార్యదర్శి కొంతశీ జహంగీర్,బీసీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడేం సత్తయ్య,ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ముక్కిడి శ్రీనివాస్,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కూరాకుల బాలేష్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఉస్మాన్ మహమ్మద్,యూత్ వింగ్ అధ్యక్షుడు ముక్కిడి గణేష్,యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు సాయికిరణ్ గౌడ్,యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి కుమ్మరి గణేష్,సోషల్ మీడియా అధ్యక్షుడి నందు గౌడ్,కార్యవర్గ సభ్యులు చాకలి మంకేష్,ఆవులకడి పరుశరామ్,చింతకాయల భాస్కర్,కమ్మరి కృష్ణ,బలింపురం రాజు లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అహర్నిశలు కష్టపడి పార్టీ భలో పేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాయల స్వామి,శ్రీశైలం,కనకయ్య బాల్ చంద్రం పాండు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగడి కిష్టాపూర్ క్రీడాకారులకు షూలు పంపిణీ

### యువత క్రీడారంగంలో రాణించాలి

### అంగడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి రాములు గౌడ్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా అంగడి కిష్టాపూర్ గ్రామ క్రీడాకారులకు మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్ 16 మంది క్రీడాకారులకు షూలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని,తమ వంతు ప్రోత్సాహం క్రీడాకారులకు గ్రామ యువతకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.అనంతరం యువతను ప్రోత్సహించినందుకు గ్రామ ఉప సర్పంచ్ సుదర్శన్,క్రీడాకారులు రాములు గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్ గౌడ్,స్టార్ యూత్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి,వార్డు సభ్యులు రాము,అనిల్,యూత్ సభ్యులు కాసుల నవీన్,మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,క్రీడాకారులు రాజు, నాగరాజు, నాగేష్, మైపాల్ రెడ్డి, గణేష్, రవికిరణ్, నవీన్, భాను, సత్యనారాయణ, విష్ణు, వేణు, కరుణాకర్, కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీ నీ బీజేపీ కి అప్పగించండి

### అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిధి గా హాజరు అయ్యి , చొప్పదండి మున్సిపాలిటీ ను బీజేపీ కి అప్పగిస్తే కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండి గా మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారం లో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అబివృద్ధి చేయలేదని , అలాగే 2 ఏళ్లుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అబివృద్ధి దూరంగా ఉందని, బిజెపినీ గెలిపిస్తే తగురుమామిడి ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిని స్థానంలో నూతన బ్రిడ్జి నీ తనే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను, డ్రైనేజీలను పూర్తిచేస్తామని , మినీ ట్యాంక్ బండ్, మరియు ప్రభుత్వ స్థలం లో క్రిడబివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో , ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ సురభి నవీన్ రావు మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్,బిజెపి పార్టీ అభ్యర్థులు పెంచికుల రమాదేవి , చేపూరి హేమ, చిల్ల అర్చన,వడ్లూరి సుధాకర్,పెద్దేలి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి,అనుకరి సాయి కృష్ణ , బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక కార్యకర్తలు నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్ ,రామకృష్ణ ,మల్లేష్, సమర్ ,మహేష్ వేణు వార్డ్ కి చెందిన వ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై ప్రమాదకర మలుపు

### పాఠశాల పిల్లల భద్రతకు ముప్పు



**విజేత,, పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం తోగూడెం గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్న ప్రమాదకర మలుపు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. మలుపు వద్దనే పాఠశాల ఉండటంతో చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రతా చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్



**విజేత,పిట్లం :** పిట్లం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆదివారం సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతులను తెలుసుకున్నారు. వంటగదిని, భోజన తయారీని పరిశీలించారు. నన్ను ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఇమ్రోజ్, అశోక్, నవీన్ ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు- జగిత్యాల డి.ఎస్పీ. రఘుచందర్








**విజేత,రాయికల్ :** రాయికల్ పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేయాలని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు. రాయికల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పటిష్టం చేసేందుకు రాయికల్ పట్టణంలో శనివారం పోలీసుల ఆధ్వర్యంలో "పోలీసు కవాతు" (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. పోలీస్ ఫ్లాగ్ మార్చ్ శివాజీ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం గాంధీ చౌరస్తా స్థానిక అంగడి బజారు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్భయంగా స్వేచ్ఛాయుతంగా శాంతియుతంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్డులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుపుతూ, పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని రాయికల్ పట్టణ ప్రజలకు సూచించారు. 12 వార్డులలో ఎన్నికల సందర్భంగా ఏదైనా సమస్య వస్తే 100 కు డయల్ చేయాలని డి.ఎస్పీ. రఘు చందర్ తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ , రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు, సారంగాపూర్ ఎస్సై గీత, వివిధ మండలాల ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "కాంగ్రెస్ కంచుకోటపై బీఆర్ఎస్ జెండా ఎగరనుంది.."







16వ వార్డులో విజయం దిశగా సాగుతున్న ఎక్కలదేవి ఆకాంక్ష..

వార్డు అభివృద్ధికి సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాకారాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**విజేత,జనగామ,ప్రతినిధి :** అతిపిన్న వయసుగల కౌన్సిలర్ క్యాండెట్ గా నిలిచిన 16వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఎక్కలదేవి ఆకాంక్ష ఆదివారం మధ్యాహ్నం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి వార్డులో విస్తృత ప్రచారం చేసారు. ప్రజలందరినీ కలిసి కారు గుర్తుకు ఓటేసి ఆకాంక్షని గెలిపించాలని కోరారు. పర్యటనలో భాగంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి వార్డు అభివృద్ధి, సంక్షేమానికి పలు వాగ్దానాలు చేసారు. మహిళల సంక్షేమం, ఉపాధి కల్పనే ప్రధన లక్ష్యంగా చిన్న తరహా కుటీర పరిశ్రమ ఏర్పాటు, ఉచిత ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, సొసైటీ కమ్యూనిటీ భవనం, ప్రతీ నెల ఉచిత హెల్త్ క్యాంప్, దేవాలయాల అభివృద్ధి, సీసీ కెమరాల ఏర్పాటు ఇలా అనేక వాగ్దానాలను చేసారు అంతేకాకుండా తన స్వీయ ఖర్చులతో వాటర్ ప్లాంట్ ప్రకటించారు. దళిత, గిరిజన, బహుజన, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఆకాంక్ష బృందం ప్రతీ ఇల్లు తిరిగి వారి కష్టాలు, అవసరాలు తెలుసుకుంటూ వార్డు ప్రజా మేనిఫెస్టో రూపొందించారు. ఈ మేనిఫెస్టో ఎమ్మెల్యేకి అందించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది మహిళలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 48 గంటల్లో హత్య కేసు ఛేదన-పిట్లం పోలీసుల

### చురుకైన దర్యాప్తు




**అక్షర విజేత పిట్లం 8 :** నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నేరస్థుడి గుర్తింపు చట్టం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరు: డీఎస్పీ విఠల్ రెడ్డి కామారెడ్డి జిల్లా పిట్లం మండలం పిట్లం గ్రామంలో జరిగిన హత్య కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడం పోలీసు శాఖ చురుకైన దర్యాప్తుకు నిదర్శనంగా నిలిచింది. తేదీ 06-02-2026 నాడు పిట్లం గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు శ్రీ కోట సిద్ధులు (తా/శీ సంగయ్య) సాయంత్రం సమయంలో జాతీయ రహదారి-161 సమీపంలో తన కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి వెళ్లగా, అక్కడ ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజేష్ రక్తపు మడుగులో పడి ఉండటం గమనించి వెంటనే పిట్లం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాన్సువాడ ఎస్‌డీపీఓ శ్రీ విఠల్ రెడ్డి నేతృత్వంలో రెండు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. బాన్సువాడ రూరల్ సీఐ శ్రీ తిరుపయ్య ఆధ్వర్యంలో ఒక బృందం, పిట్లం ఎస్ఐ శ్రీ వెంకట్ రావు ఆధ్వర్యంలో మరో బృందం సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిరంతరంగా దర్యాప్తు చేపట్టాయి. దర్యాప్తులో భాగంగా తేదీ 08-02-2026 నాడు పిట్లం గ్రామంలోని శాంతినగర్ కాలనీలో కిరాయికి ఉంటున్న నిందితుడు పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీస్ బృందాలు అతడిని అదుపులోకి తీసుకున్నాయి. విచారణలో నిందితుడు శ్రీకృష్ణ ఏ శ్రీ కృతుస్ (45), వృత్తి: పెయింటర్, గోరఖ్‌పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడిగా గుర్తించారు. విచారణలో కూలీ డబ్బుల విషయంలో జరిగిన గొడవలో కర్రతో కొట్టి రాజేష్‌ను హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అనంతరం మృతుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ మరియు రూ.250 నగదును దోచుకొని పరారైనట్లు తెలిపాడు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసిన వస్తువులు: హత్యకు ఉపయోగించిన కర్ర మృతుడి నుండి దొంగిలించిన వీఅ కంపెనీ మొబైల్ ఫోన్ రూ.100 నగదు రక్తపు మరకలతో ఉన్న దుస్తులు ఈ కేసులో వేగవంతంగా నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన బాన్సువాడ రూరల్ సీఐ శ్రీ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ శ్రీ వెంకట్ రావు, కానిస్టేబుల్స్ కె. రఘు, సాయగౌడ్, వెంకటేష్, నవీన్, హోమ్ గార్డ్ సంగమేశ్‌లను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారని బాన్సువాడ డీఎస్పీ శ్రీ విఠల్ రెడ్డి తెలిపారు. చట్టం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరని, నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

## రైతుల కోసం "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్" ను అందుబాటులోకి



**అక్షర విజేత పిట్లం 8 :** కామారెడ్డి జిల్లాలో 08.02.2026 నుండి ఈ ఆప్ అందుబాటులో కి రానున్నది. దీని ద్వారా రైతులు క్యూలైన్లలో నిలబడకుండా తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా యూరియాను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు మండల వ్యవసాయ అధికారి వినోద్ తెలిపారు.. కాబట్టి ఇక నుండి యూరియా ని అప్ ద్వారా నే బుక్ చేసుకోవడానికి వీలుంటుంది. అప్ లో బుక్ చేసుకోకుండా యూరియా ఇవ్వబడదు. గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ మరియు పట్టా వివరాలతో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా సమీప డీలర్ వద్ద ఎరువుల లభ్యతను పరిశీలించి ఆర్డర్ చేయవచ్చు.

**ముఖ్య వివరాలు (కీ డీటెయిల్స్):**

యాప్ పేరు: ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ (తెలంగాణ వ్యవసాయ శాఖ)

ప్రయోజనం: యూరియా కోసం క్యూలైన్లు తప్పవు, పారదర్శకమైన పంపిణీ.బుకింగ్ ప్రక్రియ:

యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, మొబైల్ నంబర్ & ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలి.

జిల్లా, మండలం, పంట మరియు సాగు విస్తీర్ణాన్ని (పట్టాదార్ పాసుబుక్) నమోదు చేయాలి.

సమీపంలోని డీలర్ వద్ద స్టాక్ చెక్ చేసి, అవసరమైన యూరియా బస్తాలను బుక్ చేసుకోవాలి.

**ముఖ్యమైన విషయాలు:**

బుకింగ్ చేసుకున్న 24 గంటల్లోగా ఎరువులను కొనుగోలు చేయాలి, లేకపోతే బుకింగ్ ఆటోమేటిక్‌గా రద్దవుతుంది. పట్టాదారులు, కౌలుదారులు కూడా ఈ యాప్‌ను ఉపయోగించవచ్చు. సమస్యలు ఎదురైతే వ్యవసాయ అధికారిని మండల అగ్రికల్చర్ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులను ఏఈఓ సంప్రదించాలి.ఈ యాప్ తెలంగాణలోని రైతుల ఎరువుల కొరతను తగ్గించడానికి మరియు సమయాన్ని ఆదా చేయడానికి దోహదపడుతుంది.

## ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్

### పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై సమీక్ష





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించిన ఉద్యోగుల సంఖ్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఆదివారం సాయంత్రంతో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో, బ్యాలెట్‌లను కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య కౌంటింగ్ హాల్‌కు తరలించాలని అధికారులకు ఆదేశించారు. చివరి రోజైన ఆదివారం నాడు ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో ఫెసిలిటేషన్ సెంటర్‌కు చేరుకుని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాట్లపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!





**విజేత, శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ శివంపేటలో కరెంటు లొల్టేజ్ సమస్యతో ఇబ్బందికరంగా ఉందని స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,ఎలక్ట్రిషన్, పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లగా ఎ ఇ నరేందర్ రెడ్డి మరియు లైన్మెన్ సురేష్ వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను 100 కె వి తీసివేసి 160 కె వి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారికి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొవ్వురి యాదగిరి, షేర్ పల్లి నరేష్, కామల్యగారి మల్లేశ్వరి నర్సింలు, తాజా మాజీ వార్డు సభ్యుడు కొవ్వురి వెంకటేష్ కామల్యగారిలక్ష్మీనారాయణ,మరియు,సాయి,జోగిని నవీన్, బిస్కుంది అంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి తాత్కాలిక వాయిదా: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ప్రాంతాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, కలెక్టరేట్ కార్యాలయం మరియు ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీ ప్రాంతాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు మున్సిపాలిటీ ప్రాంతాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు. అయితే, ప్రస్తుతానికి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని, ప్రజలు ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

మంత్రి పొంగులేటి దృష్టికి పేదల ఇంటి పట్టాల సమస్య

తాగునీరు డ్రైనేజ్ సమస్య పరిష్కారం

సీసీ రోడ్లు ఓపెన్ పార్క్ నిర్మాణానికి కృషి

రాహుల్ గాంధీ నగర్ లో జరిగిన ప్రచారంలో

4వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిని కట్టా శ్రీలత





**విజేత, పాల్వంచ :** పాల్వంచ పట్టణ పరిధి నాలుగో డివిజన్లో సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కట్టా శ్రీలత ప్రచారంలో ముందంజలో ఉన్నారు జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ నగర్ లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు మద్దతు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని గెలిచిన తదుపరి డివిజన్లో తాగునీరు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చూసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి పేదల ఇళ్ల పట్టాల మంజూరు కై కృషి చేస్తానని ఆమె తెలిపారు కార్యక్రమంలో నాలుగవ డివిజన్ ఇంచార్జ్ సాదం రామకృష్ణ ధర్మసోతు ఉపేందర్ సిపిఎం పాల్వంచ పట్టణ అధ్యక్షులు దొడ్డ రవికుమార్ 4 డివిజన్ ప్రచార కమిటీ కన్వీనర్ సురభి రాజేష్ స్థానిక కాంగ్రెస్ మరియు సిపిఎం నాయకులు పొందూరు నరసింహారావు కాపా రమేష్ పొందూరు వెంకట్ చిలక జాను ఎంఈఎల్ వెంకటేశ్వరరావు కర్ణాటక వేణు ఉపేందర్ మహేష్ చౌదరి మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీదేవి వినోద తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల12 న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

కార్మికులకు మరణశాసనం తీసుకువస్తున్న 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపసర్మించుకోవాలి

కార్మిక వర్గ పోరాటాలకు సంయుక్త కిసాన్ మోర్చ సంపూర్ణ మద్దతు

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండల కేంద్రంలో గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపసర్మించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రము లోని సిపిఎం కార్యాలయం లో కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశంలో నాయకులు పాల్గొని మాట్లాడారు.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల పట్ల బిజెపి ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంభిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, పెట్టుబడి దారీ విధానాల ఉపస్వరించుకునేంతవరకు కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ అమలులోకి వస్తే కార్మికులు అనేక కార్మిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కార్మికులకు వ్యతిరేకంగా పెట్టుబడి దారులకు, పరిశ్రమ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించే నాలుగు లేబర్ చట్టాలను రద్దు అయ్యేవరకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాడి తెచ్చుకున్న 8 పని విధానాన్ని ఎత్తేసి 12 గంటల పని విధానం తీసుకురావడం కార్మికుల శ్రమను యాజమాన్యాలకు దోచిపెట్టామేనని బిజెపి ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి కొట్టె వరకు పోరాడాతామని హెచ్చరించారు. ఫిబ్రవరి 12 న జరిగే సార్వత్రిక సమ్మె లో కార్మికులు, కర్షకులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూప భాస్కర్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్,ఏఐకెఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి ఎస్కే ఉమర్,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,ఓరుగంటి శ్రీను, గద్దం వెంకటేశ్వర్లు,పాయం ముత్యాలు,ఈర్ల సాంబశివరావు,సవళ్ళ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజలతో ముఖాముఖి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



**విజేత,పెబ్బేర్ :** పెబ్బేర్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం విస్తృత ప్రచారంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి శాసనసభ్యులు తూడి మెఘ రెడ్డి వనపర్తి రోడ్డుకు ఇల్లు కోల్పోయిన స్థలం ఇచ్చివారి సమస్యలు పరిష్కరిస్తాం.అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి వారి కళ్ళల్లో ఆనందం చూడటమే ఈ ప్రజా పాలన లక్ష్యం తూడు మెగా రెడ్డి పెబ్బేర్ మున్సిపాలిటీ ప్రజలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పెబ్బేర్ మున్సిపాలిటీలోని 12 వార్డులా ప్రజల తో కాలనీలో కూర్చుని ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకొని వారు ఇబ్బంది పడుతున్న ఇండ్ల సమస్యను పరిష్కరిస్తామని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని 30ఏళ్ల క్రితం బుడగ జంగాలకు ఇతర బీసీలకు బిసి ప్లాట్లు స్థలాలు కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సమస్యను పరిష్కరించి అందరికి శాశ్వత పరిష్కారం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినిర్మాణం జరిపించి తీరుతామని మున్సిపాలిటీగా జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించలనీ తూడి మెఘరెడ్డికోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా లో అంతరాయం



**విజేత, పెద్దశంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు (ఫిబ్రవరి 9) విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన మరియు నిరంతరాయ సరఫరా అందించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహణ పనులు చేపడుతున్నట్లు డీఈ రామేశ్వర స్వామి, ఏడీఈ వెంకటేశ్వర రావు, ఏఈ శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. విద్యుత్ సరఫరా నిలిచే గ్రామాలు పెద్ద శంకరంపేట్ టౌన్, ఉత్లూర్, చీలపల్లి, అరెపల్లి, బాదారాం, గొట్టిముక్ల, మల్కాపూర్ గ్రామాలు.ఈ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా నిరంతరం అందించడమే లక్ష్యంగా ఈ నిర్వహణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# డ్రైనేజ్, రోడ్ల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన కార్పొరేటర్



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్--3లో ఉన్న శ్రీ వారి విహార అపార్ట్మెంట్స్ వాసుల ఆహ్వానం మేరకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు డ్రైనేజ్ సమస్య, రోడ్డు మరమ్మతులు, జిమ్ పరికరాల ఏర్పాటు, ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంపు వంటి పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి వీటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు నాగరాజ్, అనిల్, అరవింద్ చారి, గుప్తా, నరేష్ గోలి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు దిశగా బీఆర్ఎస్ పార్టీ

33వ వార్డులో ప్రజల ఆదరణ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి, మున్సిపల్ ఎన్నికల్లో 33వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గడపగడపకు తిరుగుతూ కౌన్సిలర్‌గా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. వార్డులో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. వార్డులో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి ప్రభుత్వ, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సీసీ రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు అలాగే తెలిపారు. అలాగే కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరేలా గడపగడపకు వెళ్లి అందిస్తానని వార్డు ప్రజలకు . రాబోయే ఎన్నికల్లో కూడా వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని, సమస్యల పరిష్కారమే ఏజెండాగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముక్త , స్రవంతి, ముక్త ప్రవీణ్ కారు గుర్తుకే ఓటేసి తమకు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేవెల్లి విజయ్ ఎస్.కె మునీర్ బిఆర్ఎస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సర్పంచ్ చంద్రశేఖర్



**విజేత,పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆదివారం సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతులను తెలుసుకున్నారు. వంటగదిని, భోజన తయారీని పరిశీలించారు. నన్ను ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఇమ్రోజ్, అశోక్, నవీన్ ఉన్నారు.

# క్యారమ్స్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన భాస్కరాణి అయ్యప్పరాజు

**విజేత, ములకలపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో ములకలపల్లి మండలానికి చెందిన క్రీడాకారుడు విజయం సాధించారు . క్యారమ్స్ విభాగంలో భాస్కరని అయ్యప్పరాజు, జిల్లా స్థాయి విజేత నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. కొత్తగూడెంలోని సి.ఇ.ఆర్ క్లబ్‌లో జిల్లా కలెక్టర్ జితీష్ వి. పాటిల్ ఈ టోర్నమెంట్‌ను వైభవంగా ప్రారంభించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుండి మండలా స్థాయి విజేతలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం మరియు సి.వి.ఆర్ క్లబ్ వేదికలుగా ఈ ఉత్కంఠభరిత పోటీలు జరిగాయి అశ్వరావుపేట నియోజకవర్గం తరపున ప్రాతినిధ్యం వహించిన భాస్కరని అయ్యప్పరాజు తన నైపుణ్యంతో ప్రత్యర్థులను ఓడించి మెడల్స్ కైవసం చేసుకున్నారు. జిల్లా క్రీడా శాఖ అధికారి పరమానంద రెడ్డి. చేతుల మీదుగా పతకాలను అందించారు




# మున్సిపాలిటీలో 1,14, 20,22 ఎంఐఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి

నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీజ్ హుస్సేన్ ప్రచారం



**విజేత,ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని 22,20, 14,1 వార్డుల ఎంఐఎం పతంగి గుర్తు కౌన్సిలర్లను గెలిపించాలని ఎంఐఎం పతంగి గుర్తు నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మజీద్ హుస్సేన్ పెర్కిట్ కార్నర్ మీటింగ్లో ప్రసంగిస్తూ ఎంఐఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ వారికి కేటాయించిన పతంగి గాలిపటం గుర్తుకు ఓటు వేసి పలు వార్డుల కౌన్సిలర్లను గెలిపించాలని నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ తెలిపారు.మైనార్టీలు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని కౌన్సిలర్లను గెలిపించాలని పతంగి గుర్తుకు ఓటు వేసి వార్డ్ కౌన్సిలర్ గెలిపించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు

మెదక్ ఎస్పీ హెచ్చరిక




**విజేత,మెదక్ జిల్లా ప్రతినిధి :** ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మెదక్, రామాయంపేట్, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, గొడవలకు పాల్పడితే నాన్-బైలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాలుగు మున్సిపాలిటీలలో సుమారు 600 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మొత్తం 75 వార్డుల పరిధిలో 150 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటిలో 21 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రత కల్పించినట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై ముందస్తుగా చర్యలు తీసుకుని 1206 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విస్తృత తనిఖీల్లో భాగంగా రూ.2,69,000 నగదు, రూ.5,23,250 విలువైన 557.44 లీటర్ల మద్యం, రూ.3,36,000 విలువగల 336 గ్రాముల డ్రగ్స్, రూ.9,25,250 విలువైన ఫ్రీబీస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం స్వాధీనం చేసిన వస్తువుల విలువ రూ.20,54,660గా ఉందన్నారు. ఎంసీసీ ఉల్లంఘనలపై 6 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ తోనే ములుగు అభివృద్ధి

అన్ని వార్డుల్లో కౌన్సిలర్లను గెలిపించాలి

అభివృద్ధి చేసే బాధ్యత నాది మంత్రి సీతక్క





**విజేత,ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలో కృష్ణ కాలనీ 9వ వార్డులో మరియు నాలుగో వార్డు బృందావన కాలనీ మునిసిపల్ ఎన్నికల ర్యాలీలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ ములుగు అభివృద్ధిలో వెలగాలంటే 20 వార్డుల కౌన్సిలర్లను గెలిపించే బాధ్యత ప్రజలు తీసుకోవాలన్నారు జిల్లా కేంద్రంలోని అన్ని కాలనీల అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని గత పది సంవత్సరాల పరిపాలన చేసిన గత ప్రభుత్వాలు ములుగు మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని మొట్టమొదటిసారిగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ములుగు ప్రజలందరూ డివిజన్లోని గెలిపించాలని మునిసిపల్ చైర్మన్ పదవి మనదైతే అభివృద్ధిలో మార్పు తీసుకురాగలమని సకల సౌకర్యాలు కల్పించుకోగలమని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి చాంద్ పాషా నాలుగో వార్డు మహిళలు సీతక్కకు ఘన స్వాగతం పలికారు నాలుగవ వార్డు మున్సిపల్ అభ్యర్థి పావని నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# హస్మత్‌పేటలో ఘనంగా గార్వి షరీఫ్ ఉత్సవాలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని హస్మత్‌పేటలో అల్తాఫ్ రాజా ఆధ్వర్యంలో శనివారం రాత్రి గార్వి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మల్కాజ్గిరి జోన్ అదనపు డీసీపీ రామ్ కుమార్, ఏసీపిలు పి. గోపాలకృష్ణమూర్తి, సుబ్బయ్య, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు, అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండుగుల యాదగిరి, చందు యాదవ్, మక్కల నర్సింగరావు, పప్పు పటేల్, కనకరాజు, మల్లికార్జున, అస్లాం, హమీద్, షహేన్షా, అశోక్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అల్లా దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గార్వి షరీఫ్ ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. ఈ వేడుకల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ..



**విజేత, మామడ:** నిరుద్యోగ యువతీ, యువకులకు 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధి అశోక్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య లోపు వయస్సు ఉండి, పదవ తరగతి పాసై ఉండాలన్నారు. పలు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేవారు 7997775451 నంబర్ ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటీయస్ ఆవిర్భావ దినోత్సవం క్రికెట్ పోటీలు





**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా పి ఆర్ టి యు టియస్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పిఆర్టియుటీయస్ ఆధ్వర్యంలో 15 మండలాలలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలను నరేందర్ జనరల్ మేనేజర్ సింగరేణి యాజమాన్యం గోలేటి మరియు వెంకటకృష్ణ స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్థానిక సర్పంచ్ బాబూరావు ఏటుకూరి శ్రీనివాసరావు సునార్కర్ అనిల్ కుమార్ మేకర్తి వెంకటేశ్వర్లు తోట రమేష్ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా నరేందర్ జీఎం మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని అదేవిధంగా క్రికెట్ ఆట ద్వారా క్రీడాస్ఫూర్తితో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని ఉపాధ్యాయ సేవలను కొనియాడారు ఈ సందర్భంగా సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులను కలుసుకోవడం సంతోషంగా ఉందని, ఉపాధ్యాయులు నిరంతరం విద్యాభివృద్ధికి పాటుపడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పల నరసింహాచారి జాడి జ్ఞానేశ్వర్ పత్తిపాక శ్రావణ్ కుమార్ రాథోడ్ వినోద్ కుమార్ ఎల్లల శ్రీకాంత్ భత్తుల సదానందం రేగళ్ళ వెంకటేశ్వర్లు ఇందారపు ప్రకాష్ గుండు యాదగిరి ఉప్రే వినేష్ కుమ్మరి రవి గుండు యాదగిరి వివిధ సంఘాల నాయకులు ముడిమడుగుల తిరుపతి ఆడే శ్రవణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పెబ్బేర్ 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారంలో జోష్ పెంచిన శ్రీనివాస్ గౌడ్



**విజేత పెబ్బేర్ :** పెబ్బేర్ మున్సిపాలిటీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డ్ నుండి అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్న పోటీ చేయడం జరిగింది, ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఎంతో మందికి సేవలు అందించడం, గతంలో వార్డ్ నెంబర్ గా అక్కి సుశీల సర్పంచుగా ప్రజలకు ఎంతో సేవ చేశారు ఎవరైనాఆపద లొ ఉన్నారంటే,నేనున్నానని ముందుకొ వచ్చే మన అన్న అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్న ని అత్యధిక భారీ మెజార్టీతో హస్తం గుర్తు పై ఓటు,వేసి గెలిపించగలరనిఅని మనవిఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అక్కి సుశీల,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్ సాగర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామన్ గౌడ్,లక్ష్మణ్ నాయుడు,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని సికిందలాపూర్ గ్రామ శివారులోని దట్టమైన అడవి ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ మరియు పూజారి విద్యాకర్ చారి ఆధ్వర్యంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి కాకుండా హైదరాబాద్ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్, జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నరసింహ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ఈస్ట్ గాంధీనగర్ లో మెగా హెల్త్ క్యాంప్



**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం పరిధిలో ని వాసవి క్లబ్ యూనివర్సల్ ఆధ్వర్యంలో ఈస్ట్ గాంధీనగర్ లో హెల్త్ క్యాంప్ కీసర, వాసవి క్లబ్ యూనివర్సల్ ఈ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ తమ్మన మూర్తి నేతృత్వంలో ఆర్ఎస్ హాస్పిటల్ డాక్టర్ రాహుల్ నాయక్ పర్యవేక్షణలో ఈస్ట్ గాంధీనగర్ నాగారంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి సహకరించిన రీజనల్ చైర్మన్ శ్రీధర్ ట్రెజరర్ భీమేష్, మైలారం నరేష్, ఆర్ఎస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుమన్ కుమారి వారి సిబ్బంది వర్ధమాన్,సిద్ధు,స్ఫూర్తి సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాము.



## నేడు సాయంత్రం 5 గంటల లోపు ఎన్నికల ప్రచారం ముగించాలి

ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో తేదీ :- 11 ఫిబ్రవరి 2026 నాడు జరగబోయే ఎన్నికల సందర్భంగా ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థులు నేడు సాయంత్రం 5 గంటల లోపు ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ పరిధిలో తమ యొక్క ఎన్నికల ప్రచారంను ముగించాలి. అదే విధంగా మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత సాయంత్రం 5 గంటల తరువాత, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధం లేని వ్యక్తులు, ఎలక్షన్ కమిషన్ అనుమతిలేని వ్యక్తులు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి విడిచిపెట్టి వెళ్ళవలెను. లేని యెడల ఎన్నికల నియమావళి ఉల్లంగన క్రింద చట్టరీత్యా బాద్యులగుదురు. అని ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు, గ్రామపంచాయతీ పార్కు స్థలాన్ని కబ్జా చేసిన

రైతు పూర్యా నాయక్ కుటుంబ సభ్యులు





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో మైలర్ బాయ్ తండా లో ఉన్నటువంటి డిటిసిపి వెంచర్ లో రోడ్డును అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించి రోడ్డును పార్కు స్థలాన్ని కబ్జా చేసిన గంగారం తండా రైతు మానవత్ పూర్య కుటుంబ సభ్యులు స్థలాన్ని కబ్జా చేసి రోడ్డు పార్కు స్థలాన్ని దున్ని వరి నాటు వేశారు, ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సర్పంచ్ అడగగా ఈ పొలం నాది ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అని పొంతన లేని సమాధానం చెప్పాడు సర్పంచ్ దేవేందర్ నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం తో వెళ్లి మహేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఈ సందర్భంగా మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు, రైతు పూర్యా నాయక్ , ను పిలిపించి విషయాన్ని అడిగి తెలుసుకున్నాడు లేనిచో మీపై కఠినమైన చర్యలు తీసుకుని కేసు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు, రైతు వాస్తవం ఒప్పుకొని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులతో ఒప్పంద పత్రం రాసుకున్నారు, ఇకపై ఆ రోడ్డు విషయానికి పార్కు స్థలాన్ని జోలికి వెళ్ళనని కుటుంబ సభ్యులతో ఒప్పంద పత్రం రాసుకొని సంతకాలు చేసి ఒప్పంద పత్రాన్ని సర్పంచి దేవేందర్ నాయక్, అప్పగించారు, అలాగే పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటేశ్వర్లు, తో రైతు మాట్లాడుతూ ఇకపై మేము పొలం జోలికి వెళ్ళాము వెళ్తే మాపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల అందరితో రాసి ఇచ్చారు, రోడ్డు దుని వరి నాటిన రైతుకు నష్టపరిహారం 10,000 రూపాయలు కూడా తీసుకున్నారు, ఈ నేపథ్యంలో మరుసటి రోజు అనగా ఆదివారం ఉదయం సర్పంచ్ దేవేందర్ నాయక్,రోడ్డు కోసం మట్టి పోయించి లెవెల్ చేస్తున్న తరుణంలో మళ్లీ జెసిపి డ్రైవర్ పై కీ గ్రామపంచాయతీ సిబ్బందికి పైకి పూర్యా నాయక్, కుటుంబ సభ్యులు కట్టెలతో గొడ్డలి తో దాడి చేయడానికి వస్తున్నారు, జెసిపి లెవల్ చేస్తున్న సందర్భంలో జెసిపి డ్రైవర్ పైకి కూడా గొడ్డలి తీసుకొని వెళ్లడంతో అతను ఆ స్థలంలో నుండి వెళ్లిపోయాడు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, మాట్లాడుతూ పుర్య కుటుంబం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం ఎమ్మార్వో అప్పలనాయుడు కు . సీఐ వెంకటేశ్వర్ల,కి పై అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ పద్మ దేవా, మోహన్, ధర్మ, శీను, గోపి, గ్రామపంచాయతీ సిబ్బంది, పెంటయ్య, శంకరయ్య, నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## రైతాంగానికి అండగా నిలిచిన కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి











మాజీ ఎంపీ నామ

రాష్ట్రంలో తాగు, సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్ - మాజీ ఎంపీ నామ

ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది -

కాంగ్రెస్ అంటేనే యూరియా కష్టాలు, రైతాంగానికి అవస్థలు.

**విజేత ఖమ్మం :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఆదివారం నాడు బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి చైర్‌పర్సన్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి, 18వ వార్డు అభ్యర్థి రాచబంటి శ్రీదేవి, 19వ వార్డు దామ ఉమ, 17వ వార్డు రాచర్ల పద్మ, 10వ వార్డు కిన్నెర కృష్ణ, 11వ వార్డు దొంతెబోయిన వెంకటేశ్వర్లుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో తాను రెండు సార్లు పార్లమెంట్‌కు వెళ్లడం జరిగిందన్నారు. పదిహేడవ లోక్‌సభలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టామన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో నాలుగు కోట్లతో శాంతినగర్ నుండి లాలాపురం వరకు బీటీ రోడ్ మంజూరు చేయించడంతో పాటు గ్రామంలో అనేక సీసీ రోడ్లు వేయించడం జరిగిందన్నారు. అలాగే నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా బోర్లు వేయించడం, మొదటిసారి ఎంపీ అయినప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక లక్ష గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బంధు, రైతు భీమా వంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రైతాంగానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో తాగు, సాగునీరు, విద్యుత్ కష్టాలు లేకుండా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ అంటేనే యూరియా కష్టాలు, రైతాంగానికి అవస్థలు అని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఆయన సూచనల మేరకు పార్లమెంట్‌లో కేంద్రంపై పోరాడి రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు తీసుకువచ్చి అందుబాటులో ఉంచామన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డుతో నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వైరా నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎండిఎం కార్మికుల హక్కుల కోసం ఇచ్చోడలో మహాసభ









**విజేత బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో ఎండిఎం ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎండిఎం మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ఏఐటీయూసీ ఎండిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కుంటాల రాములు మాట్లాడుతూ, ఇచ్చోడ మండలంలోని వివిధ గ్రామాల్లో 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు బడి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, సౌకర్యాలు లేకుండా సొంత డబ్బులతో పథకాన్ని నడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులపై శ్రమ దోపిడీ చేయడం సరికాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విమర్శించారు. ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎండిఎం కార్మికులకు రూ.10,000 వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలుగా అమలు చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, జీతాలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, యూనిఫామ్, ఈఎస్ఐ, రూ.10 లక్షల ప్రమాద బీమా, వయోవృద్ధ కార్మికులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. అనంతరం కుంటాల రాములు నాయకత్వంలో ఇచ్చోడ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శకుంతల బాయి, కార్యదర్శిగా నీలాబాయి, గౌరవాధ్యక్షురాలిగా సునీతను ఎన్నుకున్నారు. ఏడుగురు కమిటీ సభ్యులను కూడా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గంగమ్మ, వెంకటి, గంగామణి, భాగీరథి, మల్లమ్మ, పోసాని, షమీంబి, పూర్వి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కేంద్రంలో 19వ వార్డులో దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 19 వార్డు బిజెపి అభ్యర్థి మేక ప్రవళిక-శ్రీకాంత్ మేక 19 వార్డులో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలను బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్నాన్ని తనకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించి గెలిపించాలని 19 వార్డు ప్రజలను కోరారు. మేక ప్రవళిక శ్రీకాంత్ కోరారు. 19 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి 19వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మేక ప్రవళిక- శ్రీకాంత్ కోరారు.ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇస్తూ గతంలో తమ వంశం నుండి ఆర్మూర్ మొట్టమొదటి మునిసిపల్ చైర్మన్గా తన మామయ్య త్రివేణి గంగాధర్ ప్రజలు ఆదరించి గెలిపించి చైర్మన్గా ఎన్నుకొన్నారు. వారు నమ్మినట్లుగా ఆర్మూర్ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తూ ఆర్మూర్ అభివృద్ధి పై ఎప్పటికప్పుడు చిత్త శుద్ధితో పారదర్శంగా పనులు చేయడంలో త్రివేణి అంటేనే ఒక బ్రాండ్ గా ముద్ర వేసుకున్నారు. అంతటి గొప్ప వ్యక్తి ఆదర్శంగా తీసుకొని వారి సూచనలు సలహాలు తీసుకొని 19 వార్డు అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. బిజెపి పార్టీ టికెట్ ఇచ్చినా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి, సుచరిత రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గారి నాయకత్వంలో ఆర్మూర్ 19 వార్డు అభివృద్ధికై రాత్రింబవళ్లు కృషి చేస్తానని ప్రజలకు అండగా ఉంటానని ప్రజల సమస్యలు తీరుస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. అందువల్ల ప్రజలు 19 వార్డు ప్రజలు తనకు కమలం పువ్వు గుర్తుకు బిజెపి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఆమె కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చేస్తా సర్పంచ్ మంజుల నాయక్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం దిల్వర్ గూడా గ్రామపంచాయతీ గాంధీనగర్ తండాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సభావత్ మంజుల చత్రు నాయ క్, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దిల్వార్ గూడా గ్రామపంచాయతీలో ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా చేస్తాను అని తెలిపారు, గ్రామాన్ని అభివృద్ధి చేయడం నా లక్ష్యం అని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, సర్పంచ్ సర్పంచ్ మంజుల నాయక్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డ్ మెంబర్స్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాన గంధర్వులు బాలాజీ రవి ఉపాధ్యాయులు పుట్టినరోజు వేడుకలు





**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో బాలాజీ రవి జన్మదిన వేడుకలను తాను విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఉపాధ్యాయుని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఉపాధ్యాయిని వేడుకలు జరపడం జరిగింది. పుట్టినరోజు వేడుకలను గణపురం మండల కేంద్రంలో బాలాజీ రవి టీచర్ కు శాలువాతో సన్మానించి ,కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఉపాధ్యాయుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని 56వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం గ్రామపంచాయతీ ఒకటవ వార్డ్ మెంబర్ పాసికంటి రామకృష్ణ, రెండవ వార్డు మెంబర్ తిక్క సంపత్, పదో వార్డు మెంబర్ కట్ట మురళి, 11వ వార్డు మెంబర్ పసునూటి సౌమ్య శంకర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, రౌతు వెంకన్న, ఏ గోళం రమేష్, మార్క మహేందర్ ఈ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. తాను పాటలు చెప్పి విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించినందుకు ఉపాధ్యాయులు బాలాజీ రవి టీచర్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## రెండో వార్డ్ లో జోరుగా ఉంగరం గుర్తు ప్రచారం





**మరిపెడ విజేత :-** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో స్వతంత్ర అభ్యర్థి అజ్మీర సౌందర్య వీరన్న ఉంగరం గుర్తుకే ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో నన్ను గెలిపిస్తే ఏం చేస్తాను అని ప్రజలకు వివరిస్తూ ఈ విధంగా ఎల్లమ్మ గుడి నిర్మిస్తానని ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని మూడు బోరింగ్లు,కస్న తండాలో 150 ఫీట్ల బోరు వేయిస్తానని, ఆంజనేయస్వామి గుడికి పారి గోడ,అలాగే ప్రతి దుర్గ పండగకు సొంత ఖర్చులతో నిర్వహిస్తానని, చర్చి కి పారిగోడ ఏర్పాటు చేస్తానని అగ్రిమెంట్ రాసిచ్చారు. అలాగే బంజారా పండుగ అయిన తీజ్ పండుగకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. మంచినీళ్ల బావి కూడా ప్రజలకి అందుబాటులో తీసుకొస్తానన్నారు. ఈ ప్రచారంలో మహిళలు యువకులు భారీగా పాల్గొన్నారు

## వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వరికుప్పల శివ



**విజేత మహేశ్వరం :** అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులుగా వరికుప్పల శివ గారు నియమితులయ్యారు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు వరికుప్పల శివ, మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ బాధ్యతనిచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు మంజుల రమేష్,కి మరియు ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేరంగుల కృష్ణ,కి ధన్యవాదాలు తెలుపుతూ వడ్డెర హక్కుల కోసం నిరంతర కృషి చేస్తానని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో దేరంగుల వంశి పల్లపు వివేక్ వరికుప్పల అనిల్ దేరంగుల వరుణ్ దాసర్ల మని పల్లపు చెర్రీ తదితరులు పాల్గొన్నారు,

## మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

సుమారు 30 సీట్లు గెలుస్తాం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ శాసన సభపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు 25 వార్డు సుభాషనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినోద్ కు మద్దతుగా గడపగడప తిరుగుతూ వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినోద్ ను గెలిపిస్తే 25 వార్డు సుభాషనగర్ కాలనీ కి సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయని వికారాబాద్ మున్సిపల్ చేర్మెన్ అభ్యర్థి అయిన గడ్డం అనన్య చేర్మెన్ గా వికారాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దాదాపు 30 వార్డుల్లో విజయ కేతనం ఎగరవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జ్ సిద్దునురి యాదగిరి, టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్ కుమార్, వెంకట్, సుధాకర్, నర్సింలు, రహీం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్లు క్రాష్

## 1,235 పాయింట్లు పతనమైన సెనెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల పెట్టుబడులను ఉప సంహరించుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ ట్రేడ్ పాలసీని దృష్టిలో పెట్టుకొని పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. పలు దేశాలపై సుంకాలను అమలు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ప్రపంచ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతిన్నది. ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై సైతం పడింది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు 77,261.72 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. ఇక దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో 77,337.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెనెక్స్.. అత్యల్పంగా 75,641.87 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. ఇక చివరకు 1,235.08 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 299.45 పాయింట్లు పతనమై.. 23,045.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,019 షేర్లు లాభపడ్డాయి. మరో 2,552 షేర్లు పతనం కాగా.. 79 షేర్లు మారలేదు. నిఫ్టీలో ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ అత్యధికంగా నష్టపోయాయి. అపోలో హాస్పిటల్స్, బీపీసీఎల్, టాటా కన్స్యూమర్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి రెండుశాతం పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ సూచీలు ఒక్కొక్కటి 4 శాతం వరకు తగ్గాయి. బ్యాంక్, పవర్, టెలికాం, క్యాపిటల్ గూడ్స్ ఒక్కొక్కటి 2 శాతం దిగజారాయి.

## కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్ పార్క్

40 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న సంస్థ




ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్‌ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటాసెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రీయల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## 6సం:ల నుండి "ఉచిత రేషన్ బియ్యం" ఇస్తున్నదెవరు

# ఇందూరు పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్









15 కోట్ల 20 లక్షల రూ:ల నిధుల తో అభివృద్ధి ఎక్కడ? ఆ నిధులు ఏమైనాయో ప్రజలకు తెలపాలి.

వికలాంగులకు 6000/- రూ:ల పెన్షన్లు ఇచ్చారా!

దేశంకోసం, ధర్మం కోసం, రాయికల్ పట్టణఅభివృద్ధి కోసం బిజెపి ని గెలిపించండి

**విజేత,రాయికల్ :** మండల కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మునిసిపాలిటీలకు లక్షల కోట్ల రూ:ల నిధులనుఅభివృద్ధి పనులకు కేటాయిస్తుందని,ఆ అభివృద్ధి పనులు మన గల్లీలో (వార్డులో)జరగాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయజనతాపార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజున రాయికల్ పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడిబజార్ లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ఇందూరు పార్లమెంట్ సభ్యులు (ఎం.పీ) ధర్మపురి అరవింద్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగశ్రావణి. ఈ సమావేశంలో భోగశ్రావణిమాట్లాడుతూ రాయికల్ పట్టణములో త్రాగునీటి సమస్య, మాదిగ కుంట సమస్య తో రాయికల్ ప్రజలు డెంగ్యూ,మలేరియా జ్వరాలతో బాధపడుతూ అనారోగ్యాల పాలవుతున్నారని ఈ సమస్యకు గత ప్రభుత్వాలు అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించింది. గతంలో రాయికల్ లో ఉన్నఅగ్నిమాపక కేంద్రము ప్రస్తుతం ఎక్కడని,దీనిని ప్రజలు గమనించాలని ఆమె అన్నారు. ప్రధాన సేవకులుగా మీ ముందున్న "కమలదళం" ను ఆశీర్వదించి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరారు. అనంతరం ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ గత 6 సం:ల నుండి ఉచిత రేషన్ బియ్యం మోడీ ప్రభుత్వం ఇస్తుందని, కరోనా మహమ్మారి సమయంలో ప్రతి ఇంటికి వ్యాక్సిన్ లను అందించిన ఘనత మోడీ ప్రభుత్వానిదే, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అబద్ధపు చేతగాని హామీలను చూపిగద్దెనెక్కి నేడు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని తెలంగాణ ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మిపథకంతో పాటు తులం బంగారం ఇచ్చారా? రాష్ట్రంలో కొత్త పెన్షన్ల ఊసే లేదని దివ్యాంగులకు 6000 రూ:ల పెన్షన్ ఇస్తామని వికలాంగులను కూడా మోసం చేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికలలో ఓటు వేసే అవసరమా! జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో నాకే అర్థం కావడం లేదని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం స్థానిక మునిసిపాలిటీలకు అధిక నిధులు కేటాయిస్తుందని ఆ నిధులతోనే వార్డులలో త్రాగునీటి సమస్యలను,మురికి కాలువల నిర్మాణం,రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు జరగాలంటే ఢిల్లీ నుండి గల్లీ వరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన రాయికల్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బిజెపి అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మండల అధ్యక్షులు ఆకుల మహేష్ మహిళా మోర్చా నాయకురాలు దుశెట్టి మమత రైకల్ మున్సిపల్ ఎలక్షన్ ఇన్చార్జి ముత్యంరెడ్డి జిల్లా మండల, పట్టణ పదాధికారులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు మహిళలు,పట్టణ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాపాలన ..ప్రగతి బాట బహిరంగసభలో సీఎం రేవంత్ రెడ్డి..



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది.ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ.తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాడారు.తెలంగాణ ఉద్యమంలో కర్త, క్రియగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు వ్యవహరించారు. తెలంగాణ ను సాధించడంలో ముందుభాగంలో నిలబడ్డ ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతపు బిడ్డ.నల్ల బంగారాన్ని వెలికితీస్తున్న సింగరేణి కార్మికులు ఈ దేశానికే ఆదర్శంగా నిలిచారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి పాల్గొన్నారు.ఎన్టీఆర్ మొదట భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేశారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారని తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు.రాష్ట్రంలో ఏ జిల్లాను తొలగించడం కాని, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం కాని ప్రభుత్వ పరిశీలనలో లేవు.. జిల్లా పునర్విభజన పైన అందరి అభిప్రాయాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చ చేసిన తర్వాత దీని పైన ఆలోచన చేస్తాం.కుట్రలు, కుతంత్రాలతో విష ప్రచారాలు చేస్తున్నవారిని గమనించాలి.భూపాలపల్లి జిల్లా ఎక్కడికి పోదు.తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు.సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్ ఫిట్ బోర్డును రద్దు చేస్తాం.సింగరేణి వారసత్వ ఉద్యోగాలపైన కొందరు విష ప్రచారం చేస్తున్నారు.మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాళ్లపైన కూర్చొబెట్టాలి.సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేయడం వల్లనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది.ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులది.. వారికి నష్టం కల్గించే పనిచేయం.217 డిస్మిస్ కార్మికుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తాం. వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారు.డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని గత పాలకులు మాయ మాటలు చెప్పాడు.గత పాలకులు వెయ్యి ఎకరాల్లో ఎర్ర వల్లిలో , ఫామ్ హౌస్ 100 ఎకరాల్లో జన్వాడలో కేటీఆర్ , హరీష్ రావు, కవిత, సంతోష్ రావులు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు.ఒక్క కేసీఆర్ క్లాస్ మెంట్ జాహంగీర్ కు మాత్రమే ఇప్పటి వరకు ఏమీ రాలేదు.టీవీలు, పేపర్లు, వేల కోట్ల రూపాయల వ్యాపారాలు కేసీర్ కుటుంబానికి వచ్చాయి. కాని పేదలకు డబల్ బెడ్రూం ఇళ్లు రాలేదు.ఏడాది కి 2 లక్షల ఇళ్లు కడితే పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టే అవకాశం కేసీఆర్ కు ఉండేది.కాని పేదల ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదు.. పేదలపైన ఆయనకు ప్రేమ లేదు.భూపాలపల్లిలో రైతు పోరాట బాట, కార్మికుల పోరు బాట నేను గతంలో నిర్వహించాను.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం.. 22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం.వచ్చే బడ్జెట్ లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం,పేదల ఆత్మగౌరవం పెరిగేలా, ఆడబిడ్డలు ఆశ్వీరధించేలా ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత మంజూరు చేస్తాం.. సరస్వతి పుష్కరాలు అద్భుతంగా నిర్వహించుకున్నాం.1000 ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయం నిర్మించాం.సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా నిర్మించాం.జంపన్న వాగు నుంచి రామప్ప చెరువుకు నీళు ఇచ్చే ప్రయత్నం చేస్తాం.కొండా సురేఖ, సీతక్క మేడారం జాతరను అద్భుతంగా నిర్వహించారు.2027 లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక ప్రాంతంగా 3, 4 వేల కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తాం.గోదావరి పరిహాక ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. ప్రజా ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ,అపుడే మీ సమస్యలు పరిష్కారం అవుతాయి.పదేళ్ల సీఎంగా ఉండి భూపాలపల్లి కి బై పాస్ రోడ్డు తీసుకురాలేదు.మాయ మాటలు చెప్పే వాళ్లకు ఓటు వేస్తే మోసపోతారు జాగ్రత్త.తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల కు 17,442 కోట్లు మంజూరు చేశాం.వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలకు 6116 కోట్లు మంజూరు చేశాం.భూపాలపల్లి మున్సిపాలిటీకి 92 కోట్ల నిధులు మంజూరు చేశాం.మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న గత పాలకుని తీరు తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లుంది.గత పాలకులు ఇంటిల్లిపాలికి పదవులు ఇచ్చుకున్నాడు.. కాని పేదలకు ఏమీ చేయలేదు.ఎవరకి వారు వాళ్ల తమ సామాజిక వర్గం పేరుతో నన్ను పిల్చుకున్నారు.. ఎవరు ఎలా పిలిచినా సంతోషిస్తా.వేలకోట్ల ఆస్తులను పేదలకు దానం చేసినగాంధీ కుటుంబంపైన ఈడీ , సీబీఐ ని ఉపయోగిస్తున్నప్పుడు కాళేశ్వరం పైన సీబీఐ విచారణకు పంపిస్తే ఎవరు అడ్డుకుంటున్నారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ను కాపాడుతున్నారు.ఫోన్ ట్యాపింగ్ తో ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, జడ్జిలు, సినీతారలను వదలలేదు. భార్యభర్తలు ఫోన్లు విన్న పాపాత్ముడు ఎవరైనా ఉంటారా.వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేశారు.వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసి వారి మాటలు విని ఆస్తులు రాయించుకున్నారు.టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసి వందల కోట్లు దోచుకున్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో ప్రజల ఆశీర్వాదం ఉండాలి.ఇందిరమ్మ చీరల్లో

**మా అక్కలు దసర పండుగ రోజు పాలపిట్టల్లా కనిపిస్తున్నారు..**

ఇందిరమ్మ చీర ను సారె రూపంలో మీ తమ్ముడు పెట్టాడు.ప్రతి యేడాది ఇందిరమ్మ చీరను సారె గా తప్పకుండా ఇస్తాం.ఆడబిడ్డల ఆశ్వీరాధం ప్రజా ప్రభుత్వానికి ఎల్లపుడూ ఉండాలి. అనంతరం మహిళా సంఘాలకు 205 కోట్ల రూపాయలు బ్యాంకు లికేంజి అందాచేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంటు సభ్యులు డా కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, 20 సూత్రాల అమలు చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సింగరేణి కార్మిక సంగం చైర్మన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్లు రాజబాబు, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓటేస్తే మోసపోయినట్టే



తాండూర్ రోడ్ షో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**విజేత తాండూరు :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే మోసానికి వేసినట్లనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఆదివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ... పెద్దవాళ్ళను కడుపులో పెట్టుకొని చూసుకున్న బి ఆర్ ఎస్ ఒకవైపు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డమైన హామీలు.. 6,గ్యారంటీలతోనే మోసాలతో గద్దెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను.నిలబెట్టుకోవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోకండి మరోసారి తాండూరు మున్సిపల్ ఓటర్లను, పార్టీ నేతలను చైతన్యపరిచారు. కాంగ్రెస్ పాలనలో ఎవరైతే 2వేల ఫించన్ కు బదులు రూ. 4వేలు తీసుకుంటున్నారో..? కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం తీసుకుంటున్నారో..? నెలకు రూ.2500లు తీసుకుంటున్నారో..? కాంగ్రెస్ పార్టీకి ధైర్యంగా ఓటు వేసుకోవచ్చని అన్నారు. అవేవీ పంపకుండా కెసిఆర్ ఇచ్చిన రూ. 2 వేల పింఛన్, బతుకమ్మ చీర, రైతుబంధు, రైతు భరోసా బీ ఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందుకున్న వారు కారు గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చిందో తన వ్యాఖ్యలతో ఎదేవా చేశారు అని అన్నారు. అదేవిధంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ...సొంతింటిలాగా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టేలా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. తాండూరు మున్సిపల్ బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిగా సాయిపూర్ నర్సింలు సత్తా ఉన్న నాయకుడు అని అన్నారు. అభివృద్ధికి నిధులు ఖర్చుచేసేందుకు వెనుకాడబోడని అన్నారు. తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో 36వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.మరోవైపు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో తాండూరుకు రూ. 1600ల కోట్లు తీసుకరావడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ఎంసీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం, బస్తి దవాఖాలు, డ్వాక్రా భవనాలు, అంగన్వాడ్ భవనాలు, వార్డుకు రూ. 1కోటి చొప్పున నిధులు, రూ. 74కోట్లతో పాత తాండూరు రైల్వే బ్రిడ్జి, రూ. 16 కోట్లతో చిలుకవాగు, ఐటీఐ కాలేజీ తీసుకరావడం జరిగిందని గుర్తుచేశారు. ఇన్ని చేసినా తాండూరు ఎమ్మెల్యేకు కనిపించడం లేదని, మళ్లీ రోహిత్ రెడ్డి ఏం చేశాడని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే ఎత్తూరు కావడంతో కళ్లకు అభివృద్ధి కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. తాండూరుకు రూ. 1000 కోట్లు తీసుకవస్తామని చెబుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వచ్చే మూడేళ్లలో అట్టి నిధులు తీసుకరాకపోతే రాజీనామా చేసేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తాండూరు పట్టణ ప్రజలు ఆగం కాకుండా ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మున్సిపల్‌పై గులాబీ జెండాను ఎగురవేద్దాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి, బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు, నాయకులు డా.సంపత్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మున్సిపల్ పరిధిలో 28వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గా గెలిపించండి







**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుల్తానా అజ్మీన్ సుల్తానా సయ్యద్ అతిక్ అహ్మద్ ఆర్మూర్ మున్సిపల్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడ్డారు.28 వార్డు ప్రజలకు సేవ చేయడానికి ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ ప్రతి ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. వారికి కేటాయించిన కుర్చీ గుర్తుపై ఓటు వేయాలని నా సంకల్పం, నా సేవాభావం ఆలోచించండి ఆశీర్వదించండి, అని నినాదంతో అని నిదానంతో అనే నేను నాదంతో ముందుకు వెళుతున్నాను. గతంలో ఆర్మూర్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ గా,కౌన్సిలర్గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్నానని ఇప్పుడు కూడా 28 వార్డు ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.28 వార్డు ప్రజలు 28వ వార్డు ప్రజలు దయచేసి నేను చేసిన అభివృద్ధిని కార్యక్రమాలను చూసి నాకు కుర్చీ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని నిజ్మిన్ సుల్తానా -అతిక్ ప్రజలను ప్రజలను ఆమె కోరారు.

# నిమిషాల్లోనే డిజిటల్ సేవింగ్స్ అకౌంట్.. సెకన్లలోనే డెబిట్ కార్డ్.. దరఖాస్తు చేసుకోవడం ఎలా అంటే..?













డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లు నేవి ఇటీవల పాపులర్ అవుతున్నాయి. ఫిన్‌టెక్ సంస్థలే కాకుండా బ్యాంకులు కూడా ఇటీవల ఈ అకౌంట్లను తెరిచే అవకాశం కల్పిస్తున్నాయి. ఈ అకౌంట్ల వల్ల కలిగే లాభాలేంటి.. ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి అనే వివరాలు ఒకసారి చూద్దాం.

యూపీఐ రాకతో దేశంలో బ్యాంకింగ్ రంగం ముఖచిత్రమే పూర్తిగా మారిపోయింది. ప్రతీ చిన్న పనికి బ్యాంక్‌కు వెళ్లి గంటలపాటు క్యూలైన్లలో వెయిట్ చేయాల్సిన పని తప్పింది. కేవలం ఫోన్‌లోనే ఏ బ్యాంక్ పనైనా చేసుకునే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. యూపీఐ యాప్‌ల రాకతో డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లు అనే కొత్త ఖాతాలు వచ్చేశాయి. వీటిని డిజిటల్‌గా వినియోగించుకోవచ్చు.

**1 / 5**

ఈ డిజిటల్ అకౌంట్లను ఓపెన్ చేయడానికి ఏ బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఆధార్, వీడియో కేవైసీ ద్వారా ఆన్‌లైన్‌లో కొన్ని నిమిషాల్లోనే ఓపెన్ చేయవచ్చు. ఓపెన్ చేశాక వెంటనే లావాదేవీలు చేసుకోవచ్చు. ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలే కాకుండా బ్యాంకులు కూడా ఈ డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లను అందిస్తున్నాయి. దీంతో ఇవి సురక్షితమైనవిగా చెప్పవచ్చు.

**2 / 5**

ఈ డిజిటల్ సేవింగ్స్ అకౌంట్లు ఆర్‌బీఐ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. దీంతో డబ్బులను పూర్తి రక్షణ ఉంటుంది. పొదుపు ఖాతాలకు ఆర్బీఐ నిబంధనల ప్రకారం రూ.5 లక్షల బీమా ఉంటుంది. మీరు వీడియో కేవైసీ పూర్తి చేయగానే వెంటనే ఈమెయిల్ లేదా ఫోన్‌కు ఖాతా వివరాలు వచ్చేస్తాయి. ఇక మీకు వెంటనే డిజిటల్ వర్చువల్ డెబిట్ కార్డు అందుబాటులోకి వస్తుంది.

**3 / 5**

ఇక ఫిజికల్ డెబిట్ కార్డు కావాలంటే ఆప్లై చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లో మీ ఇంటికి డెబిట్ కార్డు వస్తుంది. ఈ డిజిటల్ ఖాతాలను జీరో బ్యాలెన్స్‌తో ఓపెన్ చేయవచ్చు.

**4 / 5**

ఇక కొన్ని డిజిటల్ ఖాతాలకు సంబంధించి డెబిట్ కార్డులు, ఇతర ఛార్జీలు ఎలాంటివి ఉండవ్. ఇక పూర్తి కేవైసీ పూర్తి చేసేవరకు కొన్ని పరిమితులు ఉంటాయి. దీంతో పూర్తి వీడియో కేవైసీ పూర్తి చేస్తే మీరు అన్ని సౌకర్యాలు పొందే అవకాశముంటుంది.

# సెకండ్ హ్యాండ్ కారుకు ఇన్సూరెన్స్ చేస్తున్నారా? ఈ విషయాలు తెలుసుకోండి!

సమగ్ర కారు బీమా అనేది పూర్తి రక్షణను అందించే పాలసీ. ఇందులో థర్డ్ పార్టీ కవర్, ప్రమాదాల కారణంగా మీ కారుకు నష్టం, దొంగతనం, అగ్నిప్రమాదం, వరద లేదా విధ్వంసం వంటివి ఉంటాయి. ఈ బీమా మంచి స్థితిలో ఉన్న.. మీరు కారు కొంటున్నారా? కారు కొనడంతో పాటు సరైన కారు బీమాను పొందడం కూడా అంతే ముఖ్యం. సరైన బీమా మీకు ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు చట్టపరమైన రక్షణతో పాటు ఆర్థిక ఉపశమనాన్ని కూడా అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు సెకండ్ హ్యాండ్ కారును కూడా కొనుగోలు చేసి మీ కారుకు బీమా చేయించుకోవాలని ఆలోచిస్తుంటే మీరు ముందుగా కొన్ని ముఖ్యమైన విషయాల గురించి తెలుసుకోవాలి. ఉపయోగించిన కారు కొనాలని నిర్ణయించుకునే వారు చాలా మంది ఉన్నారు. ఈ నిర్ణయం తెలివైనది కావచ్చు. ఎందుకంటే ఇది కొత్త కారు కంటే తక్కువ ధరకు కారు ప్రయోజనాన్ని ఇస్తుంది. అయితే, కారు కొనడంతో పాటు, సరైన కారు బీమాను పొందడం కూడా అంతే ముఖ్యం. సరైన బీమా మీకు చట్టపరమైన రక్షణను అందిస్తుంది. ప్రమాదం లేదా నష్టం జరిగినప్పుడు ఆర్థిక ఉపశమనం కూడా అందిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు సెకండ్ హ్యాండ్ కారును కూడా కొనుగోలు చేసి మీ కారుకు బీమా పొందాలని ఆలోచిస్తుంటే మీరు ముందుగా కొన్ని ముఖ్యమైన విషయాల గురించి తెలుసుకోవాలి.




**సెకండ్ హ్యాండ్ కార్ ఇన్సూరెన్స్**

సెకండ్ హ్యాండ్ కార్ ఇన్సూరెన్స్‌లో అనేక రకాలు ఉన్నాయి. మొదటి రకం బీమా థర్డ్ పార్టీ కార్ ఇన్సూరెన్స్. ఇది అత్యంత ప్రాథమిక, ముఖ్యమైన బీమా. ఇది థర్డ్ పార్టీ పక్షానికి గాయం లేదా నష్టం, వేరొకరి వాహనం లేదా ఆస్తికి నష్టం కవర్ చేస్తుంది. ఇది మీ స్వంత కారుకు జరిగే నష్టాన్ని కవర్ చేయదు. మీ కారు చాలా పాతది. మరమ్మతు చేయడానికి ఎక్కువ ఖర్చు కాకపోతే ఈ బీమా మీకు ఉత్తమమైనది. సమగ్ర కారు బీమా అనేది పూర్తి రక్షణను అందించే పాలసీ. ఇందులో థర్డ్ పార్టీ కవర్, ప్రమాదాల కారణంగా మీ కారుకు నష్టం, దొంగతనం, అగ్నిప్రమాదం, వరద లేదా విధ్వంసం వంటివి ఉంటాయి. ఈ బీమా మంచి స్థితిలో ఉన్న ఉపయోగించిన కార్లకు లేదా ప్రతిరోజూ ఉపయోగించే వాటికి ఉత్తమమైనది. యాక్సిడెంటల్ డ్యామేజ్ (రాణ) బీమా కూడా ఉంది. ఇది మీ కారుకు కలిగే నష్టాన్ని మాత్రమే కవర్ చేస్తుంది మరియు థర్డ్-పార్టీ పాలసీతో పాటు ఇది అవసరం. ఇప్పటికే థర్డ్-పార్టీ బీమా కలిగి ఉండి అదనపు రక్షణ కోరుకునే వారికి ఈ బీమా ఉత్తమమైనది. సెకండ్ హ్యాండ్ కారు బీమాను కొనుగోలు చేయడానికి మీ వద్ద అన్ని పత్రాలు ఉంచండి. దీని కోసం ఆర్‌సీ, సర్వీస్ రికార్డులు, సవరణ వివరాలు అవసరం. కారు వయస్సు, వినియోగానికి అనుగుణంగా సరైన కవర్‌ను ఎంచుకోండి. వివిధ కంపెనీల పాలసీలను ఆన్‌లైన్‌లో పోల్చండి. కారు బీమా ప్రీమియం కాలిక్యులేటర్‌తో ఖర్చు అంచనాను పొందండి. పూర్తి వివరాలను తనిఖీ చేసి పాలసీని కొనుగోలు చేయండి.

# క్రిప్టో బర్నింగ్ అంటే ఏంటి? అలా చేస్తే ధర పెరుగుతుందా?

# కొత్త క్రిప్టో ఇన్వెస్టర్లు తప్పక తెలుసుకోవాల్సిన టాపిక్!



క్రిప్టో బర్నింగ్ అంటే డిజిటల్ టోకెన్లను చెలామణి నుండి శాశ్వతంగా తొలగించడం. సరఫరా తగ్గించడం ద్వారా కొరత పెరిగి, టోకెన్ విలువ పెంచడం దీని లక్ష్యం. షిబా ఇను వంటి కాయిన్‌లకు ఇది కీలకం. అయితే, డిమాండ్, ప్రాజెక్ట్ ఫండమెంటల్స్ బలంగా ఉంటేనే ధర పెరుగుతుంది. క్రిప్టోకరెన్సీ మార్కెట్లో అస్థిరత సర్వసాధారణం, కానీ స్పష్టమైన కారణం లేకుండా కాయిన్ ధర తగ్గడం ప్రారంభించినప్పుడు, పెట్టుబడిదారులు ఆందోళన చెందుతారు. ఇటీవల షిబా ఇను విషయంలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపించింది. ఒక వారంలోనే ఈ డిజిటల్ కరెన్సీ బర్నింగ్ కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయాయి, దీని ధరపై ప్రత్యక్ష ప్రభావం పడింది, ఇది 5 శాతానికి పైగా పడిపోయింది. దీని తరువాత మార్కెట్లో 'క్రిప్టో బర్నింగ్' గురించి చర్చలు మొదలైంది. అసలు క్రిప్టో బర్నింగ్ అంటే ఏంటి? టోకెన్ ధరను నిర్ణయించడంలో ఇది ఎందుకు అంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది? అనే విషయాలు వివరంగా తెలుసుకుందాం..

**క్రిప్టో బర్నింగ్**

బ్యాంకింగ్ వ్యవస్థలో నోట్లను తగలబెట్టడం నేరంగా పరిగణించబడవచ్చు, కానీ క్రిప్టో ప్రపంచంలో ఇది అవసరమైన ప్రక్రియ. సింపుల్‌గా చెప్పాలంటే 'క్రిప్టో బర్నింగ్' అంటే డిజిటల్ టోకెన్ లేదా నాణేన్ని చెలామణి నుండి శాశ్వతంగా తొలగించడం. క్రిప్టోను కాల్చివేసినప్పుడు అది డెడ్ వాలెట్ అని పిలువబడే ప్రత్యేక వాలెట్ చిరునామాకు పంపబడుతుంది. ఈ వాలెట్ ప్రైవేట్ కీకి ఎవరికీ ప్రాప్యత లేదు. దీని అర్థం ఈ వాలెట్‌లో ఒకసారి నాణెం జమ చేయబడితే, దానిని ఎప్పటికీ ఉపసంహరించుకోలేరు లేదా మళ్ళీ ఉపయోగించలేరు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. ఏ సమయంలోనైనా ఎన్ని టోకెన్లు నాశనం చేయబడ్డాయో వెల్లడిస్తుంది ఒక ప్రాజెక్ట్ దాని స్వంత నాణేన్ని ఎందుకు నాశనం చేస్తుందంటే.. ఆర్థిక శాస్త్రంలోని పురాతన చట్టంలో ఉంది. డిమాండ్, సప్లయ్. పెద్ద సరఫరా ఉన్న క్రిప్టోకరెన్సీలు తరచుగా తక్కువ విలువను కలిగి ఉంటాయి. అటువంటి సందర్భాలలో డెవలపర్లు ఉద్దేశపూర్వకంగా సరఫరాను తగ్గిస్తారు. మార్కెట్లో టోకెన్ల సంఖ్య తగ్గినప్పుడు, వాటి కొరత పెరుగుతుంది. ఇంకా టోకెన్లను కాల్చడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరుస్తుంది. ప్రాజెక్ట్ డెవలపర్లు కొత్త నాణేలను ముద్రించడం ద్వారా లాభాలు ఆర్జించడంలో మాత్రమే ఆసక్తి చూపడం లేదని, నాణెం దీర్ఘకాలిక విలువను పెంచడం, స్థిరీకరించడంలో ఆసక్తి చూపుతున్నారని కూడా ఇది సూచిస్తుంది. చాలా మంది పెట్టుబడిదారులు నాణేలను బర్న్ చేసిన తర్వాత ధర తప్పకుండా పెరుగుతుందని భావిస్తారు. అయితే వాస్తవం భిన్నంగా ఉంటుంది. తగలబెట్టే రేటు ధరను ప్రభావితం చేస్తుంది, కానీ అది మంత్రదండం కాదు. సరఫరా తగ్గినప్పుడు టోకెన్ డిమాండ్ అలాగే ఉన్నప్పుడు లేదా పెరిగినప్పుడు మాత్రమే ధర పెరుగుతుంది. అందుకే బర్నింగ్ సంఘటనలు జరిగినప్పుడు మార్కెట్ సెంటిమెంట్ సానుకూలంగా మారుతుంది. అయితే ఒక ప్రాజెక్ట్ బలహీనమైన ఫండమెంటల్స్ కలిగి ఉంటే లేదా ఘన వినియోగ కేసు లేకపోతే, మీరు ఎన్ని టోకెన్లను బర్న్ చేసినా, దాని ధర దీర్ఘకాలికంగా పెరగదు. షిబా ఇను విషయంలో, బర్నింగ్ ఆగిపోవడం ఆందోళనకరంగా పరిగణించబడింది. ఎందుకంటే ఇది సరఫరా నియంత్రణ వ్యవస్థలో మందగమనాన్ని నేరుగా సూచిస్తుంది.

# పడిపోయిన చికెన్ ధరలు.. కోడిగుడ్ల ధరలు కూడా ధమాల్.. ఒకేసారి ఎంత తగ్గాయంటే..?



నాన్‌వెజ్ ప్రియులకు ఉపశమనం కలిగింది. తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు భారీగా తగ్గాయి. రూ.100 మేర పడిపోయాయి. గత నెలలో ఏకంగా రూ.350 వరకు కిలో చికెన్ పలికింది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చికెన్, మటన్ ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. మొన్నటివరకు పండుగల సీజన్, మేడారం జాతర ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు కొండెక్కగా.. ఇప్పుడు పండుగ సీజన్ ముగియడంతో ధరలు ఇప్పుడిప్పుడే దిగొస్తున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో క్రిస్మస్ ఉండటం, ఆ తర్వాత కొత్త ఏడాది జనవరిలో సంక్రాంతి పండుగ రావడం, మేడారం జాతర జరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. కేజీ చికెన్ రూ.350 వరకు తెలుగు రాష్ట్రాల్లో చేరుకుంది. కానీ ఇప్పుడు మెల్లమెల్లగా ధరలు తగ్గుతుండటంతో నాన్ వెజ్ ప్రియులు ఉపశమనం పొందుతున్నారు. జనవరి 8న సండే కావడంతో చికెన్‌కు డిమాండ్ ఉంటుంది. సెలవు కాకడంతో చికెన్ తినేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తారు. ధరలు తగ్గడం వీరికి కాస్త రిలీఫ్ ఇచ్చింది.

**ప్రస్తుతం కేజీ ఎంతంటే..?**

ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ చికెన్ ధర రూ. 240 నుంచి రూ.250 వరకు పలుకుతోంది. ఇక డ్రెస్డ్ చికెన్ కిలో రూ.220 నుంచి రూ.230 వరకు ఉండగా.. లైవ్ చికెన్ రూ.118 నుంచి రూ.120కే లభిస్తుంది. మేడారం జాతర సమయంలో డిమాండ్ కారణంగా స్కిన్‌లెస్ చికెన్ రూ.350నుంచి రూ.380 వరకు కూడా వ్యాపారులు విక్రయించారు. ఇక డ్రెస్డ్ చికెన్‌ను రూ.350కు, లైవ్ కోడిని రూ.200 వరకు విక్రయించారు. జాతర ముగిసిన తర్వాత చికెన్ ధరలు ధమాల్ అంటూ పడిపోయాయి. వారం రోజుల వ్యవధిలోనే రూ.100 తగ్గడంతో నాన్‌వెజ్ ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ధరలు తగ్గడానికి ఇదే కారణమని వ్యాపారుల చెబుతున్నారు.

# భారత్ కంటే ఈ 5 దేశాలలో అతి తక్కువ ధరకే బంగారం.. ఆ దేశాలు ఏంటో తెలుసా?



బంగారం, వెండి ధరలు.. ప్రస్తుతం ఎక్కడ చూసినా వీటి గురించే చర్చిస్న్తున్నారు. ఎన్నడు లేనంతగా బంగారం, వెండి ధరలు దూసుకుపోతున్నాయి. అయితే ప్రస్తుతం కాస్త దిగి వచ్చినప్పటికీ మళ్లీ ఎప్పుడు ఎంత పెరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అయితే మన దేశంలో కంటే ఈ ఐదు దేశాలలో అతి తక్కువ ధరకే బంగారం కొనుగోలు చేయవచ్చు. ఆ దేశాలు ఏంటో తెలుసుకుందాం.. ప్రస్తుతానికి ప్రపంచవ్యాప్తంగా బంగారం ఒక క్లిష్టమైన దశలో ఉంది. మరింత ప్రత్యేకంగా చెప్పాలంటే బంగారం సామాన్యుల భారంగానే మారింది. ప్రస్తుతం ధరలు తగ్గుముఖం పడుతున్నప్పటికీ సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడి రోజులు వచ్చాయి. అదే విధంగా వెండి మాత్రం సునామీలా దూసుకుపోతోంది. ఈ పరిస్థితిలో భారతదేశంతో పోలిస్తే ప్రపంచంలోని కొన్ని దేశాలలో మీరు తక్కువ ధరకు బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. ఆ దేశాలు ఏంటో తెలుసుకుందాం.. దుబాయ్‌లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు 2,200 ౹ాజుణకి అమ్ముతారు. అంటే భారత కరెన్సీలో రూ. 1,17,531. భారతదేశంలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 1,44,200కి అమ్ముతారు. ఈ సందర్భంలో మీరు దుబాయ్‌లో బంగారం కొనడం ద్వారా రూ. 22,669 ఆదా చేసుకోవచ్చు. హాంకాంగ్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 7,750 హాంకాంగ్ డాలర్‌లకు అమ్ముతారు. అంటే భారత కరెన్సీలో రూ. 1,01,500. భారతదేశంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ. 1,44,200 ఉంది. ఈ సందర్భంలో మీరు హాంకాంగ్‌లో బంగారం కొనడం ద్వారా రూ. 42,700 ఆదా చేసుకోవచ్చు. స్విట్జర్లాండ్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 80 జునఖీ ఉంది. అంటే భారత కరెన్సీలో రూ. 80,630. మీరు భారత్‌లో ఉన్న ధరతో పోల్చుకుంటే మీరు స్విట్జర్లాండ్‌లో బంగారం కొనుగోలు చేయడం ద్వారా రూ. 63,570 ఆదా చేసుకోవచ్చు. సింగపూర్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 145 సింగపూర్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ. 98,300. మీరు ఇక్కడి ధరతో పోల్చుకుంటే మీరు సింగపూర్‌లో బంగారం కొనడం ద్వారా రూ. 45,900 ఆదా చేసుకోవచ్చు. టర్కీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 4,050 ౹ాలకు కొనుగోలు చేయవచ్చు. అంటే భారత కరెన్సీలో రూ. 1,00,600. భారతదేశంలో ఉన్న ధరతో పోలిస్తే టర్కీలో బంగారం కొనడం ద్వారా రూ. 43,600 ఆదా చేసుకోవచ్చు.

# గ్రాండ్ ఎంపరర్ హోటల్‌లో తవ్విన బంగారు ఇటుకల అమ్మకం.. ధర వింటే నోరెళ్లబెట్టాల్సిందే!




బంగారం ధర భగ్గుమంటోంది. ఈ క్రమంలోనే అనుకోకుండా ఒక కేజీ లేదా అంతకంటే ఎక్కువ బంగారం దొరికితే, మన ఆనందానికి అవధులు ఉండవు.. అలాంటి ఒక అద్భుతమైన, సంతోషంతో ఉక్కిరిబిక్కిరయ్యే సంఘటన ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. అంతేకాదు..ప్రపంచవ్యాప్తంగా ఈ ఘటన వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా, పసుపు లోహం ధర ఆకాశాన్నంటుతున్న సమయంలో ఈ వార్త అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే... చైనాలోని మకావులో ఉన్న ప్రసిద్ధ గ్రాండ్ ఎంపరర్ హోటల్ అత్యంత ఖరీదైన,విలాసవంతమైనది. గతంలో దాని లగ్జరీ లాబీ గ్రౌండ్‌ఫ్లోర్ కింద కిలోల బరువైన బంగారు ఇటుకలతో నిర్మించి బడి ఉంది. కానీ, ఇప్పుడు, హోటల్ దాదాపు ఆ బంగారు ఇటుకలన్నింటినీ వెలికితీసి విక్రయించింది. మకావు చైనా గేమింగ్ రాజధానిగా పిలువబడుతుంది. క్యాసినోలు చట్టబద్ధంగా ఉన్న ఏకైక ప్రదేశం ఇదే. కానీ, బీజింగ్ ప్రభుత్వం ఇటీవల ఆర్థిక వైవిధ్యీకరణ కోసం ఒత్తిడి చేస్తోంది. స్థానిక నిబంధనలు కఠినతరం కావడంతో అనేక క్యాసినోలు మూసివేయబడుతున్నాయి. కాబట్టి, గ్రాండ్ ఎంపరర్ హోటల్ కూడా గత అక్టోబర్‌లో దాని క్యాసినో కార్యకలాపాలను నిలిపివేసింది. ఇప్పుడు ఇతర రకాల వినోదాలపై దృష్టి సారించింది. 2006లో ప్రారంభమైన గ్రాండ్ ఎంపరర్ హోటల్, దాని ప్రవేశద్వారం వద్ద గాజు కింద అమర్చబడిన అనేక నాణ్యమైన బంగారు ఇటుకలతో పర్యాటకులను ఆకర్షించేది. కానీ, ఇటీవలి మార్కెట్ పరిస్థితి బంగారాన్ని అమ్మడానికి గొప్ప అవకాశమని హోటల్ యాజమాన్యం విశ్వసిస్తోంది. హోటల్ ప్రవేశ ద్వారం వద్ద గాజు కింద ఏర్పాటు చేసిన ఇటుకలు మొత్తం 79 కిలోల బరువు కలిగి ఉన్నాయి. వాటిని హాంకాంగ్ రిఫైనర్‌కు విక్రయించారు. ఈ లావాదేవీ కంపెనీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని, భవిష్యత్ పెట్టుబడులకు సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. ఈ ఇటుకలను అమ్మడం ద్వారా హోటల్ యాజమాన్యం దాదాపు వి13 మిలియన్లు (సుమారు రూ.117 కోట్లు) సంపాదించినట్టుగా సమాచారం. బంగారం అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును హోటల్ కొత్త సౌకర్యాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అప్‌గ్రేడ్ చేయడానికి ఉపయోగించనున్నట్లు సమాచారం. ఆధునిక డిజైన్, డిజిటల్ వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలు, షాపింగ్ అనుభవాలను మరింత మెరుగుపరచడానికి ప్రణాళికలు చేస్తున్నారు. విలాసానికి చిహ్నంగా ఉన్న గోల్డెన్ పాత్ ఇప్పుడు లేనప్పటికీ, హోటల్ మరోసారి కొత్త థీమ్ ద్వారా పర్యాటకులను ఆకర్షిస్తుందని నిర్వహణ బోర్డు నమ్మకంగా ఉంది.

# గుడ్‌న్యూస్.. మళ్లీ రోడ్లపైకి డబుల్ డెక్కర్ బస్సులు.. ఛార్జీల వివరాలు ఇవే..!



ఒకప్పుడు రోడ్లపై డబుల్ డెక్కర్ బస్సులు దర్శనమిచ్చేవి. రానురాను ఈ బస్సులు కనుమరుగయ్యాయి. కానీ మళ్లీ ఇప్పుడు రోడ్లెక్కనున్నాయి. ప్రయాణికులకు మెరుగైన సేవలు, మంచి అనుభూతిని కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో ఈ నెల నుంచి డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి.. రాజధాని వీధుల్లో డబుల్ డెక్కర్ బస్సులు తిరగబోతున్నాయి. దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఢిల్లీలో డబుల్ డెక్కర్ బస్సులు మరోసారి వేగం పుంజుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. 1989 తర్వాత కనుమరుగైన ఈ బస్సులు ఇప్పుడు పూర్తిగా కొత్త రూపంతో, ఆధునిక సౌకర్యాలతో తిరిగి వస్తున్నాయి. పర్యాటకాన్ని పెంచడానికి ఢిల్లీ ప్రభుత్వం ఈ ఐకానిక్ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది.

**పాత జ్ఞాపకాలతో 37 సంవత్సరాల తర్వాత కొత్త ప్రారంభం:**

ఢిల్లీ రవాణా చరిత్రలో డబుల్ డెక్కర్ బస్సులకు స్వర్ణయుగం ఉంది. 1989 కి ముందు ఈ బస్సులు ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఖజ) సముదాయంలో కీలకమైన భాగంగా ఉండేవి. కానీ సాంకేతిక సమస్యలు, వృద్ధాప్య సముదాయం కారణంగా నిలిపివేశారు. ఇప్పుడు దాదాపు 37 సంవత్సరాల తరువాత ఈ ఐకానిక్ బస్సులు మరోసారి ఢిల్లీకి తిరిగి వస్తున్నాయి. ఈ కొత్త ప్రారంభం పాత జ్ఞాపకాలను పునరుద్ధరించడమే కాకుండా ఢిల్లీని అన్వేషించే అనుభవాన్ని మరింత ఉత్తేజపరుస్తుంది. పర్యాటకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ బస్సు సర్వీస్ ఫిబ్రవరి మూడవ వారంలో అంటే ఫిబ్రవరి 20వ తేదీ నాటికి రోడ్లపైకి రానున్నాయి. ఈ బస్సు సర్వీస్ పాత చారిత్రక కట్టడాలను కవర్ చేయడమే కాకుండా, భారత్ మండపం, జాతీయ యుద్ధ స్మారక చిహ్నం, ప్రధాన మంత్రి మ్యూజియం వంటి కొత్త పర్యాటక ప్రదేశాలను కూడా కలుపుతుంది. ఇంకా పగటిపూట రద్దీని నివారించాలనుకునే వారి కోసం సాయంత్రం వేళల్లో ఢిల్లీ అందాలను ఆస్వాదించడానికి ప్రత్యేక సాయంత్రం పర్యటనలను కూడా ప్లాన్ చేస్తారు.

**భారీ పతనం.. వెండి ధర 75 శాతం తగ్గుతుందా? నిపుణుల సంచలన నివేదిక!**

ఈ బస్సుల అత్యంత ముఖ్యమైన లక్షణం ఏమిటంటే అవి పూర్తిగా విద్యుత్తుతో నడుస్తాయి. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా ప్రయాణికులకు సౌకర్యవంతమైన, శబ్ద రహిత ప్రయాణాన్ని అందిస్తుంది. అంతేకాకుండా ఎర్రకోట, కుతుబ్ మినార్, జామా మసీదు వంటి ప్రదేశాల సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత గురించి ప్రయాణికులకు తెలియజేయడానికి బస్సు లోపల ఒక గైడ్ ఉంటారు. ఈ బస్సులో ఒకేసారి 63 మంది ప్రయాణికులు ప్రయణించవచ్చు.

**పిల్లలకు ఛార్జీలపై ప్రత్యేక తగ్గింపు**

ఈ రాయల్ రైడ్‌ను అందరూ ఆస్వాదించగలిగేలా ఛార్జీలు చాలా సహేతుకంగా ఉంచారు. పెద్దల టిక్కెట్ల ధర రూ.500, 6 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు రూ.300 వసూలు చేస్తారు.

# ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్ అప్డేట్- ఇక మిగిలింది యుద్ధమే!- ఈ ఏడాదే రిలీజ్?కు ప్లాన్!

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ ఫౌజీ క్రేజీ అప్డేట్- సోషల్ మీడియాలో చక్కర్లు - కీలకమైన పార్ట్ పూర్తి!




రెబల్ స్టార్ ప్రభాస్ నుంచి రానున్న తదుపరి సినిమా 'ఫౌజీ'. హను రాఘవపూడి దర్శకత్వంలో దేశభక్తి నేపథ్యంలో ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోంది. అయితే సినిమా అనౌన్స్? చేసినప్పటి నుంచి టైటిల్, ఫస్ట్ పోస్టర్ మినహా ఎలాంటి అప్డేట్లు రావడం లేదు. తాజాగా ఈ సినిమాపై ఇండస్ట్రీ వర్గాల్లో ఓ అప్డేట్ చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? ఫౌజీ సినిమా షూటింగ్ దాదాపు ఆఖరి దశకు చేరుకున్నట్లు తెలిసింది. కీలకమైన టాకీ పార్ట్ కూడా పూర్తయ్యిందట. ఇక కొన్ని యాక్షన్ ఎపిసోడ్లు చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. ఇది యుద్ధానికి సంబంధించిందట! ఈ యాక్షన్ సీన్స్ను భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇందు కోసం దాదాపు 100 రోజుల షెడ్యూల్? ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇందులో ప్రభాస్ ఎన్ని రోజులు షూటింగ్?లో పాల్గొంటారనేది క్లారిటీ లేదు. అయితే ఈ మిగిలిన షూటింగ్?కు సంబంధించిన పనులను నిర్విరామంగా కొనసాగిస్తూ వీలైనంత త్వరగా కంప్లీట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.

**రిలీజ్ అప్పుడే?**

అలాగే ఈ యాక్షన్ చిత్రీకరణ పూర్తైన తర్వాత విడుదల తేదీపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అయితే ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని ఇదే ఏడాది దసరాకు తీసుకొచ్చేలా సన్నాహాలు చేస్తున్నారని టాక్. ప్రభాస్ భారీ లైనప్? ప్రకారం ఈ ఏడాది రిలీజ్ చేస్తేనే కరెక్ట్ అని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఆయన ఇప్పటికే సందీప్‌రెడ్డి వంగాతో స్పిరిట్ ప్రారంభించారు. ఆ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ చేయనున్నట్లు చెప్పేశారు. ఆ తర్వాత కల్కి 2, సలార్ 2 ఉన్నాయి. అందుకే 2026లోనే ఫౌజీని థియేటర్లలోకి తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే దీనిపై అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది. ఇందులో ప్రభాస్‌ను కొత్త పాత్రలో చూడనున్నాం. ఆయన మునుపెన్నడూ కనిపించని క్యారెక్టర్ చేస్తున్నారు. గతేడాది ఆయన పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులోనే ప్రభాస్ క్యారెక్టర్ ఎలా ఉండనుందో క్లూ ఇచ్చారు. 'పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడు, పాండవుల పక్షాన ఉన్న కర్ణుడు, గురువు లేని ఏకలవ్యుడు, పుట్టుకతోనే అతను ఒక యోధుడు' అని మేకర్స్ సంస్కృతంలో పేర్కొన్నారు. ఈ అప్డేట్?తో సినిమాపై భారీ స్థాయిలో హైప్ క్రియేట్ అయ్యింది.

**సినిమా రాసేందుకే ఏడాది!**

గతంలో డైరెక్టర్ హను రాఘవపూడి ఓ ఇంటర్వ్యూలో ఫౌజీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు. ఈ సినిమా స్టోరీ రాయడానికే ఆయను ఏడాది పట్టిందని అన్నారు. అయితే ఇంతవరకు చూడని స్టోరీని ఇందులో చూపించనున్నట్లు చెప్పారు. ప్రభాస్ అభిమానుల అంచనాలు తాను అందుకుంటానని చెప్పారు. థియేటర్లలో సినిమా చూసినప్పుడు ఆడియెన్స్ తప్పకుండా సర్?ప్రైజ్ ఫీల్ అవుతారని హను అన్నారు. కాగా, ఈ సినిమా పాన్ఇండియా లెవల్‌తోపాటు తెలుగు సహా హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషల్లో రిలీజ్ కానుంది. ఇమాన్వి హీరోయిన్?గా నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు ఆయా పాత్రలు పోషిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, టీ సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు ప్రభాస్ స్పిరిట్ షూటింగ్‌లోనూ పాల్గొంటున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసి వచ్చే



# 'మైక్ ఇస్తే అందర్నీ తిట్టేసే విశ్వక్ ఇప్పుడు మారిపోయాడు!' హీరోపై నిర్మాత కామెంట్స్

విశ్వక్ సేన్ 'ఫంకీ' సినిమా ట్రైలర్ రిలీజ్ - ఈవెంట్?లో నిర్మాత నాగవంశీ కామెంట్స్- సినిమా తప్పకుండా నవ్విస్తుందని గ్యారెంటీ ఇచ్చిన ప్రొడ్యూసర్

'సంవత్సరం కిందటితో పోలిస్తే ఇప్పుడు విశ్వక్?సేన్ మారిపోయినట్లు కనిపించడం లేదా' అని అన్నారు టాలీవుడ్ నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విశ్వక్?సేన్ లీడ్? రోల్?లో అనుదీప్ కేవీ తెరకెక్కించిన 'ఫంకీ' సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్? హైదరాబాద్?లో శనివారం సాయంత్రం గ్రాండ్?గా జరిగింది. ఈ ఈవెంట్?కు నిర్మాత నాగవంశీ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో విశ్వక్? గురించి ఆయన కీలక కామెంట్స్ చేశారు.

**విశ్వక్ మారిపోయాడు!**

యంగ్ హీరో విశ్వక్?సేన్ గతంలో సినిమా ఫంక్షన్లలో కాస్త అగ్రెసివ్?గా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన సినిమా ఈవెంట్లలో లేదా ప్రెస్?మీట్?లలో విశ్వక్ స్పీచ్?లో ఫైర్ ఉండేది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో మాత్రం అలాంటిది ఎక్కడా కనిపించలేదు. చాలా కూల్?గా తన సినిమాను ప్రమోట్ చేసుకుంటున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్?లోనూ కూల్?గా కనిపించారు. ఈ విషయాన్నే నిర్మాత నాగవంశీ చెప్పారు. ఈ సినిమాలో విశ్వక్ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తారని, అస్సలు నిరాశపర్చరని అన్నారు.'సంవత్సరం క్రితం విశ్వక్?కు ఇప్పటి విశ్వక్?ను చూస్తే మారిపోయినట్టు అనిపించడం లేదా. మైక్ ఇస్తే ఇష్టమొచ్చినట్టు తిట్టేసి, ఇష్టమొచ్చినట్టు అగ్రెసివ్?గా బిహేవ్ చేసే విశ్వక్?ను కాకుండా తనలో అనుదీప్? (ఈ సినిమా డైరెక్టర్?)ను చూసినట్టు లేదు. సినిమాలో కూడా ఎవరినీ తిట్టడు. చక్కగా రెండు గంటలు మిమ్మల్ని నవ్విస్తాడు. కచ్చితంగా థియేటర్?కు వచ్చి ఎంజాయ్ చేయండి' అని విశ్వక్? గురించి మాట్లాడారు. అలాగే ఈసినిమా గురించి మాట్లాడుతూ, 'మంచి స్టోరీ, ఎమోషనల్ సీన్స్ ఊహించుకొని రాకండి. కేవలం పంచ్?లు, కామెడీ కోసమే థియేటర్?కు రండి. మూవీ తప్పకుండా మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తుంది. ఈ విషయంలో అనుదీప్ నిరాశపర్చడు. పోయినసారి మిస్?ఫైర్ అయ్యిందని అనుదీప్ ఫీల్ అవుతుంటాడు. కానీ, గతంలో జాతిరత్నాలులో నవీన్ పొలిశెట్టిలో అనుదీప్?ను ఎలా చూశారో, ఇప్పుడు విశ్వక్? కూడా అనుదీప్?లాగానే ప్రవర్తిస్తాడు. అనుదీప్ ఇంటర్వ్యూలో ఎంత కామెడీ ఉంటుందో సినిమాలో విశ్వక్? కూడా అదే స్టైల్?లో కామెడీ చేస్తాడు. థియేటర్లలో నవ్వించి ఇంటికి పంపిస్తాం ఇది' అని అన్నారు.

**అనుదీప్ తో వాదించాను**

ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సినంత కామెడీ ఉంటుందని హీరో విశ్వక్?సేన్ చెప్పారు. థియేటర్లలో సినిమా చూస్తున్న 2 గంటలు అసలు జేబులోంచి ఫోన్?లు తీయరని కాన్ఫిడెంట్?గా అన్నారు. 'సినిమా ఫుల్ కామెడీగా ఉంటుంది. ఇంకా చాలా జోకులు ఎడిటింగ్?లో పోయాయి. వాటికోసం అనుదీప్?తో నేను పోరాడా. ఫ్రెండ్స్, ఫ్యామిలతతో థియేటర్లకు రండి. కడుపుబ్బా నవ్విస్తాం' అని విశ్వక్ అన్నారు. 'జాతి రత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఫల్ లెంగ్త్ కామెడీ జానరాగా ఈ సినిమా రూపొందింది. ఇందులో కయాదు లోహర్ హీరోయిన్?గా నటించింది. నరేశ్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. భీమ్స్ సిసిరొలియో సంగీతం అందించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈనెల 13న థియేటర్లలో సినిమా విడుదల కానుంది.




# హీరోగా అనిల్? రావిపూడి, నిర్మాతగా అలీ సినిమా కన్ఫార్మ్ అయ్యిందా

అనిల్ రావిపూడి - అలీ కాంబోలో సినిమా!- దర్శకుడిని హీరోగా చేయాలని అడిగిన అలీ- వెంటనే అడ్వాన్స్ కూడా ఇచ్చేశారుగా!

టాలీవుడ్?లో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు అనిల్? రావిపూడి. ఆయన తీసిన సినిమాలు 100 శాతం స్ట్రైక్ రేట్?తో భారీ విజయాలు సాధించడమే ఇంతటి క్రేజ్?కు కారణం. అలాంటి డైరెక్టర్?తో సినిమా తీసేందుకు చాలా మంది నిర్మాతలు క్యూ కడతారు. కానీ అందరికీ ఆ అవకాశం దక్కదు. అయితే అనిల్? రావిపూడితో సినిమా చేసే ఛాన్స్ సీనియర్ నటుడు, కమెడియన్ అలీకి దక్కింది! అయితే ఈ సినిమాలో అనిల్ రావిపూడి హీరోకాగా, అలీ ప్రొడ్యూసర్?గా డీల్ కుదిరింది! అందుకోసం అనిల్ రావిపూడి?కి, అలీ అడ్వాన్స్? కూడా ఇచ్చారు. మరి ఇదంతా ఎక్కడ జరిగింది? ఆ సినిమా ఏంటో ఇప్పుడు చూద్దాం! సీనియర్ నటుడు శివాజీ - లయ కాంబోకు టాలీవుడ్?లో విజయవంతమైన జోడీగా పేరుంది. ఈ సీనియర్లిద్దరు ఇప్పుడు మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైయ్యారు. ఈ ఇద్దరు లీడ్? రోల్స్?లో 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అనే మూవీ రానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ట్రైలర్? రిలీజ్? ఈవెంట్ శనివారం హైదరాబాద్?లో జరిగింది. ఈ ఈవెంట్?కు అనిల్? రావిపూడి, అలీ హాజరయ్యారు. ఈ క్రమంలోనే అనిల్- అలీ మధ్య సరదా సన్నివేశం జరిగింది.

**డాలర్లు అడ్వాన్స్ గా!**

ఈ ఈవెంట్?లో అనిల్?తో ఓ సినిమా నిర్మిస్తానని అలీ సరదాగా అన్నారు. దీనికి రిప్లైగా డైరెక్టర్ అనిల్? రావిపూడి, అలీని అడ్వాన్స్ ఇవ్వాల్సిందిగా కోరారు. వెంటనే అలీ ?పర్స్?లో నుంచి అమెరికన్ డాలర్లను తీసి అడ్వాన్స్?గా ఇచ్చారు. ఇదంతా అక్కడున్నవారికి నవ్వులు పూయించేలా చేసింది. అనిల్?తోపాటు జబర్దస్త్ ఫేమ్ ధన్?రాజ్, హీరోయిన్ లయకు సైతం అలీ అడ్వాన్స్? ఇచ్చారు. దీంతో స్టేజ్?పై ఉన్నవాళ్లతోపాటు ఈవెంట్?కు వచ్చిన వారంతా నవ్వుకున్నారు. అయితే, అలీ ఇచ్చిన డబ్బులను తాను హీరోగా తీసుకోలేదని, డైరెక్టర్?గానే తనతో సినిమా చేస్తానంటూ అనిల్ ఈ సంభాషణను ముగించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్?గా అవుతోంది.

అనిల్ లో హీరో లక్షణాలున్నాయి : హీరో శివాజీ

అంతకుముందు, అనిల్? రావిపూడిని ప్రశంసిస్తూ హీరో శివాజీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తాను ఆడిటోరియం లోపలికి వస్తున్నప్పుడు అనిల్ ఫొటోను చూసి, అతడిలో హీరో లక్షణాలు ఉన్నాయని, ఎప్పటికైనా అతడు హీరో అవుతాడని భావించినట్లు చెప్పారు. తమిళంలో చాలామంది డైరెక్టర్లు, హీరోలుగా చేస్తున్నారని, అనిల్? ఎందుకు హీరో అవ్వకూడదని శివాజీ అన్నారు.

నేను డైరెక్టర్ గానే కొనసాగుతా!

మరోవైపు, శివాజీ మాటలకు అనిల్? రావిపూడి సమాధానమిచ్చారు. తనకు హీరో అవ్వాలన్న ఆలోచన లేదని చెప్పారు. తన సినిమాల్లో నటించే హీరోలను ప్రేమిస్తూ, వారిని సూపర్? స్టార్?లుగా చూపించడమే తనకు ఇష్టమని, తాను అలాగే కొనసాగుతానని అన్నారు.

'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' రిలీజ్? డేట్? ఎప్పుడు

ఇదిలా ఉండగా, హీరో శివాజీ - లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. డైరెక్ట్ ఓటీటీ వేదికగా ఈ క్రైమ్ కామెడీ ప్రేక్షకులను అలరించనుంది. ప్రముఖ ఓటీటీ ఈటీవీ విన్?లో ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విడుదలకు సంబంధించిన వివరాలను ఈటీవీ విన్ ఎక్స్?లో వెల్లడించింది. కాగా, ఇప్పటికే ఎన్నో చిత్రాల్లో అలరించిన శివాజీ, లయ మరోసారి ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు రెడీ అయ్యారు. ఇందులో రోహన్, అలీ, ధన్?రాజ్, రఘుబాబు, పృథ్వీ కీలక పాత్రలు పోషించారు.

ఈ మూవీలో హీరో శివాజీ, పంచాయతీ సెక్రటరీ శ్రీరామ్

# మొదటి నుంచే మృణాల్ కు ఆ సమస్య ఉందట!



లైట్స్, కెమెరాలు, చప్పట్లు, ఎంతో మంది అభిమానులు.. సినీ సెలబ్రిటీ అంటే ఎవరికైనా మొదట ఇదే గుర్తొస్తుంది కానీ వాళ్లు ఆ స్థాయికి రావడానికి పడే కష్టాలు, ఇబ్బందులు, ఎదుర్కొన్న సమస్యలు ఇవేవీ కనిపించవు. ఇండస్ట్రీకి రాకముందు, రీల్ లైఫ్ కాకుండా రియల్ లైఫ్ లో ఒక్కొక్కరు ఒక్కో సమస్యను ఎదుర్కొని ఉంటే, కొంతమందికి తమలో తమకే ఒక సమస్య ఉంటుంది.

బుల్లితెర నటి నుంచి సినీ నటిగా..

టెలివిజన్ ఇండస్ట్రీ నుంచి సినీ రంగంలోకి వచ్చిన భామ మృణాల్ ఠాకూర్ జర్నీ కూడా అలాంటిదే. ఆమె కెరీర్ జర్నీ చాలా ఇన్స్పిరేషన్ కూడా. అయితే మృణాల్ ఎన్ని సినిమాలు చేసినా ఆమెకు ఎక్కువ క్రేజ్ ను తెచ్చిపెట్టింది మాత్రం సీతారామం సినిమానే. ఆ సినిమాలో సీతగా కనిపించి, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మృణాల్.

సీతారామంతో నెక్ట్స్ లెవెల్ క్రేజ్

సీతారామం తర్వాత మృణాల్ పలు సినిమాలు చేసి, వాటితోనూ మంచి ఫలితాల్ని అందుకున్నారు. అయితే సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా రాణిస్తున్న మృణాల్ లో మొదటి నుంచి ఓ సమస్య ఉండేదట. అదే ఆత్మవిశ్వాసం. తనకు ముందు నుంచి కూడా ఆత్మవిశ్వాసం తక్కువని, ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతే తనకు ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు.

ఫిబ్రవరి 20న దో దివానే సెహర్ మే రిలీజ్

ఈ విషయాన్ని స్వయంగా మృణాల్ ఠాకూరే ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి మృణాల్ చేసిన దో దివానే సెహర్ మే అనే సినిమా ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న మృణాల్ ఈ విషయాన్ని బయటపెట్టారు. ఇండస్ట్రీకి వచ్చిన కొంత కాలం వరకు కూడా తనలో ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉండేదని చెప్పారు.

నమ్మకముండేది కాదట

ఏ పని మొదలుపెట్టి చేస్తున్నా తనకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కాస్త తక్కువగానే ఉండేదని, ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో కూడా తాను ఏ సినిమా ఒప్పుకున్నా, ఏ పాత్ర చేస్తున్నా దాంతో పాటూ తనను కొన్ని అనుమానాలు వెంటాడేవని, ఈ పాత్రకు నేను సరిపోతానా అనే ప్రశ్న తనకు మనసులో తరచూ మెదిలేదని, రీసెంట్ గా రిలీజైన సన్ ఆఫ్ సర్దార్2 మూవీ వరకు కూడా తాను అలానే ఫీలయ్యే దాన్నని ఆమె తెలిపారు. కానీ ఇప్పుడు తనలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బాగా పెరిగిందని, కాకపోతే ఆ కాన్ఫిడెన్స్ రావడానికి తనకు చాలా టైమ్ పట్టిందని, అప్పుడప్పుడు నన్ను నేను నమ్మడానికి ఇంత టైమ్ తీసుకున్నానని అనిపిస్తుందని ఆమె చెప్పారు. అయితే ఇప్పుడు ఆత్మవిశ్వాసం పెంచుకున్న మృణాల్, దాని గురించి సరికొత్తగా చెప్తున్నారు. ఆత్మవిశ్వాసమంటే భయం లేకపోవడం కాదని, భయంతో కూడి ముందుకు సాగడం అని అంటున్నారు.

## సత్య రాజ్ అలియాస్ కట్టప్ప గురించి చెప్పాల్సిన పనిలేదు. -బాహుబలి-లో కట్టప్ప పాత్రతో పాన్ ఇండియాలో ఓ సంచలనం అయ్యారు.

సత్య రాజ్ అలియాస్ కట్టప్ప గురించి చెప్పాల్సిన పనిలేదు. -బాహుబలి-లో కట్టప్ప పాత్రతో పాన్ ఇండియాలో ఓ సంచలనం అయ్యారు. కానీ ఆ తర్వాత పాన్ ఇండియా అవకాశాలు అందుకోవడంలో మాత్రం విఫలమయ్యారు. రీజనల్ మార్కెట్ లో మాత్రం తిరుగులేని నటుడాయన. దాదాపు స్టార్ హీరోలందరి చిత్రాల్లో సత్యరాజ్ భాగమ వ్వాల్సిందే. తండ్రి..అన్నయ్య..తమ్ముడు సహా కథను మలుపు తిప్పే కీలక పాత్రల్లో సత్యరాజ్ కనిపిస్తుంటారు. నటుడిగా దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. నటుల మధ్య కాంపిటీషన్ ఎలా ఉన్నా? సత్యరాజ్ కు మాత్రం ఎలాంటి పోటీ లేదు. ాశ్రీంశీ =ముఃం - లైఫ్ లో రెండు సార్లు ఆ అవకాశమొచ్చింది కొన్ని రకాల పాత్రలు పోషించాలంటే అది సత్యరాజ్ వల్ల మాత్రమే అవుతుందని మేకర్స్ బలంగా నమ్ముతారు. అందుకే ఏరికోరి మరీ సత్యరాజ్ ను సినిమాల్లో తీసుకుంటారు. పాత్రల పరంగానూ సత్యరాజ్ అంతే సెలక్టివ్ గా ఉంటారు. పెద్ద హీరో చిత్రంలో అవకాశం వచ్చిందని తొందర పడరు. నటుడిగా ఆ పాత్ర తనకెంత గుర్తింపు తె స్తుంది? అన్నది ఆలోచించే కమిట్ అవుతారు. ఆ రకమైన సెలక్షనే సత్యరాజ్ ను మిగతా నటుల నుంచి వేరు చేస్తోంది. ఇదంతా తెర ముందు సత్య రాజ్ జీవితం. తెర వెనుక మాత్రం ఆయన మనసులో చెప్పుకోలేని సమస్యలెన్నో ఉన్నాయి. ాశ్రీంశీ =ముఃం - నైజాం మార్కెట్.. మైత్రీ ప్లాన్ మామూలుగా లేదు! గత నాలుగేళ్లగా సత్యరాజ్ ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నారు. సత్యరాజ్ సతీమణి మహేశ్వరికి మెదడులో రక్త స్రావం కావడంతో కొన్నాళ్లగా కోమాలో ఉన్నారు అన్న విషయంలో బయటకు వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా సత్యరాజ్ కుమార్తె డైటీషియన్ దివ్య సత్యరాజ్ బయట పెట్టారు. సరిగ్గా ఎనిమిదేళ్ల క్రితం సత్యారాజ్ భార్య 50 ఏళ్ల వయసులో ఓ నిర్ణయం తీసుకున్నారుట. భర్త, పిల్లలు జీవితంలో స్థిరపడిన తర్వాత ఆమె నిర్మాణంలోకి రావాలను కున్నారుట. బాగా చదువుకున్న మహిళ కావడంతో ఫ్యాషన్ తో రావాలనుకున్నారు. కానీ అప్పట్లో సాధ్యపడలేదు. దీపిక మెడలో వజ్రాల హారం ఖరీదు తెలుసా? తొలుత సత్యరాజ్ తో పెళ్లికి బంధువులు అడ్డు చెప్పారుట. అయినా సత్యరాజ్ కు మహేశ్వరి తోడుగా నిలిచారు. జీవితంలో అప్పటికే స్థిరత్వం లేకపోయినా నమ్మి వివాహం చేసుకున్నారు. అనంతరం స్థిరపడే వరకూ చేదోడు వాదోడుగా నిలబడ్డారు. ఆమె కు భర్త వైపు కుటుంబం ఎంత ఇష్టమంటే? తన కోసం కాకపోయినా అత్తింటి కోసమైనా సాధించాలనుకున్నారు. ఈ క్రమంలోనే కొన్నాళ్లకు ఏకంగా అత్తగారి పేరు మీదనే నాదంబల్ ఫిల్మ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. కానీ 2020-21 లో మహేశ్వరి మొదడులో రక్తస్రావం కారణంగా కోమాలోకి వెళ్లిపోయారు. అప్పటి నుంచి చికిత్స అందిస్తున్నారు. భార్యను సత్యరాజ్ ఎంతో ప్రేమగా చూసుకుంటారు. షూటింగ్ అయిన వెంటనే నేరుగా ఇంటికెళ్లి ఆమె పనుల్లో నిమగ్నమవుతారు.



తెర వెనుక కట్టప్ప ఫ్యామిలీ ఎమోషన్!

# కిడ్నాప్ కేసులో నోటీసులు.. మంచు విష్ణు రియాక్షన్!



మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ హీరో మంచు విష్ణుకి తిరుచానూరు పోలీసులు కిడ్నాప్ కేసులో నోటీసులు పంపించడం సంచలనంగా మారింది. అయితే దీనిపై మంచు విష్ణు స్పందిస్తూ 15 రోజుల్లోగా విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. వివరాలలోకి వెళ్తే.. తిరుపతిలోని మంచు మోహన్ బాబు యూనివర్సిటీలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు కాలేజీ వద్ద నిరసనలకు దిగారు. దీంతో అక్కడ పెద్ద రచ్చ జరిగింది. ఇక మోహన్ బాబు యూనివర్సిటీ.. ఫీజులు పేరిట విద్యార్థులను భారీగా దోచుకుంటున్నారని, ఎస్ఎఫ్ఐ నేతలు కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం అవ్వడంతో మోహన్ బాబు బౌన్సర్లు ఇద్దరు విద్యార్థి నేతలను బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారని.. అందులో అక్బర్, వినోద్ లపై బౌన్సర్లు దాడులు చేశారని ఆరోపిస్తూ.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా... విద్యార్థి నేతలను కిడ్నాప్ చేశారనే ఆరోపణలతో పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన పోలీసులు ఆ కార్ ను వెంబడించి ఘటనకు కారణమైన పలువురిపై కేసుల్ని నమోదు చేసినట్లు సమాచారం. ఇందులో మోహన్ బాబు, మంచు విష్ణు, పీఆర్ఓ సతీష్ తో సహా మొత్తం 13 మందిపై ఫిబ్రవరి 3వ తేదీన కిడ్నాప్ కేసు నమోదు అయింది. ఈ క్రమంలోనే తాజాగా పోలీసులు మంచు విష్ణుకి తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం తన మూవీ షూటింగ్ లకు షెడ్యూలు ఖరారు అయిపోయిందని.. ఫిబ్రవరి 15 తర్వాత విచారణకు వస్తానని లిఖితపూర్వకంగా మంచు విష్ణు చెప్పారట. ఇక మొత్తానికి అయితే కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకి నోటీసులు రావడంతో ఆయన ఇలా స్పందించారు. ఇకపోతే ఈ కేసులో ఏ1 గా పిఆర్ఓ సతీష్, ఏ2గా మంచు విష్ణు, ఏ3గా మంచు మోహన్ బాబు పేర్లను పోలీసులు నమోదు చేశారు. ఇక మరోవైపు ఇప్పటికే మంచు మోహన్ బాబు తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను రద్దు చేయాలి అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ కూడా దాఖలు చేశారు మోహన్ బాబు. ముఖ్యంగా తమపై కావాలనే కొంతమంది కుట్ర పన్ని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు అని కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com